ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారము, 21 ఆగష్టు, 2000

-- వాల్యూం -V నంబరు -3

శకసంవత్సరము - 1922, శ్రావణం - 30

## MONDAY, THE 21st AUGUST, 2000

## VOL. V, NO. 3

## 30 - SRAVANA, 1922 - S.E.


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీమతి కె. ప్రతిభా భారతి

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( మూడవ సమావేశము : తొమ్మిదవ రోజు )

సోమవారము, 21 ఆగస్టు, 2000

సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు -- వ్రాతపూర్వక సమాధానములు
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు -- వ్రాతపూర్వక సమాధానములు
4. జీరో అవర్
5. సభాసమక్షంలో ఉంచిన పత్రము
6. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు
   1. రాష్ట్రంలో మాడా పథకముల అమలు గురించి

2. ఆంధ్రప్రదేశ్‌లో ఐ.ఎస్.ఐ. కార్యకలాపల గురించి

---------

## సభాకార్యక్రమము

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట):- మేడమ్ స్పీకర్, మన కాంగ్రెసు శాసన సభా సభ్యులు , కమ్యూనిస్టు సభ్యులు , మిగతా వారు బయట హంగర్ స్ట్రైక్ చేస్తున్నారు. రాష్ట్రం మొత్తంలో దీనిని గురించి చర్చ జరుగుతున్నది. బయట పెళ్లిళ్లకు పోయినా, ఏదైనా ఫంక్షన్స్‌కు పోయినా దీనిని గురించే ఇఅందరూ చర్చించుకుంటున్నారు. ఏమవుతుందని , సీరియస్ అవుతుందని అనుకుంటున్నారు. ఇది ఎటుపోతుందని అందరూ ఆలోచిస్తున్నారు. ప్రభుత్వం తరఫున అక్కడకి వెళ్లి ఆ ఆమరణ నిరాహారదీక్షను వారితో విరమింప చేయడానికి ఏదైనా ప్రయత్నంచేయాలి. ఇంతవరకూ ప్రభుత్వం తరఫున ఏదైనా ప్రయత్నం చేశారా? లేనట్లయితే ఇప్పుడయినా ప్రయత్నం చేస్తారా? ప్రభుత్వం నుంచి తెలుసుకోదలచుకున్నాను .

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, మొన్న జరిగిన శాసనసభలో కూడా చాలా స్పష్టంగా, ఈశాసనసభద్వారా , ఎవరైతే ఇప్పుడు యాజిటేషను చేస్తున్నారో వారికి చెప్పడం జరిగింది. వారిని మేము రిక్వెస్టు చేయడం కూడా జరిగింది . సస్పెన్షన్ చేయబడిన శాసనసభ్యులందరిపైనా, సస్పెన్షన్‌ను రివోక్ చేయడం జరిగింది. వారిని సభలోకి వచ్చి కూర్చుని, సభలో జరిగే చర్చలలో పాల్గొనవలసిందిగా ఈ సభద్వారా రిక్వెస్టు చేశాము. ఈరోజు కూడా రిక్వెస్టు చేస్తున్నాము. శాసన సభలో వివిధ అంశాల మీద చర్చలు జరుగుతాయి, వాటిలో పాల్గొనవలసిందిగా , మరొకసారి ఆ శాసనసభ్యులందరినీ కోరుతున్నాను. మనం నూతన విధానంలో బడ్జెటును తయారు చేసి, ఆ బడ్జెటుపై చర్చ చేస్తున్నాము. కనుక దానిలో పాల్గొనవలసిందిగా వారిని కోరుతున్నాను. అదేవిధంగా ఇ.ఎఫ్.సి గూర్చి మొన్న జరిగిన చర్చలో కూడా పాల్గొనవలసిందిగా వారిని కోరాము. అంతేకాకుండా, ఇంద్రసేనారెడ్డిగారు మీడియేట్ చేస్తామంటే ,మాకు ఎటువంటి అభ్యంతరంలేదని తెలియజేస్తున్నాము.

యాజిటేట్ చేస్తున్న వారి వద్దకు ఇంద్రసేనారెడ్డిగారు వెళ్లగలరు, వెళ్లారు, కనుక వారు అక్కడికి వెళ్లి , యాజిటేషనును విరమింప జేయవలసిందిగాను, ఈ శాసన సభలో జరుగుతున్న చర్చలలో పాల్గొనేలా చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- ఎవరైతే ప్రశ్న అడుగుతారో, వారినే వెంటనే మీరు మీడియేట్ చేస్తారా అంటే ఎలాగండీ? ప్రశ్న అడిగిన వారిని రెస్పాన్సిబుల్ చేయడం కాదు. I am not the representative of Government. ప్రభుత్వం తరఫున ఎవరినైనా పంపించి యాజిటేషను చేస్తున్న సభ్యులను నిరాహార దీక్షనుండి విరమింపజేయమని ప్రశ్న వేస్తే మీరు చేస్తారా అనే పద్ధతికాకుండా, మీ సైడు నుంచి ప్రయత్నం చేయండని రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు:-ఇంద్రసేనారెడ్డిగారు అన్నింటికీ సమర్థులనీ, వారికి సామర్థ్యంవుందనీ, ఆయన సామరస్యపూర్వకంగా సమస్యను పరిష్కరించగలరన్న నమ్మకం వుంది గనుక వారికి మా పూర్తి మద్దతు వుంటుందని తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI (Charminar): Madam Speaker, Members belonging to the Congress Party, C.P.I.(M) Party and C.P.I.(M.L.) Party have gone on Fast urto death. The Government knows very well the grounds on which the Members have gone on fast urto death. They are asking for suspension in the implementation of the hike in the power tariff. If the Government agrees for the same, they will come back. I would like to know the view of the Government in this regard. Merely saying Sri Indrasena Reddy to mediate serves no purpose. They are supporting the Government. Well. There is no doubt about it. We would like to know the stand of the Government in this regard. I would like to know as to whether the Government is really interested in the health of the M.L.As. I would like to know as to whether the Minister for Finance and Legislative Affairs owes a responsibility towards his colleagues. What happens if something happens to the Members who are on indefinite fast. Madam Speaker, through you, I request the Government to kindly ensure that hike in the power tariff is suspended as the House Committee is also constituted in this regard. Madam Speaker, the demands are very clear and they have been published in all the newspapers. It has been debated in various fora. Madam Speaker, I would like to submit that the health of one M.L.A. has deteriorated yesterday as a result of which he has been admitted into the hospital. Several Members have lost weight. Madam Speaker, through you, once again, I request the Government to look into the matter and suspend the hike in the power tariff.

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- గౌరవ శాసన సభ్యులు, ఇంద్రసేనారెడ్డిగారు, ఒవైసీగారు ఏదైతే సూచన చేశారో, దాని గురించి తమకు కూడా తెలుసు . ఈ విషయంలో ఈ హౌస్‌లో ఏవిధంగా చర్చ జరిగిందో తమకు తెలుసు. ఈ హౌస్‌లో ప్రభుత్వం ఒక ప్రకటన చేసినప్పుడు , ఏదైనా ఒక సమస్యపైన ఒక నిర్ణయం తీసుకుంటే, దానిపై ప్రతి వాళ్లకూ వేరే వేరే వ్యూస్ వుంటాయి . ప్రజాస్వామ్య పద్ధతిలో ఆవిధంగా చాలా ఉద్యమాలు వచ్చాయి. గత రెండు నెలలుగా రకరకాలుగా వాళ్ల అభిప్రాయాలను చెప్పారు. తరువాత ఈ హౌస్‌లో ఈ విషయమ్మై సుదీర్ఘమైన చర్చ జరిగింది ,వారి అభిప్రాయాలను వారు చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం తరఫున వున్న ఇబ్బందులను గూర్చి తెలిపారు. ఎందుమూలంగా ధరలు పెంచవలసి వచ్చిందో తెలియజేశారు. చాలా స్పష్టంగా ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పారు. వాటిని దృష్టిలో పెట్టుకుని ఈ శాసన సభలో నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు వారు స్ట్రైకు చేస్తున్నారు. సస్పెండ్ చేసిన వారందరిమీదా సస్పెన్షన్‌ను రివోక్ చేసి వారిని సభలోకి రావలసిందిగా, ఇన్వైట్ చేయడం జరిగింది. ఇప్పుడు కూడా వారిని సభలో జరుగుతున్న చర్చలలో పాలుపంచుకోవలసిందిగా కోరుతున్నాము. తోటి శాసన సభ్యులు లేకుండా శాసన సభను నడుపుకోవడం మాకేమీ సంతోషంగా లేదు. కాకపోతే నిర్ణయం వాళ్లచేతుల్లో వుంది. మేము ఇక్కడ చాలా స్పష్టంగా చెప్పాము. వారు హౌస్‌కమిటీ అడిగారు. హౌస్‌కమిటీ వేస్తామని చెప్పడం జరిగింది. ఆ కమిటీ ద్వారా సెక్టారును ఇంప్రూవ్ చేయాలంటే సూచనలు చేయమనీ, దాని ప్రకారం రెగ్యులేటరీ కమిషనును

జనవరిలో అడగవచ్చుననీ చెప్పాము. వారు ఇచ్చిన సూచనలను గవర్నమెంట్ పరిగణనలోకి తీసుకుని , మనం ఏవిధంగా చేయగలుగుతామో, ఆవిధంగా చేస్తామని చెప్పాము. ఇందులో వున్న డిఫికల్టీస్‌ను వారు అర్థం చేసుకోవాలి. ఇదివరలో ఏప్రభుత్వమూ పవర్ సెక్టారుకు ఇవ్వనంత ఎక్కువ ఈ బడ్జెటులో మేము కేటాయించాము. కనుక ఇబ్బందులను అర్థం చేసుకోండి , ఏ పరిస్థితులలో ధరలు పెంచవలసి వచ్చిందో మొన్న డిబేట్‌లో గవర్నమెంట్ స్టాండ్ చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. దీనిమీద మరో అభిప్రాయం లేదు. కనుక అర్థం చేసుకుని , ఇంద్రసేనారెడ్డిగారు, ఎలాగూ కాంగ్రెసు వారి దగ్గరకు వెళుతూనే వుంటారు కాబట్టి , ప్రతిపక్షనాయకులకు వారు చెప్పగలుగుతారు అన్న ఉద్దేశ్యంతో వారిని ప్రతిపక్షనాయకుల వద్దకు వెళ్లమని చెప్పడం జరిగింది. మేము పంతాలకు పట్టింపులకు పోము. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. కనుక ప్రతిపక్షాలవారు వస్తామంటే మాకు అభ్యంతరం లేదు. దయచేసి వాళ్లను నిరాహారదీక్ష విరమించి , ఇక్కడ సభలో పాలుపంచుకొనడానికి రావలసిందిగా తమద్వారా రిక్వెస్టు చేస్తున్నాను.

ఉ.8.40

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు -- వాగ్రూప సమాధానములు

## ఉత్తరాంధ్ర ప్రాంతాలలోని ఖనిజ సంపద

క్వొశ్చన్ నెం .61 (281)

శ్రీ గద్దె బాబురావు(చీపురుపల్లి) , ఎన్. ఆంజనేయులు (పల్లారెడ్డి), సి. ముత్యం రెడ్డి(దొమ్మాట), శీతంశెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం), ఎ.వి.సూర్యనారాయణ రాజు(రాజోలు), పల్లె రఘునాథ రెడ్డి(నల్లమడ), శ్రీమతి పి. వరలక్ష్మి(విశాఖపట్నం-2), శ్రీ డి. ఉమా మహేశ్వరరావు(నందిగామ) . గౌరవనీయులైన గనులు, భూగర్భ విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(ఎ) ఉత్తరాంధ్ర అటవీ ప్రాంతాలలో బాక్సైట్, లెటరైట్ నిక్షేపాలు విస్తారంగా వున్న మాట వాస్తవమేనా?
(బి) అయితే, జాతీయ ఖనిజాబవృద్ధి సంస్థ ద్వారా సదరు నిక్షేపాలను వెలికి తీసేందుకు ప్రభుత్వం తీసుకొనే చర్యలేమిటి?

**గనులు, భూగర్భ విజ్ఞాన శాఖమంత్రి ( శ్రీ పి.శ్రీనివాస రెడ్డి):**

(ఎ) అవునండి.
(బి) బాక్సైట్ ఖనిజ నిక్షేపాలను అన్వేషించి, వినియోగించే విధానక రరిశీలనలో వుంది.

శ్రీ గద్దె బాబురావు: అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది. రాష్ట్రాభివృద్ధికి చాలావరకు దోహద పడుతుందని మీకు మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో ఖనిజ సంపద చాలా విస్తారంగా సుమారు రెండు లక్షల 50 వేల హెక్టార్లో ఉన్న మాట వాస్తవమా? దాంట్లో 45 రకాల ఖనిజాలు మనకు ఉన్నాయి. వజ్రాలు,బంగారం కూడా 10,12 జిల్లాలో విస్తారంగా ఉన్న మాట వాస్తవమా? విజన్ 2020 నాటికి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ఈ ఖనిజ సంపదను వెలికితీస్తే ఏమాత్రం అభ్యంతరం లేకుండా చేయడానికి అవకాశం వుంది. మన రాష్ట్రంలో బాక్సైట్ నిక్షేపాలు విశాఖపట్టణం, తూర్పు గోదావరి, శ్రీకాకుళం జిల్లాలో చాలా విస్తారంగా ఉన్న మాట వాస్తవమేనా? అసలు ఇది ఎన్ని హెకార్లలో ఉంది? ఈ డిపాజిట్ అనేది ఎన్ని మిలియన్ల టన్నులు బయటకు తీసే అవకాశం వుంది. దీని మీద ఏమైనా పిలిమినరిగా సర్వే చేశారా? బాక్సైట్ నిక్షేపాలు ఉన్న దగ్గర ఎక్కువగా ట్రైబల్ గ్రామాలు ఉన్నాయి అనేది తెలిసిందే. 1/70 ఆక్ట్‌ని మార్పు చేసే ప్రసక్తి లేదని ముఖ్యమంత్రిగారు క్లియర్‌గా చెప్పారు. ఇంతకు మునుపు సొసైటీలకు లీజ్ ఇచ్చారా? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు లీజ్‌కు ఇచ్చి అక్కడ ఉన్న ట్రైబల్స్‌కు ఉద్యోగ అవకాశాలు, వాళ్ల అభివృద్ధి కొరకు డబ్బును అక్కడ ఖర్చు పెట్టే ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా వాళ్ల అనుమతితో లీజ్‌కు ఇచ్చేది ఏమైనా ఉందా? అసలు రాష్ట్రంలో ఇప్పటివరకు ఎన్ని లీజ్‌లు ఇచ్చారు? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? ఈ బాక్సైట్ మొదలైన వాటికి ఎవరైనా ధరఖాస్తులు చేసి ఉన్నారా? శ్రీకాకుళం జిల్లాలో దరఖాస్తులు ఎక్కువ పెండింగ్‌లో ఉన్నాయని తెలిసింది. ఇది వాస్తవమేనా? కాబట్టి దీనికి సర్వే చేయించారా? చేయించకపోతే ఎప్పటిలోగా సర్వే పూర్తి చేస్తారు? ఈ వివరాలన్ని దయచేసి మీ ద్వారా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి .శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్టు రాష్ట్రంలో ఖనిజ సంపద చాలా పెద్ద ఎత్తున వుంది. భారత దేశంలోనే ఖనిజ సంపదలో మన రాష్ట్రం రెండవ స్థానంలో ఉన్నది. దాదాపు 46 రకాల ఖనిజాలు మన రాష్ట్రంలో అందుబాటులో ఉన్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాలో విశాఖపట్టణం, తూర్పు గోదావరి జిల్లాలో బాక్సైట్ నిక్షేపాలు దాదాపు 4,440 హెక్టార్ల విస్తీర్ణంలో ఈ యొక్క ఖనిజాలు ఉన్నాయి. 547 మిలియన్ టన్నులు బాక్సైట్ నిక్షేపాలు ఉన్నట్టు మేము అసెస్‌మెంటు చేశాము. మొత్తం భారత దేశంలోనే 3037 మిలియన్ టన్నులు ఉన్నట్టు అంచనా వేస్తే మన రాష్ట్రంలోనే 547 టన్నులు ఉన్నట్టుగా అంచనా వేశారు. ఒరిస్సా, మధ్యప్రదేశ్, గుజరాత్, మహరాష్ట్ర ,బీహార్‌లలో కూడా ఈ నిక్షేపాలు ఉన్నాయి. ఈ నిక్షేపాలు 21.6 శాతం మన రాష్ట్రంలోనే ఉన్నాయి. విశాఖపట్టణం జిల్లాలో రెండు సొసైటీలకు వేరే ఖనిజాలు లీజ్‌కు ఇచ్చాము. తూర్పు గోదావరి జిల్లాలో 6 సొసైటీలకు లీజ్‌కు ఇచ్చాము. రాష్ట్రం మొత్తం విస్తీర్ణం రెండు కోట్ల 56 లక్షల హెక్టార్లు. లీజ్‌కు ఇచ్చినటువంటి విస్తీర్ణం రెండు లక్షల 56 వేల హెక్టార్లు లీజ్‌కు ఇచ్చాము. దాదాపు 5806 మందికి ఇప్పటివరకు లీజ్‌కు ఇవ్వడం జరిగింది. ఇది టోటల్ ఎక్స్‌టెంట్‌లో, జస్ట్ ఇటీఈజ్ ఓన్లీ 85 శాతం. జూన్ నెలలో పెండింగ్ దరఖాస్తులు సత్వర పరిష్కారం కోసం రాష్ట్రంలో మైనింగ్ సదస్సులు కొత్తగా ఏర్పాటు చేసుకొన్నాము. మొదటిసారిగా శ్రీకాకుళం జిల్లాలోనే ఈ మైనింగ్ సదస్సులు ఏర్పాటు చేశాము. అప్పటివరకు పెండింగ్ ధరఖాస్తులు 109 , అదర్ ద్యాన్ గ్రైనేట్స్ 39 , మైనింగ్ లీజ్ 5 , చాలా మటుకు లీ జ్ గ్రాంటు చేశాము. ఈ మైనింగ్ సదస్సుల్లో 70, 80శాతం లీజ్ గ్రాంటు చేయడం జరిగింది. ఇంకా చేయవలసి వుంది. అది కూడా త్వరలోనే పూర్తి చేస్తాము. ఈ బాక్సైట్ నిక్షేపాలు ఉన్నటువంటి నిక్షేపాలు ఉన్నటువంటి ప్రాంతంలో 1/70 యాక్టు ఎమెండుమెంటు ప్రసక్తి లేదు. ఒక వేళ ప్రభుత్వ రంగ సంస్థలు ముందుకు వస్తే ట్రైబల్స్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారికి రిహ్యాబిలిటేషన్ కార్యక్రమాలు కల్గించడం జరుగుతుంది. ఎఫెక్టెడు వారికి రిహాబిలిటేషన్ కాని, ప్రొవైడింగ్ నాన్ టెక్నికల్ పోస్టు ,కాని తరువాత వెల్ఫేర్ యాక్టివిటీస్ కాని ఈ బాక్సైట్ ద్వారా వచ్చినటువంటి ఆదాయంలో ఆ ప్రాంతంలో కొంతమేర ఖర్చు చేయడం కోసం వారి న్యాయమైన కోరిక పరిశీలించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా 849 ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అన్నీటిని మైనింగ్ సదస్సుల ద్వారా పష్కారం చేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్ .ఆంజ నేయులు: అధ్యక్షా, రాష్ట్రంలో గనులు అక్రమ త్రవ్వకం ద్వారా ప్రభుత్వానికి ఏ మేరకు నష్టం జరుగుతున్నది. ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి? వాటిని నిరోధించడానికి ప్రభుత్వ వారు ఏమి చర్యలు తీసుకొన్నారు? తమరి ద్వారా మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి .శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, ఈ ప్రశ్న బాక్సైట్ నిక్షేపాల గురించి గౌరవ శాసన సభ్యులు అక్రమ త్రవ్వకాలకు వెళ్లిపోయారు. కాబట్టి దానికి సపరేటు క్వొశ్చన్ వేయండి. అయినప్పటికి ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకొంట్టున్నది. ఇది వరకు వీడియో కాన్ఫరెన్సు ద్వారా కాని సమావేశాలు ఏర్పాటు చేసి కాని అక్రమ త్రవ్వకాలను రవాణా కాకుండా ప్రభుత్వం అన్నీ కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటుందని చెప్పి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఉ.8.50

శ్రీ శీతంసెట్టి వెంకటేశ్వరరావు: అధ్యక్షా, ఈ ప్రశ్న శాసనసభలో రావటం ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా రెండు, మూడుసార్లు ఈ ప్రశ్న నేను రె యిజ్‌చేశాను. మంత్రిగారు సమాధానం చెబుతూ బాక్సైట్ ఖనిజ నిక్షేపాలను అన్వేషించి, వినియోగించే విధానం పరిశీలనలో ఉందని అన్నారు. ఎంతకాలం అన్వేషిస్తారు? అన్వేషన మొదలుపెడతారా, లేదా? ఎప్పుడు అన్వేషణ మొదలుపెడతారు? గిరిజన ప్రాంతాల్లో నిరుద్యోగ యువకులకు ఉపాథి కల్పించటానికి చర్యలు తీసుకుంటారా, లేదా? 1980 ఫారెస్ట్ కన్సర్వేషన్ యాక్ట్ ఒకటి ఉంది. ఈ యాక్ట్‌వల్ల మనం ఖనిజసంపద బయటకు తీయటానిక ఇబ్బంది వస్తుంది. దీనిపైన ఏవిధమైన చర్యలు తీసుకుంటారు? ఉత్తరాంధ్ర ప్రాంతంలో బాక్సైట్, లెటరైట్ కాకుండా నిక్షేపాలు ఏమైనా ఉన్నాయా? రంగురాళ్లు ఉన్న విషయం నా దృష్టిలో ఉంది. విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల్లో వీటి దొంగ వ్యాపారం సాగుతోంది. దీనిని అరికట్టటానికి చర్యలు తీసుకుంటారా? జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థగాని, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థగాని ఎప్పటిలోగా వీటిని వెలికితీస్తారు? ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌పెట్టి చేస్తారా? అటువంటప్పుడు గిరిజనప్రాంత యువకులకు గిరిజన సహకారసంఘాల ద్వారా ఉపాధి కల్పిస్తారా? తూర్పుగోదావరి జిల్లాలో ఆరు, విశాఖలో రెండు సహకారసంఘాలు ఇచ్చామని చెబుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో బాక్సైట్, లెటరైట్‌కాకుండా ఇతర ఖనిజాలు తీయటానికి ఏమైనా ఆర్డర్ ఇచ్చారా?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: గౌరవసభ్యులు అడిగిన బాక్సైట్ నిక్షేపాలు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయి, ఏమేరకు అంచనావేయబడిందనే ప్రశ్నలకు నేను వివరంగా సమాధానం చెబుతాను. ప్రస్తుతం ఖనిజ నిక్షేపాల అన్వేషణ చేస్తున్నాము. అయితే ఇది కేవలం ఎసెస్‌మెంట్ మాత్రమే. ఇవి చాలా ఎక్కువ ప్రదేశంలో ఉన్నాయి. 445 హెక్టార్ల విస్తీర్ణంలో, అనగా సుమారు 1110 ఎకరాల విస్తీర్ణంలో ఇవి ఉన్నాయి. సుమారు 540 మిలియన్ టన్స్ ఉన్నాయనేది మా రఫ్ ఎస్టిమేషన్. ఇక్కడ రెండు గ్రూప్స్ ఉన్నాయి. అవి 1. అనంతగిరి గ్రూప్ 2. చింతపల్లి గ్రూప్. అనంతగిరి గ్రూప్ చిన్న గ్రూప్‌కాగా చింతపల్లి గ్రూప్ పెద్ద గ్రూప్. అనంతగిరి గ్రూప్‌లో మూడు సెక్టార్స్ ఉన్నాయి. గాలకొండ సెక్టార్‌లో 14.5 మిలియన్ టన్స్, రత్నగిరి సెక్టార్‌లో 8.57 మిలియన్ టన్స్, చిత్తంగొండి సెక్టార్‌లో 28.5 మిలియన్ టన్స్ నిక్షేపాలు ఉన్నాయి. చింతపల్లి గ్రూప్‌లో సప్పర్ల, గూడెం, జె రెల్ల, గుర్తేడు సెక్టార్లు ఉన్నాయి. ఈ గ్రూప్‌లో సుమారు 492 మిలియన్ టన్స్ నిక్షేపాలు ఉన్నాయని అంచనా వేశాము. ఉపాథి విషయమై రెండవ ప్రశ్న అడిగారు. అక్కడ ప్రభుత్వరంగసంస్థ ఏదైనా ముందుకువచ్చినట్లయితే గిరిజనుల ఆర్థికపరమైన అభివృద్ధికి చేయూత ఇవ్వటంలో, వారికి మౌళిక సదుపాయాల కల్పనలో, స్కిల్డ్ మరియు అన్‌స్కిల్డ్‌వారికి ఉపాథి కల్పించే విషయంలో తప్పకుండా పరిశీలిస్తాము. ఒక సంస్థ ముందుకు వచ్చినట్లయితే ఆ సమయంలో గిరిజనుల అభివృద్ధికి అవసరమైన అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తమరిద్వారా గౌరవసభ్యులకు విజ్ఞప్తిచేస్తున్నాను. ఫారెస్ట్ క్లియరెన్స్‌గురించి అడిగారు 1980 ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం అటవీభూములు లీజుకు తీసుకోవటానికి అవకాశం ఉంటే అంత మొత్తం రెవెన్యూభుమిగాని, పట్టాభుమిగాని వారికి ఇవ్వటంతోపాటు cost of afforestation కూడా ఇస్తే గవర్న మెంట్ ఆఫ్ ఇండియా క్లియరెన్స్ ఇస్తుంది.

మన గవర్నమెంట్ రికమండింగ్ అథారిటి మాత్రమే, మనం క్లియరెన్స్ ఇవ్వలేము. ఫారెస్ట్ ల్యాండ్‌లో నిక్షేపాలు బయటకు వస్తాయనుకున్నప్పుడు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌వారి క్లియరెన్స్ తీసుకుని చేస్తున్నాము. మనకు బాక్సైట్, లెటరైట్, మాంగనీసు, లైమ్‌స్టోన్, క్వార్జ్, రాక్ ఫాస్పేట్, మైకా, సెమి ప్రెషస్ స్టోన్స్, గ్రానైట్, బీచ్ శాండ్, రోడ్ మెటల్ మొదలగు ఖనిజాలు కూడా దొరుకుతున్నాయి. సెమి ప్రెషస్ స్టోన్స్ విషయంలో ట్రైకార్ అనే సంస్థకు లీజు గ్రాంట్‌చేశాము. వాటిని వెలికితీయటానికి ఎక్స్‌ర్‌సైజ్ చేస్తున్నాము. ప్రభుత్వరంగసంస్థ ఎ.పి.ఎమ్.డి.సి.కి కూడా విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల్లో ఈ పని అప్పచెప్పాము. వారు కూడా వెలికితీయటానికి అక్కడ ఎక్స్‌ర్‌సైజ్ చేస్తున్నారు. ఎప్పటిలోగా వెలికితీస్తారని అడిగారు. This is under process. 1\70 యాక్ట్‌ని అమెండ్‌చేయము. ప్రభుత్వరంగసంస్థలు ముందుకువస్తే ఈ కార్యక్రమాలు వారికే అప్పచెబుతాము.

శ్రీమతి పి. వరలక్ష్మి: అధ్యక్షా, ఈ బాక్సై నిక్షేపాలు అటవీప్రాంతాల్లో ఎన్ని ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి? అలాగే కేంద్రప్రభుత్వ పరిధిలో ఎన్ని ఎకరాలు ఉన్నాయి? మన రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఎన్ని ఎకరాలు ఉన్నాయి? కేంద్రప్రభుత్వ పరిధిలో ఉన్నవాటికి మీరు ఏమైనా క్లియరెన్స్ తీసుకున్నారా?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: ఇవి కేవలం రాష్ట్రప్రభుత్వ పరిధిలోకే వస్తాయి, కేంద్రప్రభుత్వ పరిధిలో లేవు.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు: ఉత్తరాంధ్రలోనే కాకుండా కృష్ణ , గుంటూరు జిల్లాల్లో ఈ నిల్వలు ఏమైనా ఉన్నాయా? ఉన్నట్లయితే వాటిని వెలికితీయటానికి ఏవైనా ప్రయత్నాలు చేస్తున్నారా?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: బాక్సైట్ నిక్షేపాలు కృష్ణా జిల్లాలోని ఏ ప్రాంతంలోనూ లేవు.

MADAM SPEAKER: Question No. 62 (466) is postponed at the request of the Members.

## ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థలో దుర్వినియోగం

ప్రశ్న నెం. 63 (349)

**సర్వశ్రీ** వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల), పి. జగన్‌మోహనరావు(బొబ్బిలి), కె.ఆర్. సురేష్‌రెడ్డి(బాలకొండ), కె. లక్ష్మీనారాయణ(పెదకూరపాడు), టి. జీవన్‌రెడ్డి(జగిత్యాల), డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్), కె.పి. కొండారెడ్డి(మార్కాపూర్), బసవరాజు సారయ్య(వరంగల్): గిరిజన సంక్షేమ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఎ) ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టరు మూడు చక్రాల సైకిళ్ల కొనుగోలు, సరఫరాలో పెద్దయెత్తున దుర్వినియోగానికి పాల్పడ్డారనే విషయం వాస్తవమేనా?
(బి) సదరు సంస్థ నియామకాలలో అనేక అక్రమాలకు పాల్పడ్డారనే విషయం కూడా వాస్తవమేనా?
(సి) అయితే, అందుకు బాధ్యులైన మేనేజింగ్ డైరెక్టరుపైనా, ఇతరులపైనావ తీసుకున్న చర్య ఏమిటి?

గిరిజన మరియు వికలాంగ సంక్షేమ శాఖామంత్రి (శ్రీమతి ఎమ్. మణికుమారి):

(ఎ) మూడు చక్రాల సైకిళ్ల తయారీలో కొన్ని అక్రమాలు జరిగిన విషయం వాస్తవమే.

(బి) ఈ సంస్థ కేడరు సంఖ్యకు మించి నియమ విరుద్ధంగాను, హేతుబద్ధంకాని విధంగాను, రిక్రూట్‌మెంటు నియమాలలోని ఎటువంటి ప్రత్యేక కార్యవిధానాన్ని అనుసరించకుండానే సంస్థలో అనేకమంది వ్యక్తులను నియమించిందనే విషయం కూడా వాస్తవమే.

(సి) ప్రభుత్వం, తక్కువ ప్రమాణాలుగల మూడు చక్రాల సైకిళ్ల తయారీకి బాధ్యులైన వ్యక్తులందరినీ సస్పెన్షనులో ఉంచి సవివరమైన విచారణకై ఉత్తరువు జారీచేసింది. నియమ విరుద్ధమైన నియామకాలకు బాధ్యులైన అధికార్లపై క్రమశిక్షణా చర్య తీసుకోవడమయినది.

శ్రీ ఎన్. ఆంజనేయులు : వికలాంగుల సహకారసంస్థ లోపల అక్రమాలు జరిగాయా అంటే జరిగాయని చెబుతున్నారు. ఏయే జిల్లాల్లో ఏయే అధికారులు ఈ అక్రమాలకు పాల్పడ్డారు? ఏమేరకు నష్టం వాటిల్లింది? జిల్లాలవారీగా తెలపండి. ఏ స్థాయి అధికారులపై ఏయే చర్యలు తీసుకున్నారు? తెలియచేయవలసినదిగా తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎమ్. మణికుమారి: విజయవాడలో మూడు చక్రాల సైకిళ్ల తయారీలో అక్రమాలు జరిగాయి. దానికి సంబంధించి అక్కడి ఎమ్.డి. అప్పలనాయుడు, పి.ఆర్.ఓ. స్వామి మరియు సి.ఎఫ్.ఓ.లను సస్పెండ్ చేయటం జరిగింది.

ఉ 9.00

శ్రీ కె .దయాకర్‌రెడ్డి (వరదన్నపేట):- మేడమ్, వికలాంగులకు ఇచ్చే మూడు చక్రాల వెహికల్స్ విషయంలో అవకతవకలు జరిగిన మాట వాస్తవమేనని అన్నారు, ఎం .డి. ను సస్పెండ్ చేశామని అంటున్నారు, మీరు తీసుకున్న చర్యలు అంతవరకే పరిమితం అయ్యాయా? మీరు ఎవరికైతే వాటిని సప్లై చేశారో, వారికి రియాంబర్స్‌మెంట్ ఏమైనా ఇచ్చారా? సంబంధిత అధికారుల మీద ఇంకా ఎటువంటి చర్యలు తీసుకున్నారు? దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎం .మణికుమారి:- గౌరవ సభ్యులు అడిగిన విషయంపై విచారణ జరుగుతోంది, అధికారులకు ఇవ్వవలిసిన ఎరియర్స్‌ను పెండింగ్‌లో పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను.

## పెందుర్తి నియోజకవర్గంలో మండల ప్రజాపరిషత్తుల ఏర్పాటు

Q.No. 64 (858)

Sarvasri P. Gana Venkata Reddy Naidu (Pendurthy) and RSDP Appala Narasimha Raju(Bheemunipatnam) : Will the Chief Minister be pleased to state:

(a) Whether there is any proposal wih the Government to constitute 'Chinagadili' Mandal Praja Parishad and Pedagantyada Mandal Praja Parishad in Pendurthy Constituency;

(b) If not, the reasons therefor?

DEPUTISING THE CHIEF MINISTER MINISTER FOR MINES AND GEOLOGY (SRI P. SRINIVASA REDDY:

(a) There is no proposal to constitute 'Chinagadili' Mandal Praja Parishad and Pedagantyada Mandal Praja Parishad in Pendurthy Constituency. However, there is a proposal for constitution of a Mandal Parishad namely Visakhapatnam (Rural) and with Headquarters at Madhuravada with left over (7) Gram Panchayats, viz.,

1.Madhuravada 2. Bakkadnnapalem 3. Pothinamallayyapalem 4. Paradesipalem 5.Kmmadi 6.Yendada and 7.Gudlavanipalem.

(b) Does not arise.

శ్రీ పి.జి.వెంకటరెడ్డి నాయుడు:- అధ్యక్షా, విశాఖ జిల్లాలో పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించి, గతంలో పెందుర్తి సమితిగా ఉన్నపుడు, 1986లో మండల పరిషత్‌లు ఏర్పాటు అయిన తర్వాత కొన్ని గ్రామాలు ఎటూ నోచుకోక కేవలం గ్రామాలు గానే మిగిలిపోయి వుండటం, వాటికి సంబంధించి విశాఖ(రూరల్) రెవెన్యూ మండలానికి సంబంధించి 9 పంచాయితీలు, అలాగే పెదగంట్యాడ రెవెన్యూ మండలానికి సంబంధించి 5 పంచాయితీలు ఇటు మండల్ పరిషత్‌కు, అటు మున్సిపల్ కార్పోరేషన్‌కు చెందకుండా వున్నాయి, వాటికి సంబంధించి మధురవాడ కేంద్రంగా చినగాదిలి లేక విశాఖ(రూరల్) రెవెన్యూ మండలాన్ని ఏర్పాటు చేయడానికి గతంలో ప్రతిపాదన వుందని తెలియజేయడం జరిగింది. ఇంతకుముందు మంత్రివర్యులు సమాధానం చెబుతూ, విశాఖ(రూరల్) రెవెన్యూ మండలం క్రిందకు వచ్చే 7 గ్రామ పంచాయితీల గురించి చెప్పడం జరిగింది.అందులో మధురవాడు, పోతిన మల్లయ్య పాలెం, కొమ్మ డి, పరదేశిపాలెం, పక్కనపాలెం గురించి చెప్పారు . ఇంకా అడవివరం, ఎలవువానిపాలెం వంటి తదితర గ్రామాలు, అటు విశాఖ(రూరల్) రెవెన్యూ మండలానికి సంబంధించి గాని, ఇటు విశాఖ మున్సిపల్ కార్పోరేషన్‌కు సంబంధించి గాని లేకుండా వున్నాయి.

అలాగే పెదగంట్యాడ మండలానికి సంబంధించి గాజువాక మున్సిపాలిటి ఏర్పడిన తర్వాత అక్కడ అయిదు గ్రామాలు కత్తినాయుడుపాలెం, పాలవలస, అత్తికొండ, తేవాడ, *నపాలెం మొదలైనవి మండలానికి సంబంధించి* ఎటువెళ్లాలో తెలియని పరిస్థితి వుంది. ఇవి అభివృద్ధికి చాలా దూరంగా వున్నాయి . విశాఖ నగరం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదో మనకందరికి తెలుసు, అటువంటి నగరానికి చేరువలో వున్నప్పటికీ, అభివృద్ధికి ఆమడ దూరంలో శివారు గ్రామాలుగానే వున్నాయి. ప్రజాప్రతినిధులుగాని, అధికారులుగాని అక్కడికి వెళ్లినపుడు దీని గురించే ప్రధాన సమస్యగా చెప్పడం జరుగుతోంది. కాబట్టి మండల పరిషత్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఇటీవల 1999లో శ్రీకాకుళం జిల్లాలో ఆముదాల వలస దగ్గర లక్ష్మీనరసింహ పేట మండల పరిషత్‌ను ఏర్పాటు చేశారు, అదే లైన్స్‌లో అప్పటి నుంచి కూడా ప్రతిపాదనలో వున్న మండల పరిషత్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయవలసిన అవసరం వుందని కోరుతున్నాను.

శ్రీ పి .శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, గాజువాక, పెదగంట్యాడ మండలాలను నూతనంగా ఏర్పాటు చేసే ఆలోచన ఏమీ లేదు. అటువంటి ప్రసక్తే రాలేదు. అయితే నేను ఇంతకుముందు చెప్పిన ఏడు గ్రామ పంచాయితీలతో విశాఖ(రూరల్) రెవెన్యూ మండలం ఏర్పాటు చేయడానికి కలెక్టర్ నుంచి ప్రతిపాదనలు మాత్రమే వచ్చాయి, అది ఇంకా పరిశీలనలో వుంది, తుది నిర్ణయం తీసుకోలేదు, ఇది తప్ప వేరే మండలాల ప్రసక్తే రాలేదని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ పి.జి.వెంకటరెడ్డి నాయుడు:- అధ్యక్షా, నేను గాజువాక ప్రసక్తి తీసుకరాలేదు, గాజువాకకు సంబంధించి ప్రత్యేకంగా ఒక మున్సిపాలిటి వుంది. పెదగంట్యాడ మండలానికి సంబంధించి గాజువాకలో కొంత భాగం కలిసివుంది, అందులో అయిదు గ్రామాలు విడిగా వున్నాయి, ఆ అయిదు గ్రామాలకు సంబంధించి, అలాగే విశాఖ(రూరల్) రెవెన్యూ మండలానికి సంబంధించి 9 గ్రామాలకు ప్రత్యేకించి మండల పరిషత్‌ను ఏర్పాటుచేసే ఆలోచన ఏమైనా ఉందా?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, వేరే కొత్త మండల పరిషత్‌లను ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదు . ఇంతకుముందు చెప్పిన ఏడు గ్రామాలతో విశాఖ(రూరల్) రెవెన్యూ మండలం ఏర్పాటు చేసే విషయంపై కలెక్టర్ ప్రతిపాదనలు పంపారు, ఆ విషయం ఇంకా పరిశీలనలో వుంది, ఇది తప్ప వేరే మండలాల ప్రసక్తే లేదు.

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, పెందుర్తి ప్రత్యేక మండలమే గాకుండా వేరే ఇతర మండలాల ఏర్పాటు చేయడానికి అవకాశం వుందా? తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి రౌతులపూడి, పెద్దమల్లాపురం కూడా పరిశీలనలో వున్నాయి. ఇక్కడ మండల పరిషత్‌లు కావాలని అడిగారు, వాటిని కూడా మండల పరిషత్‌లుగా ఏర్పాటు చేస్తారా? అలాగే నా నియోజకవర్గంలో వై.రామవరం మండలంలో డొంకరాయి, ఎగువ సీలేరు, దిగువ సీలేరు గ్రామాలన్నీ కూడా మండల హెడ్‌క్వార్టర్ కు రావాలంటే దాదాపు రెండు వందల కిలోమీటర్లు రావలసివుంటుంది, కావున వీటిని మార్పేడుపల్లి మండలంలో కలపమని నేను ప్రతిపాదనలు పంపించాను, అవి కూడా పరిశీలనలో వున్నాయా? అదేవిధంగా రౌతులపూడి, పెద్దమల్లాపురం లలో మండల పరిషత్‌లను ఏర్పాటు చేస్తారా? లేదా? దయచేసి మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.జి. వెంకరెడ్డి నాయుడు :- అధ్యక్షా, 7 గ్రామ పంచాయితీలతో విశాఖ(రూరల్) రెవెన్యూ మండలాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలున్నాయని మంత్రిగారు చెప్పారు, అదేవిధంగా శ్రీకాకుళం జిల్లాలో 1999లో ఒక మండల పరిషత్‌ను ఏర్పాటు చేశారు, మాదగ్గర కూడా మండల పరిషత్‌ను ఏర్పాటుచేయడానికి ఏమాత్రం జాప్యం జరుగుతుందో చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు, సీతంశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, వేరే మండల పరిషత్‌ల ఏర్పాటున్నదా? అని అడిగారు . కొత్తగా మండల పరిషత్‌లను ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదు, దీనికి సంబంధించి ఎటువంటి ప్రసక్తి లేదు. అలాగే వెంకటరెడ్డి నాయుడుగారు అడిగారు. 7 గ్రామ పంచాయితీలతో విశాఖ(రూరల్) రెవెన్యూ మండలాన్ని ఏర్పాటు చేయడానికి కలెక్టర్‌నుంచి ప్రతిపాదనలు మాత్రమే వచ్చాయి, ఆ విషయం పరిశీలనలో వుంది, తుది నిర్ణయం తీసుకోలేదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ గద్దె బాబూరావు:- అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని ఒక విషయం అడుగదలుచుకున్నాను. శ్రీకాకుళం జిల్లాలో మురపాక గ్రామం చాలా పెద్ద గ్రామం, మేజర్ పంచాయితీ కూడా. సముద్ర తీరంలో గల ఫిషర్‌మెన్ కమ్యూనిటీకి అది కేంద్రంగా వుంది, కావున ఆ మురపాక గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలనిచెప్పి ప్రభుత్వానికి ఏమైనా రిపోర్టులు వచ్చాయా? మండల కేంద్రంగా చేసే అవకాశం వుందా? తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పి .శ్రీనివాసరెడ్డి:- అలాంటి ప్రపోజల్స్ గాని, రిపోర్టులుగాని ఏమీ రాలేదు, మురపాక గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను.
ఉ.9.10

## సోమశిల ప్రాజెక్టు క్రింద నిర్వాసితులైన వారికి పునరావాసం

ప్రశ్న నెంబరుః 65 (732 ఆర్)

సర్వశ్రీ పి .బ్రహ్మయ్య (రాజంపేట్), ఎన్ .ఆంజనేయులు, ఎస్ .ఖలీల్ భాషా(కడప), కె .వెంకటరావు(మల్లేశ్వరం) :

గౌరవనీయులైన భారీ మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

ఎ. సోమశిల ప్రాజెక్టు క్రింద ముంపు మూలంగా నిర్వాశితులైన వ్యక్తులకు ప్రభుత్వం పునరావాసం కల్పిస్తున్నదా?

బి . 1984 నుండి 1989 వరకు ఏదైనా పునరావాసం కల్పించడం జరిగిందా?

సి . సోమశిల ప్రాజెక్టు తెలుగు గంగ ప్రాజెక్టులో భాగమేనా?

**భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి ( శ్రీ ఎం .వెంకటేశ్వరరావు)**

ఎ . లేదండి .
బి . లేదండి .
సి . లేదండి .

శ్రీ పి .బ్రహ్మయ్యః అవకాశం అనేది లేకుండా గౌరవ మంత్రిగారు లేదు, లేదు అని సమాధానం చెప్పారు . ఇది చాలా దారుణమైన విషయం . ముందుగానే రాయలసీమ . రాయలసీమలోని కడప జిల్లా . అక్కడ ఎక్కువ అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఎక్కువ మీకు కూడా తెలుసు . కడప జిల్లాలోని పెన్నేరు, చెయ్యేరు పరీవాహక ప్రాంతాలలో ఉన్న 48గ్రామాలు మునక ప్రాంతాలు . 1978నుండి 1989 వరకు కొన్ని గ్రామాలు మునిగి పోయాయి . ఇంకొక రోజున ఇంకా కొన్ని గ్రామాలు కూడా మునిగిపోయే ప్రమాదం ఉందని డిఎన్, డిడి కూడా చేశారు . 80గ్రామాలలో 48వేల మంది ప్రజలు సంవత్సరానికి మూడు పంటలు పండించుకునేవారు . అలా కష్టం లేకుండా బ్రతికే వాళ్లను సోమశిల ప్రాజెక్టు అనే పేరుతో ముంచేశారు . ఆ ప్రాజెక్టు వల్ల కడప జిల్లా వారికి ఎటువంటి బెనిఫిట్ లేదు . నెల్లూరు, చిత్తూరు, మద్రాసుకు కొంత నీరు ఇవ్వాలనే మంచి ఉద్దేశ్యముతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది . దానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు . నిర్వాశితులైన వారు కొండలలో, చెట్లలో నివాసం ఏర్పాటు చేసుకున్నారు . ఇండ్లు కోల్పోయిన వారికి ఇండ్లు మంజూరు చేయడం, వ్యవసాయ భూములు పోగొట్టుకున్న వారికి వ్యవసాయ భూములు ఇవ్వడం లేదా ఎసైన్మెంట్ బ్యాంకు పెట్టి రిజర్వు చేయటం కాని చేయాలి . ఎక్కడైనా దేవస్థానం భూములు ఉన్నా,సర్‌ప్లస్ ల్యాండ్స్ ఉన్నా వారికి ఇస్తే బాగుంటుంది . మెదక్ జిల్లాలో సింగూరు ప్రాజెక్టు క్రింద ఉన్న వేలమందికి పునరావాసం కల్పించారు . మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టు క్రింద ఉన్నవారికి కూడా పునరావాసం కల్పించారు . కాని పునరావాసం మాత్రం చేయడం లేదు అంటున్నారు . ఆరువేల మంది నీవర్సు కొండల క్రింద ఉన్న భూమిని ఇండ్ల స్థలాలుగా కొనుక్కొని ఉంటున్నారు . వారికి త్రాగటానికి మంచినీరు కూడా లేదు . వెంకటగిరి, మాదవరం, పుల్లంపేట గ్రామాలు ఫెమిలియర్ చీరలకు ప్రసిద్ధి అని మీకు కూడా తెలుసు . మునక ప్రాంతాల వారికి మంచినీటి సౌకర్యం లేదు . మాదవరం గ్రామంలో అయిదు వేల మందికి, బోయినపల్లిలో మూడువేల మందికి కనీస సౌకర్యాలైన రోడ్లు, లైట్లు , త్రాగటానికి మంచినీరు కూడా లేవు . అవి పేరుకి పునరావాస ప్రాంతాలు మాత్రమే . సోమశిల చేసుకున్న పాపం ఏమిటి? త్రాగటానికి మంచినీరు కూడా లేదు .

ఇతర ప్రాజెక్టులకు పునరావాసం చేశారు . ఇంజనీర్లు తెలుగుగంగలో అంతర్భాగమైన సోమశిల అంటారు . బ్రహ్మంగారి మఠంలో వీరబ్రహ్మంగారి రిజర్వాయరు కట్టి పునరావాసం కల్పించారు .

శ్రీ ఎం .వెంకటేశ్వరరావు:అధ్యక్షా, బ్రహ్మయ్యగారు చెప్పినట్లు 1980కి ముందు ఆర్ అండ్ ఆర్ లేదు . ఎక్కడా కూడా పునరావాసం ప్రాజెక్ట్సు క్రింద తీసుకోలేదు. పునరావాసం తీసుకోవాలనే ఆలోచన వల్ల ఈ ప్రభుత్వం మొదటిసారిగా 1983లో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది . 1996లో గౌరవనీయులైన ఎమ్ఎల్ఏగారు ఇనిసియేషన్ తీసుకొని పునరావాసం కాకపోయినా అక్కడ ఉన్న రెండు గ్రామాలకు మినిమమ్ ఎమినిటీస్ కల్పించాలనే ఉద్దేశ్యంతో కొంత కార్యక్రమం తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా రు.1.69కోట్లతో ఒక ప్యాకేజ్‌ని తయారు చేయడం జరిగింది . ఇప్పటికే రు.53లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది . గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఎక్కడైనా అటువంటి గ్రామాలు ఉంటే వాటిని ఐడెంటిఫై చేసి తీసుకోవడం జరుగుతుంది . జిల్లా కలెక్టరుగారు హౌస్ సైట్సు క్రింద రెండు గ్రామాలను తీసుకొని ఒక్కొక్కరికి ఐదు సెంట్లు భూమిని ఇవ్వడం జరిగింది . మిగతా గ్రామాలను కూడా తీసుకొని ఎమినిటీస్ కల్పించడం జరుగుతుంది .

శ్రీ ఎన్ .ఆంజనేయులు: స్పీకర్ మేడమ్, మంత్రిగారు 1983కంటే ముందు పునరావాసం ప్రక్రియ లేదని అన్నారు . చాలామంది ఫెర్టైల్ ల్యాండ్సును కోల్పోవటం జరిగింది . వారు తిరిగి అక్కడక్కడ గుడిసెలు వేసుకొని ఉంటున్నారు. వారి జీవనోపాధిని కోల్పోయారు. ఒంటిమిట్ట మండలంలోని 12గ్రామాలు, నందలూరు మండలంలోని14గ్రామాల ప్రజలు నిర్వాశితులయ్యారు . ఆ గ్రామాలలోని వారికి కనీసం రోడ్డు సౌకర్యం, గృహవసతి, మంచినీటి సౌకర్యం తక్షణమే కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ ఎం .వెంకటేశ్వరరావు: గౌరవ సభ్యులు చెప్పిన గ్రామాలను ఈ ప్యాకేజి క్రింద తీసుకుంటాము . జి .ఒ . 19-3-80 ని గవర్నమెంటు ఇష్యూ చేయపడం జరిగింది . దాని ప్రకారం చేంజెస్ తీసుకురావడం జరిగింది . మీరు చెప్పిన డ్రింకింగ్ వాటర్, రోడ్సు ఆ ప్యాకేజ్‌లో తీసుకోవడం జరుగుతుంది .

డా .ఆర్ .రవీంద్రనాథ్ రెడ్డి(అలంపూర్): రిహాబిలిటేషన్ అనే సమస్య ఒక్క సోమశిలకే కాకుండా గతంలో జరిగిన అన్ని ప్రాజెక్టులకు వర్తిస్తుంది . గతంలోని శ్రీశైలం ప్రాజెక్టుకు కూడా వర్తిస్తుంది . నర్మదా బచావో ఆందోళన కూడా ఈ రిహాబిలిటేషన్ గురించే జరుగుతుంది . ఇటువంటి సమయాలలో ట్రైబల్ కుటుంబాలు, వీకర్ సెక్షన్స్ కుటుంబాల వారు నిర్వాశితులు అవుతున్నారు . వారందరికీ నివాసం కల్పించాలంటే ఒక ప్లాన్ ప్రకారం గవర్నమెంట్ ముందుకు వెళ్లవలసి ఉంటుంది . 1981లో శ్రీశైలం ముంపుకు గురైనపుడు, మా దగ్గర రెండు మండలాలలో 48 గ్రామాలు మునిగిపోతే ఇంతవరకు రిహాబిలిటేషన్ పూర్తి స్థాయిలో తీసుకోలేదు . ప్లాట్సు ఇవ్వడం జరిగింది . కాని ఇండ్లు ఇవ్వలేదు . 1998లో జి .ఒ . ఇష్యూ చేశారు . చిన్న రైతులకు ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇస్తామని చెప్పడం జరిగింది . 1981 నుంచి ఇప్పటి వరకు ఐదుగురికి మాత్రమే ఇవ్వడం జరిగింది . వారు కూడా ఫోర్జరీ సర్టిఫికెట్సుతో ఉద్యోగాలు సంపాదించారు . వారి మీద ఎంక్వైరీ కూడా వేశారు . కనీసం యాభై శాతం మందికి అయినా ఉద్యోగాలు ఇవ్వాలని కోర్టు డైరెక్షన్ వచ్చినా ఇవ్వడం లేదు . ఇటువంటి పరిస్థితులలో పెద్దకారు రైతులు చిన్నకారు రైతులుగా, చిన్నకారు రైతులు కూలీలుగా మారి వేరే ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడింది . వారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఎంతైనా ఉంది . సోమశిల ప్రాజెక్టు వల్ల నిర్వాశితులైన చిన్న రైతు కుటుంబాలలోని చదువుకున్న యువకులకు ఉద్యోగం కల్పిస్తారా? కంపెన్సేషన్ విషయంలో దశాబ్దాలు గడిచినా కంపెన్సేషన్ రావడం లేదు . కోర్టు లిటిగేషన్‌లు అవుతున్నాయి . లిటిగేషన్‌లో తేలినా కానీ ప్రభుత్వం డిపాజిట్ చేయడం లేదు . డబ్బు రావడం లేదు . దీనివల్ల చాలామంది పేదలు నిరుపేదలుగా మారిపోతున్నారు . ఈ విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారు? 98 జి .ఒ . ఇష్యూ మీద 150 మంది లిస్టు కలెక్టరుగారు తయారు చేశారు . వారిలో ఎంతమందికి ఉద్యోగాలు ఇవ్వబోతున్నారు . ఐఎపై క్రింద

ఎంతమందికి ఇండ్లు ఇచ్చారు? ప్రియారిటీస్ ఫిక్స్ చేశారా? నిర్వాసితులకు కుడా హౌసెస్ ఇవ్వమని చెప్పడం జరిగింది . ఐవిపై హౌసెస్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా? దయచేసి మినిస్టరుగారు శ్రద్ధ వహించి చర్య తీసుకుంటారా? కంపెన్సేషన్ ఇన్ టైమ్‌లో ఇవ్వడం లేదు . ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి ఇస్తారని మీరు చెప్పారు .
ఉ. 9 .20

శ్రీ పి . బ్రహ్మయ్య :- మంత్రిగారిని మీద్వారా కోరేది ఏమిటంటె, నష్టపరిహారం కనుక చుస్తే దానికి చాలా టైమ్ పడుతుంది . ఈ నష్టపరిహారంలో కూడా కొన్ని చోట్ల అవకతవకలు జరిగాయి . భూములకు ఇస్తే, గ్రామానికి ఇవ్వడం లేదు - గ్రామానికి ఇస్తే భూములకు ఇవ్వడం లేదు . ఇంతవరకు వాటిని ఉపయోగించుకోలేదు . కనీసం, నిర్వాసితులైన ఫిషర్‌మెన్, ఎస్‌సి - ఎస్‌టి వారికి - కనీసం సోమశిల ప్రాజెక్టు కింద వున్నవారికి పునరావాసం కింద 4,5 వేలు ఇళ్లు ఇవ్వగలుగుతారా లేదా? ఇచ్చే ఏర్పాటు ఏదైనా చేస్తున్నారా లేదా? మర్జినల్ ఫార్మర్స్, ఎస్‌సి, ఎస్‌టి ఏరియాలో ఉన్న దేవస్థానం యొక్క ఇభూమి వేల ఎకరాలలో ఖాళీగా వుంది, . కాని, దానిని నిర్వాసితుల కోసం ఏర్పాటు చేసి, హౌసింగు ప్రొగ్రామ్ చేసి, వారికి ఏర్పాటు చేస్తారా? సోమశిల ప్రాజెక్టు 78లో స్టార్టు చేశారు . దానికి జీవో మాత్రం గవర్నమెంటు ఇచ్చింది . 1978 నుంచి 2000 వరకు ఇచ్చారు . కాని మళ్లీ అంటు న్నారు . పునరావాసం లేదని -- తెలుగు గంగవరకు వస్తుందని . సోమశిల ప్రాజెక్టుకు వర్తించదని అంటున్నారు . నాకు అర్థం కావడం లేదు సోమశిల, తెలుగుగంగ ఒకటేనని అధికారులు, ఇంజనీర్లు అంటున్నారు . ఇక్కడ మిరు సంబంధం లేదు అంటున్నారు . 1978లో సోముశిలను మొదలు పెట్టారు . ఈ ఈపునరావాసం సెటిల్ చేయకుండా వుంది . విలువైన భూములను పోగొట్టుకున్నారు . మంచి సారవంతమైన భూమిని పోగొట్టుకున్నారు కనీసం వసతులకు నోచుకోలేని దౌర్భాగ్య పంస్థితికి వచ్చారు . ఈ విషయంలో చాలా మంది ఇబ్బంధి పడుతున్నాజరు . కనీసం 3 వేల నివాసాలు ఏర్పాటు చేయాలని కోరు చున్నాను .

డా . ఆర్ . రవీంద్రనాథ్‌రెడ్డి:- నాకు సమాధానం చెప్పలేదు .

(శ్రీ ఎస్ . చంద్రమోహన్ రెడ్డి(సర్వేపల్లి): ప్రశ్నలో తెలుగు గంగ ప్రాజెక్టులో సోమశిల ప్రాజెక్టు ఒక భాగమా అంటే , గౌరవ మంత్రిగారు లేదని చెప్పారు . అధ్యక్షా, ఈ రోజు తెలుగు గంగ ప్రాజెక్టు వచ్చిన తరువాత నెల్లూరు, చిత్తూరు జిల్లలలో 2లక్షల 90 వేల ఎకరాల ఆయకట్టు వుంది అది సోమశిల రిజర్వాయరు ద్వారా కండలేరుకు నీరు పంపించవలసి వుంటుంది . ఆ స్థితిలో తెలుగు గంగ లో సోమశిల అంతర్భాగం అయి ంది వాస్తవం . చీఫ్ ఇంజనీరు కంట్రోలులో సోమశిల ప్రాజెక్టు వుండేది . తెలుగుగంగలో అంతర్భాగం అయిన తరువాత గవర్నమెంటు కంట్రోలులో పెట్టుకున్నారు . సోమశిల క్యాచ్‌మెంటు ఏరియాలో క్యాచ్‌మెంటు నీరు వుందో, దానిని వాడుకునే హక్కు సోమశిల రిజర్వాయరు కింద పెన్నా డెల్టాకు రైపేరియన్ రైట్స్ వున్నాయి . అయినా, క్యాచ్‌మెంటు ఏరియాలో వచ్చిన నీరును వాడుకోవాలంటె, రిలీజ్ కంట్రోలు అంతా కూడా జిల్లా అధికార యంత్రాంగం చేతిలో వుం డేది . ఇపుడు అది గవర్నమెంటు చేతిలోకి పోయింది . ఏ పరిస్థితుల్లో తెలుగుగంగ లో అంతర్భాగం అయింది? ఈరోజు కండలేరు రిజర్వాయరుకు సోమశిల నుండి 18 టిఎంసిల నీరు వచ్చింది . సోమశిల నుండి కండలేరుకు ఇవ్వాలి . తమిలనాడుకు డ్రింకింగ్ వాటర్ ఇస్తూ, నెల్లూరు, చెత్తూరు జిల్లలకు 2 లక్షల 9ం వేల ఎకరాల ఆయకట్టు సోమశిల రిజర్వాయరు మీద ఆధారపడి వుంది . ఇఈరోజు సోమశిల టోటల్ కెపాసిటి 78 టిఎంసిలు వుంది . కాని, కేవలం 30 టిఎంసిలు కూడా వుండడం లేదు . ఈ సంవత్సరం ప్రత్యేకంగా కెపాసిటిని పెంచడానికి అదనపు భూమి సేకరించడానికి ఎంత నిధులు కేటాయిస్తున్నారు ? పునరావాస కార్యక్రమాలకు ఎంత నిధులు కేటాయిస్తున్నారు? రెండవది -- ఈరోజు సోమశిల రిజర్వాయరు లో వచ్చే క్యాచ్‌మెంటు లో నీరు కంట్రోలు జిల్లా కు రైపేరియన్ రెట్స్ వున్నాయి .దానిని గవర్నమెంటు

కంట్రోలులో పెట్టుకుంటె, అభ్యంతరం లేదు . సోమశిల ప్రాజెక్టులో వచ్చే నీరును మాత్రము జిల్లా అధికారులకు బదలాయిస్తారా? లేదా?

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి (నందికొట్కూర్): మేడమ్ స్పీకర్, ఇది మొత్తం రాష్ట్రానికి సంబరించినటువంటి ఇష్యూ, నా కాన్‌స్టిట్యుయెన్సి అయిన నందికొట్కూరు , గౌరవసభ్యులైన ఆర్ . రవీంద్రనాథ్ రెడ్డిగారి కాన్‌స్టిట్యుయెన్సి అలంపూర్,కొల్లాపూర్, ఆత్మకూరు, ఈ నియోజకవర్గాలలో శ్రీ శైలం ప్రాజెక్టు , దీంట్లో, మునిగిన లక్షలాది కుటుంబాలున్నాయి . దీని గురించి మేము దాదాపు 25 సంవత్సరాల నుంచి మేము అప్పీలు చేస్తున్నాము . అంతేకాకుండా, మాకు ఒక కార్యాచరణ కమిటి వేశారు . మహబూబ్‌నగర్, కర్నూలు కు సంబంధించిన గౌరవసభ్యులు కుడా వున్నారు ఆకమిటిలో నన్ను ఆరోజు ప్రెసిడెంటుగా కూడా ఎన్నుకోవడం జరిగింది అప్పటినుండి ఇప్పటివరకు మేము కొనసాగినటువంటి కమిటి ద్వారా అప్పీలు చేస్తున్నాము . వాటని ప్రక్కన పెట్టి ఈ రోజు రవీంద్రనాధ్ రెడ్డిగారు మంత్రి గారి దృష్టికి, సభా దృష్టికి తీసుకువచ్చారు . మీ దృష్టికి తీసుకువచ్చారు . జీవో నెం . 98 ఇష్యూ చేశారు . తరువాత, ఇంతవరకు ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయి? ఎంతమందికి ఇవ్వబోతున్నారు? ఊరికే లిస్టు తయారు చేస్తున్నారు . కేవలం వారిని మభ్యపెడుతున్నారు . ఎవరో నిర్వాసితులు కానివారికి ఉద్యోగాలు లభిస్తున్నాయి . అదేరకంగా కాంపెన్‌సేషన్ లోక్ అదాలత్‌లో సెటిల్ చేసుకున్నాము . లిటిగేషన్‌కు పోకుండా దయతో, మా కుటుంబాలకు లోక్ అదాలత్‌లతో సెటిల్ చేస్తున్నారు . అసలు ఇప్పటివరకు ఆ కుటుంబాలకు 36 లక్షలు కాంపెన్‌సేషన్ ముట్టలేదు . జీవో నెం 98 ద్వారా ఖచ్చితంగా వారికి న్యాయం చేయాలి .దీని మీద ఒకసారి రెవ్యూ చేయండి? చాలా ఘోరమైన పరిస్థితి వుంది . మేము నష్టపోయినా కూడా రాష్ట్రం యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని త్యాగం చేస్తే మీరు దానిని ఖాతరు చేయడం లేదు రెవ్యూ చేయడానికి ఒక మీటింగు పెట్టవలసిందిగా మీద్వారా మనవి చేస్తున్నాను .

శ్రీ ఎం . వెంకటేశ్వరరావువారు : ప్రశ్నలు అడిగారు . మొదటి ప్రశ్నకు లేదండి అని చెప్పాను . ఆర్ అండ్ ఆర్ గురించి అడిగితే లేదని చెప్పడం జరిగింది . గతంలో ఈ ఆర్ అండ్ ఆర్ లేదు . నిర్వాసితుల గురిచి చెప్పారు . ఆరోజులో – ఆ పరిస్థితుల్లో ఆ ప్రాజెక్టు కింద తీసుకున్నారు . మొట్టమొదటిసారిగా 1983లో అమెనిటిస్ అయినా ఖచ్చితంగా ఇవ్వాలని నిర్ణయం తీసుకుని 1983లో జీవో ఇచ్చారు .. ప్రాజెక్టు కాస్టులో ఆర్ అండ్ ఆర్ తీసుకుని గతంలో అమెనిటిస్ ఇవ్వడం జరిగింది . ఈ రోజు మాత్రం సోమశిల, మిగాతా వా టి గురించి ఆర్అండ్ ఆర్అడుగుతున్నారు . సెపరేట్ క్వశ్చన్ వేస్తే, ఇంకా డీటేల్డుగా చెపుతాను . శ్రీశైలం గురించి గతంలో రిప్రజెంటేషన్స్ వచ్చాయి . మళ్లీ కావాలంటె, దానికి సంబంధించిన శాసనసభ్యులను పిలిపించి , ఒక రెవ్యూ చేసుకోవడం జరుగుతుంది అలాగే అమెనిటిస్ విషయంలో శ్రీ పి . బ్రహ్మయ్యగారు చెప్పినట్లు, 96 వరకు ఇది జరగలేదు . గౌరవసభ్యులందరు ఇనిషియేట్ తీసుకోవడంతో కోటి 6౦ లక్షల 9౦ వేల రూపాయలతో, ప్యాకేజీ చేయడం జరిగింది . 53 కోట్లు గతంలో ఖచ్చితంగా ఖర్చు చేశారు అవసర అయితే, ఇంకా తీసుకువచ్చి, అన్ని గ్రామాలను కవర్ చేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను అలాగే, తెలుగుగంగ ప్రాజెక్టు లో సోమశిల అంతర్భాగముని, అడుగుతున్నారు వారు . ఆరోజు తీసుకోలేదు ఇది –– మీకందరికి తెలుసు . ఈరోజు ఉన్న ప్రాజెక్టు దాంట్లో వచ్చే సోమశిలను , టెక్నికల్‌గా కలుపడం జరిగింది . సోమశిలకు నీరు ఇచ్చి, బ్యాలెన్సింగ్ రిజర్వాయరు ద్వారా మద్రాసుకు నీరు తీసుకోవాలని నిర్మాణం చేయడం జరిగింది . అలాంటప్పుడు సోమశిలకు ఏ ఇబ్బంధి లేదు . నిధులు కూడా ఇచ్చాము . వారు చెప్పినట్లు, లాండు ఎక్విజిషన్ కంప్లిట్ చేయడానికి , తొందరగా కెపాసిటి పెంచడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది . ఇప్పటికే ఈ సంవత్సరంలో రు 17 కోట్లు లాండు ఎక్విజిషన్‌కు పెట్టడం జరిగింది .

ఉ. 9.30

అంతే కాకుండా ఈ సంవత్సరం అదనంగా నిధులు తీసుకుని టైంబౌండ్ ప్రోగ్రాం ప్రకారం 2002 నుండ 2003 వరకు కంప్లీట్ చెయ్యాలనే కృతనిశ్చయంతో ఈ కార్యక్రమం తీసుకోవడం జరుగుతుంది.

డా. ఆర్. రవీంద్రనాథ రెడ్డిః అనుభవం గల మంత్రిగారి నుండి ఇటువంటి సమాధానాన్ని నేను ఊహించలేదు. ఇంత చిన్న చూపు ఉంటుందని అనుకోలేదు. నిర్వాసితులు ఇప్పటికీ బాధపడుతున్నారు. మంత్రిగారు అక్కడకు వెళ్లి చూడాలని కోరుతున్నాను. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. రోడ్లు లేవు. ఇళ్లు లేవు. భూస్వాములు కూడా కూలీలుగా మారే పరిస్థితులున్నాయి. స్వయంగా చూస్తే అర్థం అవుతుంది. జి.వొ. ఉంది. ఈ 98 జి.వొ కు శాంక్టిటీ ఉంది. ప్రతి ఇంటికి ఉద్యోగాలు ఇస్తామని, ల్యాండ్ ఎక్వైర్ చేస్తామని అన్నారు. దాంతో వారంతా సంతోషంగా ఒప్పుకున్నారు. 150 మందిని సెలెక్ట్ చేశారు. కొందరికి ఏజ్ బార్అయింది. కొందరు చనిపోయారు. కొందరు ఉద్యోగాలు రావని ఆత్మహత్యలు చేసుకున్నారు. మా జిల్లాకు సంబంధించి 150 మంది వెయిటింగ్ లిస్టులో ఉన్నారు. 1981 నుంచి 5గురికి మాత్రమే ఇచ్చారు. దీని విషయంలో ఎటువంటి జాగ్రత్త తీసుకుంటారు? గత సంవత్సరం కురిసిన వర్షాల వల్ల వరదలు వచ్చి, సమీప గ్రామాలు చాలా మునిగిపోయాయి. హైలెవెల్ లిమిట్ దాటి ఊర్లోకి నీరు వచ్చింది. ఆ గ్రామాలను కూడా ఎక్వైర్ చెయ్యాలి. ఆరోగ్యపరంగా కానీ, ప్రమాదవశాత్తుగా గానీ మునిగిపోయే ప్రమాదం ఉంది. వీటి విషయం చెబితే బాగుంటుంది. సమగ్రంగా వీటి విషయం చర్చించాలి అంటే శ్రీశైలం ప్రాజెక్ట్ క్రింద ఎఫెక్ట్ అయిన ఎం .ఎల్.ఎలతో సమావేశం పెట్టి, ప్రత్యేకంగా డిస్కస్ చేసినట్లయితే, ఏ విధంగా సార్టవుట్ చేయాలో చెయ్యవచ్చు. సమావేశం డేట్ చెప్పమనండి.

శ్రీ ఎం. వెంకటేశ్వర రావుః ఎంప్లాయిమెంట్ జి.వొ ఉంది. అయితే కొన్ని ఇబ్బందులున్నాయి. ఆర్ అండ్ ఆర్ విషయంలో సంబంధిత శాసన సభ్యులను 10 రోజులలోగా పిలిచి, మాట్లాడుతాను.

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ నెం . 66 (388) వాయిదా వేస్తున్నాను.

## టోలు గేటు పన్ను వసూలు

ప్రశ్న నెం . 67 ( 868)

సర్వశ్రీ మాకినేని పెదరత్తయ్య (ప్రత్తిపాడు), డి. నరేంద్ర కుమార్(పొన్నూరు), ఎం.అనంతవర్మ(బాపట్ల), పి. పుల్లారావు(చిలకలూరిపేట), వై.వి. ఆంజనేయులు(సత్తెనపల్లి):

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ॰రాష్ట్రంలోటోలుగేట్లనుఏర్పాటుచేయడానికిపాటిస్తున్ననియమావళి ఏమిటి?
బి॰ఏప్రాతిపదికమీదటోలుగేటుపన్నులను నిర్ణయిస్తున్నారు?
సి॰టోలుగేటుపన్నులనువసూలుచేయడంలోకాంట్రాక్టరుఅదేవిధానాన్ని పాటిస్తున్నారా?
డి॰లేనట్లయితే,అందుకుగల కారణాలేమిటి?

బి॰ఏప్రాతిపదికమీదటోలుగేటుపన్నులను నిర్ణయిస్తున్నారు?
సి॰టోలుగేటుపన్నులనువసూలుచేయడంలోకాంట్రాక్టరుఅదేవిధానాన్ని పాటిస్తున్నారా?
డి॰లేనట్లయితే,అందుకుగల కారణాలేమిటి?

సి॰టోలుగేటుపన్నులనువసూలుచేయడంలోకాంట్రాక్టరుఅదేవిధానాన్ని పాటిస్తున్నారా?
డి॰లేనట్లయితే,అందుకుగల కారణాలేమిటి?

డి॰లేనట్లయితే,అందుకుగల కారణాలేమిటి?

**రోడ్లు,భవనాలశాఖమంత్రి॰(శ్రీకె.విజయరామారావు)**

ఎ॰ భారత టోళ్ల చట్టం, 1975 ఆంధ్ర ప్రదేశ్ విస్తరణ, సవరణ చట్టం ద్వారాసవరించిన విధంగా 1851, భారత టోళ్ల చట్టంలోని నియమావళి ప్రకారం ప్రభుత్వం, 1975 ఆంధ్రప్రదేశ్ రోడ్లు, వంతెనల టోళ్ల నియమావళిని అనుసరించడం జరుగుతున్నది.

బి॰ భారత టోళ్ల చట్టం (1975, ఆంధ్రప్రదేశ్ విస్తరణ, సవరణ చట్టం) ద్వారా సవరించిన విధంగా 1851, భారత టోళ్ల చట్టంలోని నియమావళి ప్రకారం పూర్తిగా నిర్మించబడి, 1993-94 తరువాత రాకపోకలు ప్రారంభించినటువంటి ర్లు 25.00 లక్షలు, అంతకు పైబడిన ఖర్చుతో కూడిన క్రొత్త వంతెనలపై టోలు పన్నును ప్రవేశపెట్టింది.

సి॰ అవునండీ.

డి॰ ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ డి. నరేంద్రకుమార్॰ రాష్ట్రంలో మొత్తం ఎన్ని వంతెనల మీద టోల్ గేట్స్ పెట్టారు? వాటి ద్వారా ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తున్నది? చాలా సందర్భాలలో కొందరు కాంట్రాక్టర్లు కుమ్మక్కయి, తక్కువ ధరలకు ఈ టోల్‌గేట్స్ పాడి, ప్రభుత్వ ఆదాయానికి నష్టం చేస్తున్న సందర్భాలు పత్రికల ద్వారా చూస్తున్నాము. టోల్ గేట్స్ నిర్వహణ ద్వారా ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తున్నది? కొందరు కాంట్రాక్టర్లు ఆక్షన్‌లో పాల్గొన్న తరువాత డిఫాల్టర్స్ అయి, నిర్వహించలేక వదిలిపెట్టారు. అటువంటివాటిని డిపార్ట్‌మెంట్ స్వయంగా నిర్వహిస్తున్నదా? ఇవి ఇచ్చేటప్పుడు, కాలపరిమితిని పెట్టారా? అనుసరించే విధానం ఏమిటి? రు. 25 లక్షలకు పైబడిన వంతెనలను టోల్‌గేట్స్‌కు ఇస్తున్నామని అన్నారు. చాలా చోట్ల వాహనదారులకు, టోల్‌గేట్స్ వారికి గొడవలు అవుతున్నాయి. ఆ డబ్బు పరిమితిని పెంచుతారా? రు. 2o లక్షలు, రు. 30 లక్షల వంతెనలను టోల్‌గేట్స్‌కు పెడితే ఆదాయం కంటే ఖర్చు ఎక్కువ అవుతుంది. ఆ పరిమితిని పెంచుతారా?

శ్రీ కె. విజయరామారావుః మొత్తం 41 వంతెనల మీద టోల్‌గేట్స్ పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం 1999-2000లలో రు. 11 కోట్ల, 84 లక్షల 44 వేలు మనకు ఆదాయం వచ్చింది. కాంట్రాక్టర్లు కుమ్మక్కు అవుతున్నారని చెప్పారు. కాలపరిమితిని పెంచుతారా అన్నారు. కాంట్రాక్టర్లు కుమ్మక్కు అయితే అనుసరించవలసిన విధానం రూల్స్‌లో స్పష్టంగా ఉంది. క్యాన్సిల్ చేసే అధికారం ఉంది మళ్లీ రీకాల్ చేయవచ్చు. రీసేల్ చేసి, రీఆక్షన్ చేసే అవకాశం రూల్స్ ప్రకారం ఉంది. నార్మల్ పీరియెడ్ 2 సంవత్సరాలు ఉంటుంది. తరువాత 2 సంవత్సరాలు పొడిగించడానికి డి.వొ.టి సిస్టం క్రింద మరొక సిస్టం ఉంది. రెండు సంవత్సరాలు ఎందుకు పెట్టారంటే, రెండు సంవత్సరాలలో అసెస్‌మెంట్ ఇన్‌కం పెరుగుతుంది. వాహనాల సంఖ్య పెరుగుతుంది కనుక వీలుగా ఉంటుందని పెట్టారు. ప్రతి సంవత్సరం 10 శాతం పెంచితూ, మినిమం ఉండాలని రూల్ ఉంది. ఎక్కువ రోజులు పెడితే సౌకర్యంగా ఉంటుంది అనుకుంటే తప్పకుండా పరిశీలిస్తాము. ఘర్షణలను గురించి చెప్పారు. నిజమే కొంతవరకూ. చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది .

## వెజిటబుల్ ఆయిల్‌కు ఏకరూప పన్నుల పద్ధతి

ప్రశ్న నెం . 68 (733-ఒ)

సర్వశ్రీ ఎం . ఎస్. పార్థసారధి (కదిరి), కె. లక్ష్మణ్ (ముషీరాబాద్): గౌరవనీయులైన వాణిజ్య పన్నుల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎః యూనిఫాం పన్నుల విధానం క్రింద రాష్ట్రంలో వంటనూనెలపై పన్నును 4 శాతానికి పెంచిన మాట వాస్తవమేనా?

బిః తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు తిరిగి పన్నును 2 శాతానికి తగ్గించిన మాట కూడా వాస్తవమేనా?

సిః పన్నులలో పై వ్యత్యాసం కారణంగా, రాష్ట్రంలోని వంట నూనెల పరిశ్రమ అధిక నష్టాలను చవిచూస్తుందన్న మాట వాస్తవమేనా?

డిః సదరు పన్నును 2 శాతానికి తగ్గించడానికి గానీ లేదా తమిళనాడు, కర్నాటక ప్రభుత్వాలు పన్నును 4 శాతానికి పెంచేలా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడానికి గానీ ప్రభుత్వం తీసుకున్న చర్య లు ఏమిటి?

**వాణిజ్య పన్నుల శాఖ మంత్రి : ( శ్రీమతి జె. లక్ష్మీ పద్మావతి)**

ఎః అవునండీ.

బిః కర్నాటక కనిష్ట ధర విధానంలోకి ఇటీవలే వచ్చింది. తమిళనాడు స్థానిక అమ్మకాలకు మినహాయింపును కొనసాగిస్తున్నది.

సిః పరిశ్రమ అననుకూల పరిస్థితిలో ఉంటుంది.

డిః వ్యత్యాసాన్ని, దాని పర్యవసానంగా వచ్చే, రెవెన్యూ నష్టాన్ని, యూనిఫాం కనిష్ట ధరలపై ఏర్పాటైన స్థాయి సంఘానికి తెలియచేయడమైనది. ఈ విధానాన్నే అనుసరించవలసిందిగా తమిళనాడును కూడా ఒప్పించడం జరుగుతున్నది.

ఉ. 9.40

డా. కె.లక్ష్మణ్:- అధ్యక్షా, యూనిఫామ్ సిస్టం అన్నది వివిధ రాష్ట్రాలలో వివిధ వస్తువుల మీద కొన్ని వాటికే అధిక మార్కెటింగ్ కొనసాగకుండా ఉండే దానికి ఉత్పత్తి చేసే వస్తువులు కొన్ని రాష్ట్రాలలో అధిక మార్కెటింగ్ ఉండడం వల్ల, మనం ఇతర రాష్ట్రాలలో నష్టపోయే ప్రమాదం ఉందని, అదే కాకుండా ఆహార ధాన్యాలు కూడా పొరుగు రాష్ట్రాలకు స్మగ్లింగ్ నివారించడానికి దోహదపడుతుందనే ఉద్దేశ్యంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రులతో సమావేశం ఏర్పాటు చేసి యూనిఫార్మ్ టాక్స్ సిస్టం పెట్టింది. వెస్ట్‌బెంగాల్ ఆర్థిక మంత్రి నేతృత్వంలో ఈ కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. ఆ విధంగా వారు ఒప్పందం అయిన తరువాత ఈ రోజు చాలా రాష్ట్రాలు, వెస్ట్ బెంగాల్ సహితం, ఎవరి నేతృత్వంలో ఈ కమిటీ ఏర్పడిందో – ఆ రాష్ట్రంలో జనపనార మన రాష్ట్రం కంటే కూడా యూనిఫార్మ్ సిస్టం ఉండి కూడా తక్కువ ధరకు విక్రయించడం జరుగుతోంది. అదే విధంగా నూనె ధరలు కూడా తమిళనాడులో పూర్తి పన్నులు విధించకపోవడం వల్ల, వారు చెప్పిన సమాధానంలో పాండిచ్చేరీలో ఉన్న మార్కెటింగ్ తట్టుకోలేక పన్నును విధించడం లేదని చెప్పడం జరుగుతోంది. వాస్తవానికి అక్కడ ఎన్నికల సంవత్సరం కాబట్టి ఇటువంటి పన్నులు విధించినట్లయితే అక్కడి ప్రజల యొక్క ఆగ్రహానికి గురవుతామని పన్నులు విధించలేకపోతున్నామని అంటున్నారు. అదే విధంగా కేరళలో అదే పరిస్థితి కొనసాగుతోంది. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ లాంటి వస్తువులు కూడా మహారాష్ట్ర, మిగతా కర్నాటక రాష్ట్రాలలో కూడ యూనిఫామ్ టాక్స్ సిస్టం కంటే తక్కువ పన్నులు విధించడం వల్ల మన రాష్ట్రంలో ఉన్న ఈ యొక్క వస్తువుల మీద మార్కెటింగ్ ఇబ్బంది అవుతోంది. ఈ విధంగా బియ్యంతో సహా ఇతర రాష్ట్రాలకు స్మగ్లింగ్ కావడం, అనేక విధాలుగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆనాడు మన రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ఈ సంస్కరణలలో భాగంగా దానిని సమర్థించే దానిలో మొట్టమొదటిదిగా ఉండడం వల్ల దాదాపు రు.180 కోట్ల వరకు ఆదాయం వస్తుందని చెప్పి ఆనాడు మన రాష్ట్రం భావించింది. ఈ యూనిఫామ్ టాక్స్ సిస్టం వల్ల ఈ రోజు రెవిన్యూ ఆదాయం రు. 180 కోట్ల వరకు వస్తుందా? లేదా? అదే విధంగా నూనె ధరలు పొరుగు రాష్ట్రాలలో తగ్గించడం వల్ల మనకు నష్టం వచ్చే ప్రమాదం ఉంది. మనకున్న ఇండస్ట్రీస్ మీద భారం పడడం వల్ల ఇబ్బందులు పడడం జరుగుతోంది. వాస్తవంగా కేంద్రప్రభుత్వం, అదే విధంగా ఆర్థిక కమిటీ యొక్క దృష్టికి తీసుకు వచ్చి మళ్లీ దాని మీద మిగతా రాష్ట్రాలలో ఏదయితే యూనిఫామ్ సిస్టం పాటించడం లేదొ దానిని పాటించే విధంగా తగు చర్యలు తీసుకుంటారా, లేదా? మంత్రిగారు స్పష్టం చేయాలని కోరుతున్నాను. అదే విధంగా మన రాష్ట్రంలో 147 వస్తువుల మీద పన్ను తగ్గడం 36 వస్తువుల మీద పన్ను పెరగడం జరిగింది. దీని వల్ల నష్టపోతున్నాము కాబట్టి దాని మీద ప్రభుత్వం ఏమైనా పునరాలోచన చేసి చర్య తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నదా?

మేడమ్ స్పీకర్ః ఓన్లీ సింగిల్ సప్లమెంటరీ.

శ్రీమతి జె. లక్ష్మీ పద్మావతి:- గౌరవ శాసన సభ్యులు లక్ష్మణ్ గారి ప్రకారం యూనిఫార్మ్ రేట్స్ తమిళనాడులో జీరో పర్సెంట్ పెట్టుకుని ఇంటర్ స్టేట్ టాక్స్ మాత్రం 4 శాతం చేశారు. దాని వల్ల మనకు పెద్ద ఎఫెక్ట్ ఉండదు కాని స్మగ్లింగ్ జరుగుతోంది అనే ఉద్దేశ్యంతో మనం కొంత ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్కువ చేయడం – మొబైల్ యూనిట్స్ కూడా పెట్టి చెక్‌పోస్టులద్వారా, ఇతర మార్గాల ద్వారా కూడా ఇట్లా స్మగ్లంగ్ జరగకుండా అరికట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కర్నాటకలో కూడా కంప్యూటర్స్‌లో లో రేట్స్ విధానాన్ని అనుసరించడానికి అనుకూలంగా వారు కూడా పెట్టడం జరిగింది. తమిళనాడు, పాండిచ్చేరి మాత్రం కొన్ని ఐటెమ్స్‌ని అట్లా చేయడం జరిగింది. దీనిని గురించి ఎక్కువ ప్రయత్నం చేసి 25 శా తం ప్లాన్ అసిస్టెన్స్

మీద తగ్గించి ఎక్కువ పట్టుపట్టడం వల్ల అన్ని స్టేట్స్ కూడ యూనిఫామ్ రేట్స్‌కి చేయడం జరిగింది. దీని వల్ల మనకు జరిగే నష్టం ఏమీ లేదు. ఇప్పటికే రు.50 కోట్ల దాకా మనకు ప్రాఫిట్ రావడం జరిగింది. ఇంకా కొన్ని లోటుపాట్లు పూర్తి చేసుకుని ఎక్కువ ఇన్‌కమ్ చేసుకోవడానికి కూడా మనం ప్రయత్నం చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. కె.లక్ష్మణ్:- మహారాష్ట్రలో కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ మనకంటే తక్కువ పన్నుకు విక్రయిస్తున్నారా, లేదా? అదే విధంగా వెస్ట్‌బెంగాల్‌లో జనవనార యూనిఫార్మ్ టాక్స్ సిస్టం కంటే తక్కువగా పన్నులు విధించి దానిని అమలు చేస్తున్నారా, లేదా? రు. 180 కోట్లు రెవిన్యూ ఆదాయంగా భావించడం జరిగింది. ఈ విధానం అవలంభిస్తే రు. 18ం కోట్లకు చేరుకుంటామా, లేదా? అన్నది మంత్రిగారు స్పష్టం చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి జె. లక్ష్మీపద్మావతి:- కర్నాటక కూడా 4 శాతం కంప్యూటర్స్‌లో చేసేశారు. అందువల్ల మహారాష్ట్ర అందరూ కూడా యూనిఫామ్ రేట్సులోకి వచ్చేశారు. మిగతా రాష్ట్రాలలో ఎక్కడ ఇంప్లిమెంట్ జరగలేదో వాటి మీద వత్తిడి చేయడం జరుగుతోంది. సెప్టెంబర్ 15 వ తేదీ లాస్ట్ డేట్‌గా ఫైనాన్స్ మినిస్టర్స్ ప్రోగ్రామ్‌లో నిర్ణయించడం జరిగింది. అందువల్ల సాఫ్ట్‌వేర్‌కు ఎక్కడా పన్ను లేదు. అంతా ఈక్వల్‌గా చేశారు. అందువల్ల మనకు వచ్చిన నష్టం లేదు. సెప్టెంబర్ 15 లాస్ట్ డేట్‌గా ఫైనాన్స్ మినిస్టర్స్ మీటింగ్‌లో డిసైడ్ చేయడం జరిగింది. కనుక ఆ తరువాత25 శాతం ప్లాన్ మీద కట్ చేసి అందరూ కూడా అమలు చేసే విధానం అమలులోకి వస్తుందని ఆశిస్తున్నాను.

మేడమ్ స్పీకర్: క్వ నెం . 69 (217) పోస్ట్‌పోన్డ్ ఎట్ ది రిక్వెస్ట్ ఆఫ్ ది మెంబర్. క్వ నెం .70 (612) పోస్ట్‌పోన్డ్ బికాజ్ ది మెంబర్స్ ఆర్ నాట్ దేర్.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు -- వ్రాతపూర్వక సమాతధానములు
## (అనుబంధము -1)

## జీరో అవర్

డా. కె. లక్ష్మణ్ :- అధ్యక్షా, ఈ రోజు హైదరాబాదులో మరియు తెలంగాణాలో కూడ అది ప్రాముఖ్యత సంతరించుకున్న ప్రధానమైన అంశం అయినటువంటిది - ఉస్మానియా యూనివర్శిటీలో దాదాపు రెండు వారాలుగా 5 వేల మంది ఉద్యోగస్థులు నిరవధిక సమ్మె ప్రారంభించి తమ న్యాయమైన డిమాండ్స్‌ను అమలు జరపాలని వి.సి మీద వత్తిడి చేస్తున్నారు. ముఖ్యంగా గతంలో మెడికల్ రీ ఎంబర్స్‌మెంట్ ఏదయితే కొనసాగిందో రు.50 వేలు ఇచ్చేదానిని రు.75 వేలకు పెంచుతూ జీ.ఓ ఇచ్చారో దానిని అమలు జరపకుండా ఉన్నదానికి కూడా ఎసరు పెట్టారు. మెడికల్ రీఇంబర్స్‌మెంట్ అదే విధంగా రాష్ట్రప్రభుత్వం ఇచ్చే డి.ఎ కూడా అమలు జరపాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఉస్మానియా యూనివర్శిటీ అమలుజరపడం లేదు. డెయిలీ వేజెస్‌లో పని చేసే ఎంప్లాయ్స్‌ని రెగ్యులరైజ్ చేయాలని, పెన్షన్స్ కూడా రివైజ్ చేయాలని ప్రధానమైన ఈ నాలుగు డిమాండ్ల మీద రెండు వారాల నుంచి సమ్మె చేస్తున్నారు. యావత్తు తెలంగాణాలో ఉన్న అన్ని జిల్లాల్లోని కళాశాలల్లో కూడా కార్యకలాపాలను స్థంభింప చేసి ఉన్నారు. దాని మీద ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి, వారి న్యాయమైన కోర్కెలను తీర్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు:- సమస్య తీవ్రతను అర్థం చేసుకోవడం జరిగింది. వివరాలను నోట్ చేసుకున్నాను. సత్వరమే పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాను.

డా. కె. లక్ష్మణ్:- టోటల్ కాలేజెస్ మూతపడ్డాయి. 15 రోజులుగా సమ్మె చేస్తున్నారు. టీచర్స్, స్టూడెంట్స్ సపోర్టు చేస్తున్నారు. వెంటనే సమ్మె విరమింప చేయాలి. ఇమీడియట్‌గా రెస్పాండ్ కావలసిన అవసరం ఉంది. స్టూడెంట్స్ కూడా మద్దతు ఇస్తున్నారు. 5వేల మంది నాన్ టీచింగ్ స్టాఫ్, ఫోర్త్ క్లాస్ ఎం ప్లాయ్స్ , టెక్నికల్ స్టాఫ్ అందరూ కూడా ఉన్నారు. అన్‌రెస్ట్ అట్మాస్ఫియర్ యూనివర్సిటీలో ఉంది. వెంటనే దాని మీద చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

21 - 8-2000 9.50 a.m.

مسٹر اکبرالدین اویسی - اسپیکر صاحب برقی کی شرح میں اضافہ کردیا گیا - عوام پر اس کا بہت بڑا بوجھ پڑ گیا - جس کی وجہ سے غریب لوگ پریشان ہیں - برقی کی شرح میں اضافہ کی وجہ سے عوام کے ہر شعبہ زندگی میں اضافہ ہوگیا - چیف منسٹر صاحب آپ نے تو ایوان کی کمیٹی بنانے کا اعلان تو کردیا لیکن ہماری پارٹی مجلس اتحادالمسلمین اور دیگر اپوزیشن پارٹیاں حکومت سے مطالبہ کرتی ہیں کہ برقی میں جو اضافہ کیا گیا ہے اس اضافہ کو ایوان کی کمیٹی رپورٹ پیش کرنے تک معطل کیا جائے - لیکن وزیر اعلی نے کوئی مثبت جواب نہیں دیا - ایسا محسوس ہوتا ہے کہ آج ریاستی حکومت نے غریب عوام کے کاندھوں پر مہنگائی کا بوجھ ڈال دیا ہے - ہندوستان کو آزاد ہوکر 50 سال سے زائد عرصہ ہوچکا - کیا ہم اس دن کیلئے آزادی حاصل کی تھی ؟ برقی کی شرح میں اضافہ کے خلاف عوام احتجاج کررہی ہے لیکن یہی حکومت ان غریب احتجاج کرنے والوں پر بے تحاشہ ظلم کررہی ہے - بالخصوص خواتین پر یہ حکومت ظلم و ستم کررہی ہے - اور یہی حکومت اس کی مذمت بھی کررہی ہے - لیکن یہ عزت دار حکومت اس مسئلہ کو حل کرنا نہیں چاہتی ہے - ہماری پارٹی اور دیگر اپوزیشن پارٹیاں حکومت سے مطالبہ کی تھی کہ اس مسئلہ کے حل کیلئے ایک ایوان کی کمیٹی بنائی جائے اور یہ کمیٹی report پیش کرنے تک اضافہ شدہ برقی شرح کو معطل کیا جائے لیکن یہ حکومت اپوزیشن پارٹیوں کی اس تجویز کو قبول نہیں کی - ہوسکتا ہے کہ کل اس وجہ سے حکومت کو بدنامی کا ٹوکرہ اور منہ کو کالک لگے گی - ہم پھر حکومت سے دوبارہ مطالبہ کرتے ہیں کہ برقی میں جو اضافہ کئے ہیں اس کو معطل کیا جائے -

---

MADAM SPEAKER: Any thing from the Government?

SRI P.ASHOK GAJAPATHI RAJU: We have made note of what the Hon'ble Member has said.

SRI ASADUDDIN OWAISI: Did he understand what our Member has said? What note has he made?

శ్రీ కడియం శ్రీహరి: వారు చెప్పింది అర్థం అయింది. సమస్య గురించి చెప్పారు. ఆ సమస్యను పవర్ మినిష్టర్ దృష్టికి తెచ్చి తదుపరి చర్యలు తీసుకుంటాము.

SRI ASADUDDIN OWAISI: It is an important issue. More than ninety Members are on hunger strike demanding suspension of power tariff hike. The Chief Minister says that it is the decision of the Regulatory Commission. The Union Government has ignored the decision of the Telecom Authority. Why can't this Government do it here? Yesterday, I had been to Karimnagar and came to know that the people are unable to pay their electricity bills. If this is the situation now then what will happen in

October when fully effected electricity bills come? The Government is not understanding the impact of the issue.

SRI Y.RAMAKRISHNUDU: This is zero hour. జీరో అవర్‌లో ఏదయినా సభ దృష్టికి తెచ్చినప్పుడు నోట్ చేసుకొని తరువాత సమాధానం పంపించడం సాంప్రదాయం . జీరో అవర్‌లో వెంటనే సమాధానం చెప్పే సాంప్రదాయం లేదు. గౌరవ సభ్యులు కూర్చొని, వేరే బిజినెస్ లోకి పోవడానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Whether it is zero hour or before question hour, let them respond to the issue.

MADAM SPEAKER: The Government has noted down. Please resume your seat.

SRI ASADUDDIN OWAISI: They have agreed for the House Committee. Let them suspend the power tariff hike till the Committee submits its report to the House.

MADAM SPEAKER: Please take your seats.

శ్రీ ఆర్. పి . భాంజ్‌దేవ్ (సాలూర్): మేడం స్పీకర్, నా నియోజకవర్గంలోని పబ్లిక్ హెల్త్ సెంటర్స్‌లో గత రెండు సంవత్సరాలుగా వైద్యాధికారుల పోస్టులు ఖాళీగా వున్నాయి . నియోజకవర్గంలోని గిరిజన గ్రామాలలో అతిసార, మలేరియా వ్యాధులు ప్రబలంగా వున్నాయి .

(ఇంటరప్షన్స్ )

( ఈ దశలో శ్రీ అక్బరుద్దీన్ ఓవైసి, శ్రీ ముంతాజ్ అహమ్మద్ ఖాన్ మరియు శ్రీ సయ్యద్ సజ్జాద్ నల్లజండాలను పట్టుకొని వెల్‌లోకి వచ్చారు )

MADAM SPEAKER: During zero hour, don't expect answer from the Government. Please resume your seats.

SRI ASADUDDIN OWAISI: Because of the World Bank pressure, the Chief Minister is doing all these things. We have got independence. Let the Government suspend the power tariff hike.

// INTERRUPTIONS //

The Chief Minister is saying that because of the World Bank pressure he has increased the power tariff. I hope next year also the power tariff will be increased due to the terms and conditions of the World Bank.

MADAM SPEAKER: Please resume your seats.

SRI ASADUDDIN OWAISI: The House Committee has been appointed and it will give its report within 5-6 weeks' time and till that time let the Government suspend the power tariff hike.

// INTERRUPTIONS //

SRI N.ANJANEYULU: Madam Speaker, I am on a point of order.

SRI ASADUDDIN OWAISI: The opposition has come down to the proposal of suspending the power tariff hike till the House Committee submit its report. Why can't the Government accept that

proposal? Due to this hike in tariff every body is suffering. The industries, middle class people, poor people are all suffering. Do they want to destroy the interest of the whole State?

శ్రీ పి. అశోకగజపతిరాజు : మేడం స్పీకర్, ఇందులో రెండు భాగాలు వున్నాయి. ఒకటి ఏమంటే, జీరో అవర్‌కు సంబంధించి తమరు 10 వ శాసనసభలో ఒక బులెటిన్ యిచ్చారు. ఇంకా మనకు చాలా బిజినెస్ వుంది. రెండు 304లు వున్నాయి. ఇంకా చాలా సమస్యలు వున్నాయి. జీరో అవర్‌లో సమస్యకు సంబంధించి మెన్షన్ చేయడం ఎవరికీ అభ్యంతరకరం కాదు. జీరో అవర్‌లో మెన్షన్ చేసిన దానికి సమాధానం వస్తుందనుకుంటే పొరబాటని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్ )

రెండవది మనకు 277 రూల్ ఒకటి వుంది. ఆ రూల్‌కు వ్యతిరేకంగా పాయింట్ ఆఫ్ కన్‌ఫ్యూజన్ వచ్చే విధంగా మార్షల్స్ కట్టుకున్నట్లుగా వారు చేతులకు పట్టీలు కట్టుకొని , జండాలు పట్టుకొని ప్రదర్శించడం న్యాయం కాదేమోనని తమ ద్వారా గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ యిస్యూలో బాధ అందరికీ వుంది. ఇంపార్టెన్స్ వుంది కనుకనే ఏడు రోజులు చర్చించడం జరిగింది.

(ఇంటరప్షన్స్ )

ఇది ఏమిటి? అవతలి వారి పైన అభాండాలు వేయడం మంచిది కాదని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.10.00

SRI ASADUDDIN OWAISI: This concerns life and death of the people. How can the people pay their electricity bills when 70% hike has effected?

// INTERRUPTIONS //

The Government has accepted for the House Committee.

// INTERRUPTIONS //

{ at this juncture, Sri Syed Sajjad raised slogans " Power Tariff Suspend Keejiye " }

SRI T.DEVENDER GOUD: Madam Speaker, he is demanding his suspension.
వారు పోదలచుకుంటే వేరే మార్గాలున్నాయి. ఎందుకు హౌజ్‌ను స్టాల్ చేస్తారు? Today, an important 304 is there i.e., on "I.S.I. activities and on Bomb blasts ". I request them to resume their seats, participate in the debate and give suggestions to the Government.

SRI ASADUDDIN OWAISI: The power tariff hike is the most important issue. Let the Government suspend it.

MADAM SPEAKER: Please resume your seats.

// INTERRUPTIONS //

శ్రీ టి.దేవేందర్ గౌడ్: మార్నింగ్ కలుసుకున్నప్పుడు నేను స్పష్టంగా చెప్పాను. అయినా వాళ్లు రేయిజ్ చేశారు, దానికి జవాబు చెప్పాం . నిన్న, మొన్న చర్చ జరిగింది. ఇప్పుడు మళ్లీ తీసుకునివచ్చి ఏ విధంగా అయినా సస్పెండ్ కావాలనే ఉద్దేశ్యంతో ప్రయత్నం చేస్తున్నారు తప్ప వేరేమి లేదు.

SRI Y.RAMAKRISHNUDU: Once again, I would like to clarify the position of the Government.

SRI ASADUDDIN OWAISI: More than ninety Members are on hunger strike. The people are unable to pay their electricity bills.

SRI SYED SAJJAD (Karwan): Poor people are suffering a lot because of tariff hike. Goverment should suspend the hike immediately.

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ పవర్ టారిఫ్ మీద మళ్లీ జీరో అవర్‌లో లేవనెత్తారు. సాధారణంగా జీరో అవర్‌లో ఎవరైనా ఇష్యూని లేవనెత్తినపుడు, మంత్రులు నోట్ చేసుకోవడం, ఆ తరువాత ఏడు రోజుల్లో వారికి కావలసిన రిప్లయ్ పంపడం జరుగుతుంది. అదీ సిస్టమ్ అధ్యక్షా . అలాకాకుండా గౌరవ సభ్యులు తరువాత రాబోయే 304 గాని ,మిగతా బిజినెస్‌ను వాయిదా వేయించాలనే పద్ధతిలో మళ్లీ వెల్ దగ్గరకు రావడం, బిజినెస్‌ను జరగకుండా హౌజ్‌ను స్టాల్ చేయడం మంచిది కాదు. అందుచేత ఇటువంటి పరిస్థితుల్లో గవర్నమెంట్ యొక్క స్టాండ్ ను మరొకసారి రీఇటరేట్ చేయాలనే ఉద్దేశ్యంతో సబ్మిట్ చేస్తున్నాను.

పవర్ టారిఫ్ మీద దాదాపు 7 రోజులపాటు డిస్కషన్ జరిగింది . వేర్వేరు సందర్భాల్లో వేర్వేరు పద్ధతుల్లో యాజిటేషన్‌ను ఈ హౌజ్‌లో చేశారు. వెల్‌లోకి వచ్చారు. అన్నీ జరిగాయి. ప్రభుత్వం తరపున చాల క్యాటగారికల్‌గా రిప్లయ్ కూడ ఇవ్వడం జరిగింది. అదే విధంగా బయట కూడ ప్రెస్ ద్వారా అటు ప్రజలకు, ఇటు ప్రతిపక్షనాయకులకు ఎందుకు పవర్ టారిఫ్‌ను పెంచవలసి వచ్చిందో తెలియచేశాం . ఇక రెగ్యులేటరీ కమీషన్ విషయానికి వస్తే, ఈ శాసనసభలోనే బిల్లును ప్రవేశపెట్టి, చర్చించుకొన్న తరువాతనే పాస్ చేసుకొని, రెగ్యులేటరీ కమీషన్‌ను ఏర్పాటు చేసుకున్నాం . కమీషన్‌కు స్వయం ప్రతిపత్తి ఉండాలని, దాంట్లో గవర్నమెంట్‌యొక్క ఇంటర్‌ఫియరెన్స్ ఉండకూడదని చట్టంలో రూపొందించుకున్నాం . The Regulatory Commission is not representing the Government, it is representing the people.

// INTERRUPTIONS //

SRI ASADUDDIN OWAISI: No, it is not representing the people.

// INTERRUPTIONS //

SRI Y.RAMAKRISHNUDU: The Regulatory Commission is not only a statutory body but it is an empowered body, it is representing people. రేటు నిర్ణయించడంలో ప్రభుత్వం యొక్క ప్రమేయం ఏమీ లేదు. అదే విధంగా రెగ్యులే టరీ కమీషన్ ప్రజలందరితో డిస్కస్ చేసిన తరువాతనే రేటు పెంచడం జరిగింది. ఇందులో గవర్నమెంట్ ఇంటర్‌ఫియర్ అయ్యే అవకాశమే లేదు. ఈ సభ ఆమోదించిన చట్టంతో ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ అయ్యే అవకాశం లేదు . అది ఒకటి . రెండవది, ఈ రాష్ట్ర ం యొక్క ఆర్థిక పరిస్థితిని చూసుకున్నప్పుడు, రిఫామ్స్ తప్పనిసరిగా చేపట్టాలి. లేనట్లయితే భవిష్యత్‌లో మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బ తినే ప్రమాదం ఉంది. ఏ విధమైన డెవలప్‌మెంట్ మనం చేయలేని పరిస్థితి

ఉంటుంది. ఆ రిఫామ్స్‌ల్లో ఒక భాగమే రెగ్యులే టరీ కమీషన్ ఏర్పాటు. ఈనాడు రిఫామ్స్ పేరుతో మన రాష్ట్రంలో 6 వేల కోట్ల రూపాయల ఇన్‌వెస్ట్‌మెంట్‌తో పనులు చేపట్టాం . అటువంటప్పుడు, మాకు రిఫామ్స్ అక్కర్లేదు, రెగ్యులే టరీ కమీషన్ అక్కర్లేదు అనుకొంటే, ఈ 6 వేల కోట్ల రూపాయల ఇన్‌వెస్ట్‌మెంట్ మన రాష్ట్రానికి రాదు. దాని వల్ల నష్టపోయేది మన రాష్ట్రమే అని మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

అంతేకాకుండా, 11వ ఫైనాన్స్ కమీషన్ వల్ల రాష్ట్రానికి 736 కోట్ల రూపాయల రెవెన్యూ డెఫిసిట్ వచ్చింది . మొట్టమొదట చూసినట్లయితే అది 981 కోట్ల రూపాయలుగా రెవిన్యూ డెఫిసిట్‌గా కనిపించింది. దానిని ఏ విధంగా పూడ్చుకోవాలా అని ప్రభుత్వం ఒకవైపు తలమునకలుగా ఉంటే, మరోవైపు ఈ విధంగా టారిఫ్‌ను సస్పెండ్ చేయండి, రెగ్యులేటరీ కమీషన్ చేసిన నిర్ణయాన్ని సస్పెండ్ చేయండి అని చెప్పడం మంచిది కాదు. టెక్నికల్‌గా, లాజికల్‌గా, లాఫుల్‌గా మనకు ఎటువంటి అధికారాలు లేవు. సస్పెండ్ చేయాలంటే ఒకటే మార్గం ప్రభుత్వం 700,800 కోట్ల రూపాయాల సబ్సిడీని భరించాలి . దానిని భరించే స్థితిలో ప్రభుత్వం లేదు. ఇప్పటికే 736 కోట్ల రూపాయల రెవెన్యూ డెఫిసిట్ ఉంది. కాబట్టి ఇవన్నీ చూసినట్లయితే రాష్ట్ర ం భవిష్యత్‌లో ఏ విధమైన అభివృద్ధి జరగదు. తద్వారా రిఫామ్స్ వెనకబడిపోతాయి. దాని వల్ల రాష్ట్ర ం అభివృద్ధి చెందదు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుపడదు . ఏ విధమైనటువంటి సంక్షేమ కార్యక్రమాలు జరగవు. దేశంలో అందరికంటే ముందు రాష్ట్రంలో రిఫామ్స్ తెచ్చి, మనం ముందుకు పోవాలనే ఉద్దేశ్యంతో ప్రయత్నం చేస్తూ ఉంటే, మీరు చేయకండి, ఏమీ చేయకండి, అభివృద్ధి చేయకండి, మీరు కామ్‌గా కూర్చోండి అంటే, కామ్‌గా కూర్చోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఎందుకంటే ఈ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలంటే, కొన్ని బాధాకరమైన నిర్ణయాలు తీసుకోకతప్పదు. ముఖ్యమంత్రిగారు కూడ వారి రిప్లయ్‌లో చాల స్పష్టంగా చెప్పడం జరిగింది . హౌజ్ కమిటీని వేశారు. కమిటీ ఇతర రాష్ట్రాలకు వెళ్ళి స్టడీ చేస్తుంది. వారు రిపోర్టు ఇచ్చిన తరువాత, తిరిగి జనవరిలో రెగ్యులేటరీ కమీషన్ ముందు కమిటీ యొక్క రికమెండేషన్స్ పెట్టడం జరుగుతుంది. అప్పుడు తగినటువంటి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది . కాబట్టి ఈ సభ ద్వారా మరొక్కసారి అటు ప్రజలందరికీ, ఇటు గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను-- మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI ASADUDDIN OWAISI: Let the Government suspend the power tariff hike till the report of House Committee comes out.

// INTERRUPTIONS //

ఉ.10.10

SRI ASADUDDIN OWAISI: What are the terms of reference?

MADAM SPEAKER: Please resume your seat.
మీరు మాట్లాడదలచుకున్నది బడ్జెటులో మాట్లాడండి. అవకాశం ఇస్తాను. ఈరోజు ఇంపార్టెంట్ 304 లున్నాయి.

MADAM SPEAKER: Please resume your seats.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): This is effecting the poor people in all respects and they are suffering a lot.

MADAM SPEAKER: Please resume your seats.

SRI ASADUDDIN OWAISI: It is an important thing. People are crying. It is an additional burden. It is bad.

శ్రీ వై . రామకృష్ణుడు :- అధ్యక్షా, హౌస్ కమిటీ వేసి, దానికి టెరమ్స్ ఆఫ్ రిఫరెన్సు నిర్ణయించేది మీరు. ఎవరూ టెరమ్సు గురించి క్వశ్చన్ చేయాల్సిన అవసరం లేదు. We have categorically said that we have no objection to constitute House Committee. That is clear. దానికి మించి పోవలసిన అవసరం లేదు. హస్ కమిటీ వేయడానికి మీరు డెసిషన్ ఇచ్చారు. టైము ఇవ్వండి, వాళ్లు వెళ్లి చూసి వస్తారు. దాని ప్రకారం మనం రియాక్టు కావచ్చును.

SRI ASADUDDIN OWAISI: This is an important issue. If the House Committee is given four weeks' time to give a report, .......

SRI Y. RAMAKRISHNUDU: I have got a small doubt.
గౌరవ సభ్యులు ' సస్పెండు చేయండి ' అంటున్నారు . ఎవరిని సస్పెండు చేయమంటున్నారు? వీరిని సస్పెండు చేయమంటున్నారా లేక పవర్ టారిఫ్‌ని సస్పెండు చేయమంటున్నారా?

SRI ASADUDDIN OWAISI: Madam Speaker. He is provoking. It is not good. He is a responsible Minister. He is the Legislative Affairs Minister. He is expected to advise the House. We are standing here in the interest of the people.

MADAM SPEAKER: Please resume your seats.

SRI ASADUDDIN OWAISI: Does he want to get us suspended? He is a Legislative Affairs Minister. He is provoking us. What is the result of that?

SRI Y. RAMAKRISHNUDU: I am not provoking. I want clarification from the Member.

SRI ASADUDDIN OWAISI: He wants clarification. What clarification he wants?

MADAM SPEAKER: Please resume your seats.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, you control him.

SRI Y. RAMA KRISHNUDU: Today, very important issues have to be discussed. I appeal to the Members to co-operate in completing the business of the House. We have no bad intention about theMember's agitation. They are entitled to do what they want. But they have to co-operate with the Chair. How long they will continue to agitate? We have already wasted seven days on the same issue. Again they are raising the issue now. It is not good.

డా.ఆర్ . రవీంద్రనాథ్‌రెడ్డి :- అధ్యక్షా, both Congress and the Government are in Catch -22 situation. ఇద్దరూ వెనకకు తగ్గము అంటున్నారు. ఇక్కడ వీరుకూడా సస్పెండు చేయమంటున్నారు. అక్కడ కాంగ్రెసు వారు'' నిరాహారదీక్ష మానుకుని రాము '' అంటున్నారు. సొల్యూషను కావాలంటే ముఖ్యమంత్రి గారు లేని హౌసులో సొల్యూషను వస్తుందని మేమనుకోవడం లేదు. ఇది వారం రోజులనించి జరుగుతూ ఉంది. ముఖ్యమంత్రి గారు లేకుండా ఈ రోజు అడిగితే వారు మంత్రులైనా సరే ఎవరికీ కూడా సరైన రెస్పాన్సిబిలిటీ ఉంటుందని అనుకోను. కనుక, I request the MIM members to raise when the Chief Minister is there. అందుకనే ఎవరూ కూడా సమాధానం చెప్పే అవకాశం ఉండదు. ఇంపార్టెంట్ ఇష్యూలు, 304లు ఉన్నాయి. వాటి మీద మాట్లాడాలనుకుంటున్నాము. I request the MIM Leader and its Members to dis-continue its agitation now.

శ్రీ పి .అశోక గజపతిరాజు :- మేడమ్ స్పీకర్, నాది ఒక సబ్మిషన్. ఏమిటంటే, రెస్పాన్సిబిలిటీ లేక కాదు. రాజ్యాంగంలో ఉంది. We are collectively responsible to the people through this august House. దానిలో ఎవరూ కూడా అనుమానపడే పరిస్థితి ఉండకూడదు. అయితే, ఇక్కడ విచిత్రమైన చిత్రాలు చూస్తున్నాం . ఇది మనకు ...

SRI ASADUDDIN OWAISI: They are at liberty to say whatever they want.

శ్రీ పి . అశోకగజపతిరాజు :- ఎవరు కాదన్నారు? ఇన్ని అభాండాలు వేస్తూ పోయి, అధ్యక్షా, ఏమిటంటే మనమందరం ప్రజాప్రతినిధులం . గౌరవ ప్రజల చేత గౌరవంగా ఎన్నుకోబడ్డాం మనమందరం . వారొక్కరే కాదు. నేను కూడా ఎన్నుకోబడ్డాను. నేను ప్రజాప్రతినిధిని కాను అని ఎవరైనా అంటే అది హాస్యాస్పదం కాదా, అలా మాట్లాడితే న్యాయమా? మన రూల్సు సరిగ్గా ఉన్నాయి. ఎప్పుడో రచించబడినాయి. ఈ హౌసు చట్టాలున్నాయి. ఆ చట్టాల ప్రకారం ఎవరికి అధికారం ఉందో శాసనసభ్యులకు తెలియదా? ఓ.కె. ఇబ్బందులున్నాయి. చెప్పడంలో తప్పు లేదు. అయితే ఇక ఈ హౌస్ ఏమీ చేయకూడదు, మేము చెప్పిందే జరగాలంటే ఇది ప్రజాస్వామ్యమా, న్యాయమా అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

MADAM SPEAKER: Please resume your seats. మీ మీ స్థానాలలో దయచేసి కూర్చోండి .

SRI ASADUDDIN OWAISI: You should protect us. Just because he is a Minister, he is being given mike.

SRI Y. RAMA KRISHNUDU: I am on Point of Order. Since their Members continue to stand in the well, their leader should not be allowed to speak till their members resumed their seats. వారి మెంబర్సును కూర్చోమనండి. అప్పుడు వారికి సమయం ఇస్తే మాకు అభ్యంతరం లేదు.

SRI ASADUDDIN OWAISI: It is an important issue. The Government cannot run away. Even if the Chief Minister is not there, his Ministers are collectively responsible to the House.

ఉ. 10 .20

SRI Y. RAMA KRISHNUDU: I have categorically explained the position of the Government the other day. I have repeated once again. It came in the papers also. I request them to resume their seats and participate in the proceedings. Sri Owaisi can be permitted to speak provided his members resumed their seats.

మేడమ్ స్పీకర్ : దయచేసి కూర్చోండి . మీరు వెళ్లి మీ సీట్లలో కూర్చోండి . సభ ఆర్డరులో ఉండాలి కదా , ప్లీజ్ వెళ్లి కూర్చోండి .

SRI Y. RAMA KRISHNUDU: I request Sri Owaisi to ask his members to go to their seats. Then he can speak whatever he wants.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the issue concerns the people of Andhra Pradesh. It is a matter of life and death. 95 members went on hunger strike. Government is shifting its responsibility on BJP. Is it serious or not? Let them suspend the tariff hike.

MADAM SPEAKER: Please resume your seats.

(At this juncture, the Members of MIM resumed their seats.)

SRI ASADUDDIN OWAISI: Our Party Members have raised the issue regarding the power tariff hike. After that, we are protesting. You have allowed the Legislative Affairs Minister to speak. My contention is that if my members were given the opportunity to speak, they would have spoken with responsibility. If the Legislative Affairs Minister himself provokes the Members, what will be the end result. Minister for Revenue says that he does not understand the issue raised here. This is the way the Minister answers. You kindly control them. If they provoke, you have to fine them. We have raised the important issue. The Government is not feeling the responsibility. It concerns the life and death of the people of Andhra Pradesh. 95 members are on hunger strike. As a protest,our Party is staging a walk-out.

(Then the Members belonging to MIM staged a walk out .)

శ్రీ ఆర్ పి . భాంజదేవ్ : అధ్యక్షా, తమద్వారా వైద్యశాఖ మంత్రిగారిని కోరేది ఏమిటంటే, నా నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాల నుండి ప్రభుత్వ హాస్పిటల్లో 2 డాక్టర్ల పోస్టులు ఖాళీగా వున్నాయి . అక్కడ ఎక్కువగా గిరిజన గ్రామాలయినందున, మలేరియా, అతిసారం, విషజ్వరాలు వస్తున్నాయి . ఎన్నిసార్లు చెప్పినా ఆ పోస్టులు భర్తీ చేయడంలేదు . దానిపై వైద్యశాఖ మంత్రిగారు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను . 1995 సంవత్సరంలో సాలూరు గవర్నమెంట్ హాస్పిటల్‌కు ఎక్స్‌రే ప్లాంటు వచ్చినప్పటికీ, అది నాణ్యమయినది కానందున తీసుకోవద్దని ఆదేశాలు వచ్చినందున దానిని అధికారులు రిటరన్ చేశారు . ఇంతవరకు కొత్తప్లాంటు రాలేదు అని వెనుకబడిన ప్రాంతంలోని హాస్పిటల్ అయినందున ఆ ప్లాంటును వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాను .

వి. వేణుగోపాల రెడ్డి(కావలి) : అధ్యక్షా, మీద్వారా ఈ ప్రశ్న కమర్షియల్ ట్యాక్స్ మంత్రిగారిని అడుగుతున్నాను . మంత్రిగారు సభలో లేరు . 1999 సంవత్సరంలో సవరించిన ఎసెన్షియల్ కమొడిటీస్ యాక్ట్‌కు సంబంధించి గత వారంరోజులుగా అనేక వాణిజ్యసంస్థలు ఆందోళన కార్యక్రమం చేపట్టాయి . నెల్లూరు జిల్లాలోని అనేక పట్టణాలలో నెల్లూరు, కావలి, ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాలెం లలో గత వారంరోజులుగా బంద్ పాటిస్తున్నారు . ఈ యాక్ట్‌ను సవరించకపోతే వారికి భద్రత లేదని వారు ఈవిధంగా చేస్తున్నారు . వర్తకులు ట్యాక్స్ రూపంగా అనేక కోట్ల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించుతున్నారు . తద్వారా మనకు చాలా ఆదాయం వస్తున్నది ఇందులో వున్న చిన్న చిన్న లోపాల కారణంగా విజిలెన్స్

అక్రముదాడులకు గు రయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన చేస్తున్నారు . 1995 లో మొదట ఈ యాక్ట్‌ను సవరించారు మరల 1997 లో సవరించి వాణిజ్య సంస్థలు అభ్యంతరం చెప్పడంతో విరమించి, మరల 1999 సంవత్సరంలో తిరిగి సవరించిన చట్టంలో ఈ అంశాలను చేర్చడం వలన వారు ఆందోళన చేస్తున్నారు . చిన్న చిన్న వ్యాపారస్థులకు ఈ ఇ సి యాక్ట్ చాలా సమస్యగా వుంది . ఈ సవరించిన యాక్ట్ ప్రకారం చిన్న వ్యత్యాసం వచ్చినా కూడా వారు రు 25 వేల జరిమానా కట్టవలసి ఉంటుంది . వారి నెలసరి ఆదాయమే ఆ విధంగా లేనపుడు వారు ఏ విధంగా కట్టగలుగుతారు ? మరల రెండవసారి తప్పుచేస్తే రు 50 వేల నుండి ఒకలక్ష వరకు జరిమానాతో పాటు రెండుమూడు నెలలు జైలుశిక్ష వేసే అవకాశం కూడా వుంది . ఈ బిల్లును వెంటనే తిరిగి సవరించుతారా ? వారు చేస్తున్న ఆందోళన వలన గత వారంరోజులుగా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు . ప్రస్తుతం పెండ్లిండ్ల సీజను . అందువలన చిన్న చిన్న వ్యాపారస్థులను ఈ యాక్ట్‌నుండి మినహాయించడం వలన విజిలెన్స్ దాడులను కూడా కంట్రోల్ చేయడానికి అవకాశం ఉంటుంది . చిన్ని చిన్న కేసులలో నాన్ బెయిలబుల్ వారంటు లేకుండా చేసే అవకాశం ఇందులో ఉందా ? అని మంత్రిగారిని తమద్వారా అడుగుతున్నాను . ఇ . సి , 1999 యాక్ట్‌ను సవరించడానికి అవకాశం ఉందా ? వాణిజ్య ప్రతినిధులను పిలిచి వారి న్యాయమయిన కోర్కెలను తీర్చడానికి చర్యలు చేపడతారా ? వారు చేస్తున్న ఆందోళన కార్యక్రమ విరమింపజేయడానికి ప్రభుత్వం ఏదయినా కాక్యక్రమం చేపట్టి ప్రజల కష్టాలు తీర్చడానికి ప్రయత్నం చేస్తారా అని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

డా . ఎన్ జనార్థన రెడ్డి : గౌరవసభ్యులు చెప్పిది నోట్ చేసుకొన్నాను . తప్పకుండా సంబంధిత మంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది .

MADAM SPEAKER: All the papers are deemed to have been laid on the Table.

## సభాసమక్షంలో ఉంచినపత్రము

A copy of the 23rd Annual Report of Andhra Pradesh Fisheries Corporation Limited for the year 1997-98, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956 along with reasons for delay.

ఉ.10.30

## 304వ నియమము క్రింద ప్రస్థావించబడిన అంశములు

### 1. రాష్ట్రంలో 'మాడా' పథకాల అమలు గురించి

శ్రీ జి .జైపాల్ యాదవ్ (కల్వకుర్తి): అధ్యక్షా, మన రాష్ట్రంలో 1979 నుంచి ఇప్పటివరకు ఎస్.టి.లకు సంబంధించి 'మాడా' స్కీమ్ క్రింద అనేక పాకెట్లు ఈ రాష్ట్రంలో వున్నాయి. ఈ ప్రాజక్ట్ పరిధిలో లంబాడీలు, సుగాలీలు, సవరాలు, ఎరుకల వంటి అనేక గిరిజన వర్గాలకు ప్రయోజనం కలుగుతుంది. ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ప్రయోజనం పొందాయి. పథకాలు అమలు చేసే విధానం, నిధుల వినియోగం ఏ విధంగా జరుగుతోంది అనేవాటికి సంబంధించి 'మాడా' ప్రాజక్ట్‌పైన కొన్ని పత్రికలలో సీరియల్స్ రావడం కూడా జరిగింది. వాటిపైన ప్రభుత్వం ఏ విధంగా స్పందించింది? ఆ అధికారులపైన ఏ విధంగా చర్య తీసుకోవడం జరిగింది? ఉదాహరణకు మహబూబ్‌నగర్ జిల్లా లో మందనూరు 'మాడా' ప్రాజక్ట్ ఆఫీసుపైన, అధికారులపైన సీరియల్‌గా పత్రికలలో రావడం జరిగింది. ఆ విషయాలకు సంబంధించి మంత్రిగారు సమాధానం చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. రాములు(అచ్చంపేట్) ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో వున్న దాదాపు 50.00 లక్షల మంది గిరిజనుల సర్వతో ముఖాభివృద్ధికై ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది. అందులో ఈ 'మాడిఫైడ్ ఏరియా డవలప్‌మెంట్ ఏజన్సీ' (మాడా) అనేటటువంటిది ఒక పథకం . ఈ పథకం ద్వారా మారుమూల గ్రామాలలోని గిరిజనులు, చెంచులు వంటి అనేక గిరిజన వర్గాలవారిని ప్రధానమైన జీవన స్రవంతిలోకి తీసుకురావాలని ప్రభుత్వం ఉద్దేశించింది. దురదృష్టం ఏమిటంటే, స్వాతంత్ర్య ఫలితాలు సక్రమంగా అందరికీ అందక ప్రభుత్వ లక్ష్యాలు నీరుగారి, పథకాలను అమలు చేసే అధికారులలో చిత్తశుద్ధి లోపించి ఈనాడు గిరిజనులయొక్క బ్రతుకులు వెలుగు చూడక ఇంకా ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విషయం మీకు తెలియంది కాదు. ఈనాడు, ప్రభుత్వం యొక్క పథకాల ఉద్దేశ్యాలు, ప్రభుత్వ విధానాలు అన్నిటినీ కూడా పూర్తిగా మంత్రిగారు ఇవ్వడం జరిగింది. కాని ఇక్కడ వున్న రిపోర్టులో పేర్కొన్నదానికి, క్రింది స్థాయిలో అమలు జరుగుతున్నదానికి చాలా వ్యత్యాసం వుంది . దీనిని సరిదిద్దవలసిన బాధ్యత ప్రభుత్వంపైన, సంబంధిత అధికారులపైన వుంది.

ఎందుకంటే, గిరిజనాభివృద్ధికి ఈ 'మాడా' ద్వారా 41 పాకెట్లను ప్రవేశపెట్టడం జరిగింది. గిరిజనులను ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా , వైద్య పరంగా అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలను మనం అమలు పరుస్తున్నాము. అయితే ఈ గిరిజన గ్రామాలు జిల్లా కేంద్రానికి చాలా దూరంగా వుండి, మారు మూల ప్రాంతాలలో వుండి అభివృద్ధికి నోచుకోకుండా అధికారుల యొక్క తనిఖీ లేకుండా మంజూరు చేయబడిన పథకాలు సక్రమంగా అమలు జరగకుండా వున్నాయంటే, దీంట్లో వాస్తవంగా పర్యవేక్షణా లోపం కూడా వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అంతేకాక ఈ పథకాలు ఏవైతే మంజూరు చేస్తున్నామో, అవి లబ్దిదారులకు చేరకుండా, వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, మధ్య దళారీలు ఈ పథకాల ఫలితాలను దోపిడి చేసి, వారే అనుభవిస్తున్నారు. నిజమైన లబ్దిదారులకు మాత్రం అవి చేరడం లేదు. కాబట్టి ప్రభుత్వం దీనిని కూడా పరిగణనలోకి తీసుకుని భవిష్యత్తులో కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరిపించి నిజమైన లబ్దిదారులకు ఈ పథకాలు చేరే విధంగా ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని మనవి చేస్తున్నాను.

ఈ పథకం ద్వారా బర్రెలు, ఇంజన్లు, మోటారు ఇంజన్లు, బావులు వస్తా యని చెప్పి, మధ్య దళారీలు లబ్దిదారుల యొక్క అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, వారి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారు. దానిపైన ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని, దీనిని నివారించవలసిన అవసరం వుంది. అదేవిధంగా ఈ పథకాల క్రింద కొంతమంది లబ్దిదారులకు ట్రాక్టర్లు, జీపులు ఇస్తున్నారు, ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ విధంగా చదువుకోని గిరిజనులకు జీవనోపాధి కల్పించిన తరువాత కొంతమంది ఆర్.టి.ఎ. అధికారులు, ఆర్.టి.సి. అధికారులు, ఆర్.టి.సి.కు ఈ జీపుల ద్వారా నష్టం జరుగుతోందని చెప్పి పెనాల్టీ వేస్తున్నారు. యువకులను వేధిస్తున్నారు. అందుచేత ప్రభుత్వం వీరికి ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలి.

అంతేకాకుండా ప్రభుత్వం గిరిజనులకు బోర్లు, బోరు బావులు ఇవ్వడం జరుగుతోంది. ఆ ఇచ్చిన బోరుబావులకు కాని, ఓపెన్ వెల్స్‌కు కాని ఈనాటి వరకు కరెంట్ కనెక్షన్ ఇవ్వలేదు. ఎన్నో వేల రూపాయలు ఖర్చుపెట్టి వెల్స్ త్రవ్వించిన తరువాత అవి నిరుపయోగంగా వున్న సందర్భాలు చాలా వున్నాయి. వారికి కావలసిన కరెంటు సౌకర్యం కల్పించాలి. గిరిజన శాఖ ద్వారా విద్యుత్ శాఖకు అవసరమైన నిధులను ఇచ్చినట్లయితే బావులకు కరెంటు సౌకర్యం కల్పించడానికి అవకాశం వుంటుంది. 'మాడా' పథకం ద్వారా మంజూరై, నీటి సౌకర్యం కోసం త్రవ్వబడిన బావులు, బోరు బావులకు కరెంటు

సౌకర్యం కల్పిస్తేనే వారు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం వుంటుంది. కాబట్టి కరెంటు సరఫరా కోసం ప్రత్యేకమైన నిధులను మంజూరు చేయాలని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా చాలా గ్రామాలలో రోడ్డు సౌకర్యం లేదు. ఒక గ్రామానికీ, తండాకీ రోడ్డు సౌకర్యం లేదు. ఆధునిక ప్రపంచంలో అటువంటి వారిని ఇంకా ముందుకు తీసుకువెళ్లి అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతున్న తరుణంలో, గ్రామాలను, తండాలను ప్రభుత్వం గుర్తించి, తక్షణమే రోడ్డు సౌకర్యం కల్పించవలసిన అవసరం వుంది. అదేవిధంగా లోన్స్ మంజూరు చేస్తున్నారు 'మాడా' ద్వారా. ఆ రుణాలను మంజూరు చేసేటపుడు మహిళలను కూడా గుర్తించవలసిన అవసరం వుంది . అంతే కాకుండా పైరవీకారులకో, రికమండేషన్స్ తెచ్చుకున్న వారికో తలొగ్గి రుణాలను మంజూరు చేయకుండా, అరుహులైన వారిని గుర్తించి ఆ పథకాన్ని వారికి వర్తింపజేసినట్లయితే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుంది. పథకాల అమలును గురించి మనం పేపర్లలో చూస్తున్నాం .రాష్ట్ర వ్యాప్తంగా మాడా కార్యాలయాలలో వున్న అవినీతివల్ల ఫలితాలు నిజమైన లబ్దిదారులకు అందడంలేదు. ఎన్నో సమస్యలున్నాయి. ఇది సామాజిక సమస్య. ఈనాడు ప్రభుత్వం బడుగువర్గాల వారిని, గిరిజనులను అభివృద్ధి చేయాలని ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ, అమలులో సరియైన చిత్తశుద్ధి లేక, ఆ ఫలితాలు వారికి చేరేటపుడు అనేక సమస్యలు వస్తున్నాయి.

ఉ.10.40

ఈ గిరిజనులు వాస్తవంగా కొండలలో, కోనలలో, అటవీ ప్రాంతాల్లో ఉంటున్నారు. ఆ గ్రామాలన్నింటిని అన్ని విధాలా అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. గిరిజన సంక్షేమ శాఖ మీద కూడా వీరి అభివృద్ధి ఆధారపడి ఉంది. అక్కడ పనిచేసే అధికారులు, ప్రజాప్రతినిధులు సక్రమంగా పని చేసి నిజమయిన గిరిజనులకు ప్రభుత్వ సహాయాన్ని అందచేస్తూ,వారిని ఆర్థికంగా అన్ని విధాలా అభివృద్ధి చేయాలి. ఈనాడు ఈ 'మాడా'ద్వారా లబ్దిదారులకు న్యాయం చేకూరాలని, ఆ విధంగా ప్రభుత్వం చర్యలు గైకొనాలని తమ ద్వారా గౌరవ గిరిజన సంక్షేమ శాఖామాత్యులను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎస్. హైమవతిదేవి (శృంగవరపుకోట): ఈనాడు ఈ 'మాడా' ప్యాకేజ్ క్రింద గిరిజనులకు ఉపాధి కల్పిస్తూ ఉన్నారు. అందులో11 జిల్లాలలోముఖ్యమయిన మేజర్ గిరిజన వర్గాలయిన సవరాలు, సుగాలీలు, లంబాడీలు మొదలగువారికి ఇందులో భాగం కల్పిస్తున్నారు. వీరి ఎంపిక విధానం ఏ విధంగా జరుగుతుంది? ఈ విషయాన్ని గౌరవ మంత్రిగారు తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. విజయనగరం జిల్లాలో చూసినట్లయితే, ఇంచుమించు 70-75 శాతం గిరిజనులు ఉన్న గ్రామాలలో కూడా నాన్ సబ్‌ప్లాన్ ఏరియాగా ఉంటున్నాయి. వాటిని ఈ ఐ.టి.డి.ఏలో కలపడం లేదు. దాని వల్ల గిరిజనులు నష్టపోతున్నారు. అదే విధంగా ఈ పథకం క్రింద హార్టీ, అగ్రికల్చర్ , పశు సంవర్ధన, పట్టు పురుగుల పరిశ్రమ మొదలగు వాటికి లోన్లు అందచెయడం జరుగుతుంది. అవన్నీ కూడా సక్రమంగా అందడం లేదు. దీనికి ముఖ్య కారణం ఐ.టి.డి.ఏలో స్టాఫ్ కొరత ఎక్కువగా ఉండడమే. అందుకుగాను సక్రమంగా సభ్యులను ఎంపిక చేయలేకపోతున్నారు. ఈ ఎంపిక మొదలయిన విషయాల్లో కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్ర ప్రభుత్వం తరపున అడిషనల్‌గా రావడానికి ఏమయినా ప్రతిపాదనలు పంపుతున్నారా? జిల్లాలవారీగా ఏ జిల్లాకు ఎన్ని కే టాయింపులు, ఎంత లాభం చేకూరుతుందో చెప్పమనండి. 1999-2000 సంవత్సరానికి సంబంధించి ఎన్ని కేటాయింపులు జరుపుతారు, ఆ వ్యక్తులను ఏ పద్ధతిలో సెలెక్ట్ చేసుకుంటామో ఆ వివరాలను మంత్రిగారు తెలియచేస్తారని కోరుతున్నాను.

ఈ గిరిజన ప్రాంతాల్లో ముఖ్యంగా రోడ్లు, కరెంటు మొదలయిన కనీస సౌకర్యాలు ఇప్పటికీ లేవు. అటువంటి గ్రామాలన్నింటిని గుర్తించి త్వరితగతిన అభివృద్ధి చేసి, ఆ గ్రామాల నుండి ఈగిరిజన కుటుంబాలను ఎంపిక చేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియచేస్తున్నాను. వ్యవసాయం, చిన్నతరహా సాగునీరు, పశు సంవర్ధన, ఉద్యానవన కృషి,

పట్టుపురుగుల పరిశ్రమ, మత్స్య పరిశ్రమ  మొదలగువాటి క్రింద కుటుంబ ప్రాధాన్యతగల కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని అంటున్నారు.  కానీ కొన్ని గ్రామీణ ప్రాంతాలలో  ఇటువంటి కార్యక్రమాలకు అనుకూలమయిన వాతావరణం లేదు.  అటువంటి చోట్ల ఏ పరిశ్రమ అభివృద్ధి చెందడానికి అవకాశం ఉన్నదో అటువంటి పరిశ్రమలకే అవకాశం ఇవ్వాలి.  లేనివాటికి సంబంధించి తగిన సదుపాయాలను కల్పించి అవకాశాలు పెంపొందింపచేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇంతకుముందు చెప్పినట్లుగా గిరిజనులు ఎక్కువశాతం ఉన్న ప్రాంతాలను ఐ.టి.డి.ఏలో చేర్చుకోవాలి విజయనగరం, విశాఖపట్టణంలో ఎక్కువ  గ్రామాలు ఈ విధంగా ఉన్నాయి.  వాటన్నింటిని ఐ.టి.డి.ఏలో కలిపేవిధంగా కేంద్రానికి సిఫారసు చేయాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.  అంతేకాకుండా ఈ 'మాడా' క్రింద ఎంపిక విధానం సక్రమంగా జరిగే విధంగా చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. నగేష్  (బోద్):  అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో ఉన్న గిరిజనుల కోసం ఈ 'మాడా' పథకాలు అమలు జరుగుతున్నాయి.  రాష్ట్రంలో 41 మాడా ప్రాజెక్టులు పని చేస్తున్నాయి.  ఇక్కడ మాడా ప్రాజెక్టులే కాకుండా ఏజెన్సీ ఏరియాల్లో ఐ.టి.డి.ఏల ద్వారా, ఇతర శాఖల ద్వారా రాష్ట్రంలో  ఉన్న గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి ప్రభుత్వపరంగా ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయి.  దాదాపు రాష్ట్రంలో 42 లక్షల మంది గిరిజనులు ఉన్నారు.  33తెగలుగా ఉన్న ఈ గిరిజనుల కొరకు షెడ్యూల్డ్ ఏరియా ప్రాంతాల్లో ఐ.టి.డి.ఏల ద్వారా ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.  నాన్ షెడ్యూల్డ్ ఏరియాలు కూడా ఉన్నాయి.   వాటిలో కొన్నింటిని ట్రైబల్ సబ్ ప్లాన్‌లో ఇప్పుడు ప్రభుత్వం గుర్తిస్తోంది.  సుగాలి, లంబాడా, ఎరుకల మొదలగు వారి కోసం ప్రత్యేకమయిన  ఈ మాడా ప్రాజెక్ట్‌ని ఏర్పాటుచేసుకోవడం జరిగింది.  అయితే జిల్లా కేంద్రాలకుగానీ లేక ముఖ్య పట్టణాలకు గిరిజనులు ముఖ్యంగా దూర  ప్రాంతాలలో, అటవీ ప్రాంతాలలో ఉండడంవల్ల పరిపాలనా పరంగా చూసినట్లయితే అధికారుల పర్యవేక్షణ సరయిన పద్ధతిలోలేక లబ్దిదారుల ఎంపిక విధానాల్లో కొంతవరకూ లోపాలు జరుగుతున్నాయి.  ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఉన్న గిరిజనుల అభివృద్ధికిగాను ప్రత్యేకంగా విద్యా, వ్యవసాయ రంగాల్లో వీరిని ముందుకు తీసుకురావాలనే దృక్పథంతో ఈ తెలుగుదేశ ప్రభుత్వం ఎక్కువ నిధులను కేటాయించిందని ఈసందర్భంగా తెలియచేస్తున్నాను.

ఉ. 10.50

ఎందుకంటే 1982 వరకు రాష్ట్రములో చాలా తకువ స్థాయిలో పాఠశాలలు ఉన్న పరిస్థితి ఉండేది.   గిరిజన ప్రాంతాలలో ఎక్కడా పాఠశాలలు లేవు.  1983లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిమ్మట అన్ని గ్రామాలలో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యముతో  దాదాపు రెండు వేల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది.   గత సంవత్సరం వెయ్యి ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది.   ఆశ్రమ మరియు రెసిడెన్షియల్  పాఠశాలలను చూస్తే అవన్నీ కూడా తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలోనే  ఈ రాష్ట్రములో ఏర్పాటు చేయడం జరిగిందని  తెలియజేస్తున్నాను.   పేరంట్స్ కమిటీ తదితర కార్యక్రమాలను చేపట్టి విద్యార్థులను చేర్పించడం జరుగుతోంది.   గ్రామీణ ప్రాంతాలలో  ఉన్న కాంట్రాక్ట్ వ్యవస్థ ని రూపుమాపడానికి అక్కడ ఉన్న **వి.టి.డి.ఏస్.** కి అధికారాలు ఇచ్చి  అక్కడ గిరిజనుల ద్వారానే కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వం కార్యక్రమాలు  చేయడం జరిగింది.

**' మాడా '** విషయానికి వస్తే, వ్యవసాయం, హార్టికల్చర్, పశుసంవర్ధక తదితరాలు ఐ.ఎస్.బి. సెక్టారులో  కొన్ని కార్యక్రమాలు చేయడం జరిగింది.   చిన్నతరహా పరిశ్రమల విషయంలో, పట్టుపరిశ్రమ, పసు సంవర్ధన  తదితరాలు ఈ మాడా ప్యాకెట్‌లో లేవు. వాటిని దీని ద్వారా  చేయడం జరిగింది.   ఏజన్సీ ప్రాంతాలు, సబ్ ప్లాన్ ప్రాంతాలు ఏవైతే ఉన్నాయో అవే కాకుండా  ఇంకా చాలా ప్రాంతాలు గిరిజనులతో  కూడుకొన్నవి ఉన్నాయి.  వీటిలొ  కొన్ని శాఖల వారి పర్యవేక్షణ లేకుండా చాలామంది  గిరిజనులు ఏ కార్యక్రమాల క్రింద రాకుండా పోతున్నారు.  దీని వల్ల వారు లబ్ది పొందడం లేదు.   అందుకని అక్కడ

" మాడా " ప్యాకెట్స్ ఏర్పాటు చేయడంతోబాటు ప్రభుత్వ పరంగా కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మాడా ప్యాకెట్స్ ఎంపిక చేసే విధానం మనకు తెలుసు. 50 శాతం కంటే పైన ఉన్న గిరిజన గ్రామాలను ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వము కేంద్రప్రభుత్వానికి పంపించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రములో ఇంకా ఎన్నో ప్యాకెట్స్‌ని ఎంపిక చేసి, కేంద్రానికి పంపించారో వాటిని ఎప్పటిలోపు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారో దయచేసి ప్రభుత్వం తెలియజేయాలని కోరుతున్నాను. ఈ ప్రాంతాలలో వ్యవసాయం, హార్టీకల్చర్ తదితర కార్యక్రమాలే కాకుండా రోడ్లు, వైద్యం, విద్య తదితర కార్యక్రమాలు చేపడితే అక్కడ ఉన్న గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉందని తెలియజేస్తున్నాను. ఏజన్సీ ప్రాంతములో ఉన్న పరిస్థితులను మాడా ప్రాంతములో ఉన్న పరిస్థితులను గమనించాల్సిన అవసరం ఉంది. ఏజన్సీ ప్రాంతములో ఉన్న సంస్థ ద్వారా అక్కడ ఉన్న అధికారుల వల్ల గిరిజనులకు కొంత లాభం జరుగుతోంది. ఇంతకు ముందు మనవి చేసినట్లు కొన్ని ప్రాంతాలలో పర్యవేక్షణ లబ్దిదారుల ఎంపిక చూసినట్లయితే గిరిజనులు ఇంకా ఎక్కువ గా లబ్ది పొందడానికి ఆస్కారం ఉంది. వ్యవసాయ రంగంలో 1995-96 వ సంవత్సరంలో రాష్ట్రములో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో **'ఐఫాడ్'** ప్రోగ్రాం క్రింద కొన్ని కార్యక్రమాలు చేయడం జరిగింది. దాదాపుగా 1016 గ్రామాలు, 5 జిల్లాలలో ఆ కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. 76 వేల కుటుంబాలను ఆ కార్యక్రమం క్రింద తీసుకోవడం జరిగింది. వ్యవసాయం,చిన్నతరహానీటి పారుదల కార్యక్రమాలను తీసుకపడం జరుగుతోంది. అంతే కాకుండా **ఐఫాడ్** లో విద్య, ఆరోగ్యం కార్యక్రమాలను దాదాపు 29 కోట్లరూపాయలతో ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. దీంట్లో స్కూల్ కాంప్లెక్స్‌ల నిర్మాణం కానీ, ఉపాధ్యాయులకు పునశ్చరణ తరగతుల ఏర్పాటు చేసుకోవడం విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ ఎక్కువగా చేసుకోవడానికి ఈ కార్యక్రమాలు ఉపయోగపడుతున్నాయి. హెల్త్ పరంగా, గ్రామీణ ప్రాంతాలలోని గిరిజనులను ఆదుకోడానికి , రకరకాల రోగాలతో బాధ పడుతున్న వారిని రక్షించడానికి వైద్య పరమైన కార్యక్రమాలు చేయడానకి **'ట్రైబల్ హెల్త్ పాలసీ '** ని ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ ప్రత్యేకంగా **కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్** ని ఏర్పాటు చేయడం, పి.ఎ‌సి. లలో మందులు ఇవ్వడం, అక్కడ ఇద్దరేసి డాక్టర్లను నియమించడం, ఫీల్డ్ స్టాఫ్ ని కూడా గిరిజనుల తోనే భర్తీ చేయడం లాంటివి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నది. ఇంకా అనేక కార్యక్రమాలు వైద్య,విద్యా పరంగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తున్నాను. విద్యా, వైద్య తదితర రంగాలు మెరుగుపర్చడానికి రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థ అభివృద్ధి చేసినట్లయితే ఇంకా కొన్ని కార్యక్రమాలు చేయడానికి ఆస్కారం ఉంటుంది. రాష్ట్రములో **'నాబార్డ్ ' 'వరల్డ్ బ్యాంక్ ' అసిస్టెన్స్** తదితరాలు వస్తున్నాయి. గిరిజన ప్రాంతాలలో పంచాయితీ రోడ్లు గానీ, ఆర్. అండ్ బి. రోడ్లు కానీ లేకపోవడం వల్ల గిరిజనులను అభివృద్ధి చేయడానికి చేస్తున్న కార్యక్రమాలు త్వరగా జరగడం లేదు. ప్రభుత్వం వేరే కార్యక్రమం ద్వారా నైనా పనులు చేపట్టి రోడ్ల వ్యవస్థని అభివృద్ధి పరచడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. గతంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ' **చైతన్యం '** అనే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. దీని ద్వారా వ్యక్తిగతమైన కార్యక్రమాలు చేసుకోవడం, కమ్యునికేషన్, రవాణా వ్యవస్థని మెరుగుపర్చడానికి కార్యక్రమాలు చేయడం జరిగింది. దీనిని సత్వరమే ప్రారంభించాలని కోరుతున్నాను. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నదని తెలియజేస్తున్నాను. ఈ 'మాడా' ఏరియాల్లో అభివృద్ధికి దూరముగా ఉన్న గిరిజనులకు సక్రమమైన పద్ధతిలో అభివృద్ధి చేకూరాలంటే, ఆ ప్రాంతములో సక్రమమైన విధులు నిర్వహించే అధికారులను, సిబ్బందిని ఎక్కువగా పెంచినట్లయితే వారికి లబ్ది చేకూరుతుం దని తెలియజేస్తునాను. ఇంకా మాడా ప్యాకెట్స్ ఏర్పాటు చేసుకోవడం కోసం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. మాడా ప్యాకెట్ లో లబ్దిదారులకు చిన్న చిన్న స్కీమ్స్ ఉన్నాయి. వీటిని కూడా మనము పెంచాల్సిన అవసరం ఉంది. ఐ.ఎస్.బి. సెక్టర్‌లో 10 వేలకి ఒక యూనిట్‌గా పరిగణించబడుతోంది. దీంట్లో 7వేలు మాత్రమే వాటికి అవుతోంది. యూనిట్ కాస్ట్ పెంచితే లబ్దిదారు తన కుటుంబాన్ని పోషించుకోడానికి ఆస్కారం ఉంటుంది. 42 మాడా ప్యాకెట్‌లో జరుగుతున్న వ్యవసాయం, చిన్న తరహా పట్టు పరిశ్రమ తదితర లబ్దిదారులలో దాదాపుగా 74 వేల మంది ఉన్నారు. ప్రభుత్వం వీరిని ఆదుకోవాల్సి ఉంటుందని తెలియజేస్తున్నాను. మాడా ప్యాకెట్‌లో కూడా ఒక్కొ సంవత్సరానికి ఒక్కో క్లస్టర్ విలేజస్ క్రింద కొన్ని మాత్రమే సెలక్ట్ చేసుకొవడం జరుగుతోంది. దీని వల్ల కొన్ని వేరే గ్రామాలు మిగిలిపోతున్నాయి. ఎక్కువ మొత్తంలో ఎక్కువ గ్రామాలను తీసుకోడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఒక్కో ప్యాకెట్‌లో 30 నుంచి 40 గ్రామాలు ఉంటే

దీంట్లో 5 నుండి 10 వేల వరకే గ్రామాలు తీసుకోవడం జరుగుతోంది. అన్ని గ్రామాలు కవరయ్యేట్లు చేసినట్లయితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఉ. 11.00

ఈరోజు లబ్ధిదారులకు ఎన్.ఎస్.బి సెక్టార్స్‌లో జీపులను ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ పరంగా వీటిని ఇచ్చినప్పటికీ లబ్ధిదారులు కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవలసివస్తోంది. సరియైన పద్ధతిలో సక్రమంగా వారు పేమెంట్ చేసే పరిస్థితిలో లేరు కనుక ఆయా శాఖలవారే ముందుగా లబ్ధిదారుల పేరిట కొంత పేమెంట్ చేసే విధంగా ఏర్పాటు చేసినట్లయితే, ఆ డిపార్టుమెంటు వారు చేసిన పేమెంటును రీ-పే చేయడానికి లబ్ధిదారులకు ఆస్కారం వుంటుంది. కనుక ఆ విధమైన చర్యలను ప్రభుత్వం చేపట్టవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

అలాగే ఉద్యానవనాలలో బోర్‌వెల్స్ వేయవలసిందిగా కోరుతున్నాను. అంతేగాకుండా ఈ రోజుల్లో ఏజన్సీ ఏరియాలలో , గిరిజనేతరులు చాలా మంది వున్న ప్రాంతాలలో ఎన్ని చట్టాలు గిరిజనుల కోసం చేసినా, వారు దోపిడీకి గురి అవుతూనే వున్నారు. కనుక ఆయా ప్రాంతాలలో గిరిజనులను దోపిడీల నుండి కాపాడేందుకు తగు చర్యలు చేపట్టవలసి వుందని తమ ద్వారా మనవి చేస్తూ, నాకీ అవకాశాం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎం. మణికుమారిః- అధ్యక్షా, గౌరవనీయ శాసన సభ్యులు, పెద్దలు' మాడా ' పథకాలను గూర్చి వివరించవలసిందిగా కోరారు. వ్యవసాయం, పళ్లతోటల పెంపకం, పట్టుపరిశ్రమ, చిన్ననీటి పారుదల పథకాలు ' మాడా'లో వస్తాయి. ఎన్.ఎఫ్.డి.సిలో వీటిని చేపట్టడం జరుగుతోంది. ఐ.టి.డి.ఏ.లో ఏ విధమైన కార్యక్రమాలు చేస్తున్నామో అవి 'మాడా ' ప్యాకెట్స్‌కూ వర్తిస్తాయి. మన్ననూర్' మాడా 'ప్యాకెట్ పి.ఓ. కనకరత్నానికి సంబంధించిన వివరాలు అడిగారు. అక్కడ పి.ఓ.ని మార్చమని అడిగేరు. పరిశీలించి మార్చడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు 'మాడా' ప్యాకెట్స్‌లో ఎన్ని కుటుంబాలు లబ్ధి పొందినది, ఎంత ఖర్చు చేసినది తెలియజేయమన్నారు. 79,293 కుటుంబాల వారు లబ్ధి పొందారని, రూ.29కోట్ల 62 లక్షల 81 వేలు ఖర్చు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. అలాగే గౌరవ సభ్యులు రాములు గారు మాట్లాడుతూ, ఎన్.ఎస్.బి. లోను క్రింద జీపులు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతోందని, ఐతే అవి అర్హులైన వారికి చెందడం లేదని ఆయన అన్నారు. అర్హులైన, ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు మాత్రమే ఈ ఋణాలు ఇవ్వడం జరుగుతోందని తమ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యురాలు హైమవతి గారు మాట్లాడుతూ 'మాడా' ప్యాకట్లకు సంబంధించి వివరాలు తెలియజేయమన్నారు. 50 శాతం కంటే ఎక్కువ గిరిజనులు ఉన్న ప్రాంతాలలో సబ్‌ప్లెయిన్‌లో ఉన్న గిరిజనుల కోసం ఈ కార్యక్రమాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. ఐ.టి.డి.ఏ.లు లేని చోట్ల మాత్రమే వీటిని ఏర్పాటు చేసి, వాటిలో ఇచ్చే సదుపాయాలనే ఇక్కడ కూడా ఇవ్వడం జరుగుతోందని మీద్వారా తెలియజేస్తున్నాను.

అలాగే గౌరవ సభ్యులు జిల్లాల వారీగా ఈ పథకాలకు 1999-2000 లలో ఎంత ఖర్చు పెట్టిందీ, ఎంతమంది లబ్ధిదారులకు ఇచ్చిందీ తెలియజేయమని అడిగేరు.

| | | | | |
|---|---|---|---|---|
| శ్రీకాకుళం జిల్లాలో | ఖర్చు రూ. | 6,45,000, | లబ్ధిదారులు | 472 . |
| వరంగల్లు జిల్లా | ఖర్చు రూ. | 67,91,546 | ... | ... |
| ఖమ్మం జిల్లా | ఖర్చు రూ. | 17,15,000 | లబ్ధిదారులు | 282. |
| కృష్ణా జిల్లా | ఖర్చు రూ. | 70,000 | లబ్ధిదారులు | 38. |
| గుంటూరు జిల్లా | ఖర్చు రూ. | 6,66,000 | లబ్ధిదారులు | 126. |

| | | | | |
|---|---|---|---|---|
| నిజామాబాదు జిల్లా | ఖర్చు రూ. | 7,11,000 | లబ్ధిదారులు | 91. |
| మెదక్ జిల్లా | ఖర్చు రూ. | 3,25,000 | లబ్ధిదారులు | 55. |
| మహబూబునగర్‌జిల్లా | ఖర్చు రూ. | 11,04,000 | లబ్ధిదారులు | 182. |
| కరీంనగరు జిల్లా | ఖర్చు రూ. | 2,93,000 | లబ్ధిదారులు | 42. |
| నల్గొండ జిల్లా | ఖర్చు రూ. | 40,10,000 | లబ్ధిదారులు | 710. |
| రంగారెడ్డి జిల్లా | ఖర్చు రూ. | 1,00,000 | లబ్ధిదారులు | 10. |

ఈ విధంగా లబ్ధిదారులకు ఉపాధి కల్పించడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

నగేష్ గారు మాట్లాడుతూ, 'మాడా' ద్వారా విద్య, వైద్యం, రవాణా సదుపాయాలను కల్పించమని అడిగేరు. ప్రస్తుతం గిరిజన సంక్షేమ శాఖ ఈ సదుపాయాలను కల్పిస్తోంది. అయితే ఐ.టి.డి.ఏ.లలో ఏ విధమైన సదుపాయాలు కల్పించబడుతున్నాయో అదే విధంగా ఇందులో కూడా సదుపాయాలు కల్పించడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. మోటారు వెహికిల్సు లబ్ధిదారులకు ఇస్తున్నారని, అలా ఇచ్చిన తర్వాత లబ్ధిదారులను ప్రభుత్వమే ఆదుకోవాలన్న విధంగా గౌరవ సభ్యులు అడిగేరు. అయితే అది సాధ్యం కాదు. ఒకసారి లబ్ధిదారులకు వెహికిల్సు ఇచ్చిన తర్వాత మిగిలిన కార్యక్రమాలను వారే చూసుకోవాలని తెలియజేస్తున్నాను.

ఎంపిక విధానాన్ని గురించి కూడా సభ్యులు ప్రశ్నించారు. ఎంపిక విధానం సజావుగానే ఉంది. 'జన్మభూమి' కార్యక్రమాలలో గ్రామ సభలలోనే అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

పట్టుపరిశ్రమ విషయంలో లబ్ధిదారులకు ఇచ్చే రూ.10 వేలు చాలడం లేదని, దానిని పెంచినట్లయితే బాగుంటుందని గౌరవ సభ్యులు అడిగేరు. పట్టు పరిశ్రమల కోసం లబ్ధిదారులకు రూ.10 వేలు ఇవ్వడమే కాకుండా సబ్సిడీగా రూ.5 వేలు కూడా ఇవ్వడం జరుగుతోందని, అందువల్ల దానిని పెంచే అవకాశం లేదని, గిరిజన ప్రాంతాలలోని వారందరికీ అవకాశం కల్పించవలసి ఉన్నందున, దీనిని పెంచే అవకాశమే లేదని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

గిరిజనులకు ఇచ్చే మోటార్సుకు కరెంటు కూడా ఇచ్చినట్లయితే బాగుంటుందన్న అభిప్రాయాన్ని గౌరవ సభ్యులు తెలియజేశారు. అయితే డిపార్టుమెంటు ద్వారా మాత్రమే లబ్ధిదారులు కరెంటు తీసుకోవలసి ఉంటుంది.

ఉ.11.10

ప్రతి విషయంలో కూడా ఐ.టి.డి.ఎ.లో ఎటువంటి సదుపాయలు కల్పిస్తున్నారో ఆ విధంగా చేయడం జరుగుతోంది. సబ్‌ప్లాన్ ఏరియాలో ఇప్పటివరకు మాడాఫ్యాక్ట్సు లేని ఏరియాలు ఏమైనాఉన్నట్లయితే అవి పరిశీలించి ఏర్పాటు చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

డా.ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్టు ఉద్దేశ్యాలు బ్రహ్మాండంగా ఉన్నాయి. వాస్తవంగా గిరిజనులకు అందవలసిన సహాయం అందడంలేదు. ఏ గిరిజనుడు కూడా ఇటువంటి అధ్వాన్నమైన పరిస్థితిలో ఉండరు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నుంచి సఫిషియంటు నిధులు వస్తున్నాయి. అందులో 60శాతం పైగా నిధులు మిస్‌అప్రాప్రియేషన్ అవుతున్నాయి. అవసరమైన లబ్దిదారుడికి అందించకుండా అవసరంలేని వారికి అందచేసి బెనిఫిషరీ లాభపడకుండా మళ్లీ రోడ్డు మీద పడేటట్టు చేస్తున్నారు. ఈనాడు ట్రైబల్స్‌ను ఆదుకోవాలి వీళ్లు అందరూ సమగ్రాభివృద్ధి జరగాలనే ఉద్దేశ్యం ఎదైతే ఉన్నదో అది డిఫీటు అవుతుంది. మహబుబ్‌నగర్ జిల్లాలో మన్ననూరులో మాడా ఏర్పాటు చేయడం జరిగింది. అతని మీద ఎన్నో

ఫిర్యాదులు వచ్చాయి, రోజు పేపర్లో స్టేటుమెంట్సు వచ్చాయి. అతడు మహబుబ్‌నగర్‌లో ఉండడు, హెడ్‌క్వార్టర్సులో ఉండడు ఎక్కడ ఉంటాడో తెలియని పరిస్థితి వుంది. గిరిజనులను హెరాస్‌మెంటు చేస్తున్నాడని కొంతమంది బ్రోకర్సుతో వ్యవహారం నడిపిస్తున్నాడని తెలిసిన తరువాత అతని మీద ఎంక్వైరీ ఏదన్నా కండక్టు చేశారా? అతడు తప్పుడు వ్యవహారాలు చేస్తున్నట్టు డబ్బులు మిస్‌యూజ్ చేస్తున్నట్టు ఉన్నది.నిధులు సద్వినియోగం కావడంలేదని తెలిసిన తరువాత అతని మీద చర్యలు తీసుకొన్నారా? ప్రాపర్ సూపర్‌విజన్ ఉండడానికి ఆఫీసర్ ఏమి చేస్తున్నట్టు ఎవరికి ఏమి తెలయడం లేదు.కలక్టర్ సూపర్‌విజన్ ఉన్నదో లేదో తెలియడం లేదు. కలక్టర్ రెవ్యూ ఉండవచ్చు కాని కరక్టు మానటరింగ్ జరగడంలేదు.ఈ మాడా కొరకు ప్రాపర్ మానటరింగ్ కోసం లెజిస్లేటర్సుతో కమిటీ ఏర్పాటు చేస్తారా? ప్రాపర్‌గా నిధులు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటుందా? మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీమతి ఎం .మణికుమారి:అధ్యక్షా, మన్ననూరు ఐ.టి.డి.ఎ. అధికారి మీద పేపర్లో వచ్చిన విషియాలు వాస్తవమే. అవి తెలసిన తరువాత మా డిపార్టుమెంటు నుంచి సెక్రటరీ, ఇతర అధికారులు వెళ్లి పరిశీలించడం జరిగింది. కొన్ని అవకతవకలు జరిగిన విషయం కూడా వాస్తవం . అతని మీద చర్య తీసుకోవడం జరిగింది . గిరిజనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్నీ సక్రమంగా అందేలా చేయాలనే ఉద్దేశ్యంతోనే ఎంక్వైరీ చేయడం జరిగింది. మన్ననూరులోనే కాకుండా ఎక్కడ ఏమి జరిగినా ఆ సమస్యలు ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిశీలించడం జరుగుతుంది. గిరిజనులకు సాధ్యమైనంతవరకు ఏ ఇబ్బంది లేకుండా అన్నీ సదుపాయాలు అందే విధంగా ఏర్పాటు చేస్తున్నామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి: అధ్యక్షా, మానటరింగ్ చేయడానికి లెజిస్టేటర్సుతో కమిటీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ పరిశీలనలో ఏమైనా వుందా?

శ్రీమతి ఎం .మణికుమారి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విధంగా ఇప్పటివరకు కమిటీ వేయలేదు. కమిటి వేయడానికి ప్రత్యేక చర్య తీసుకొంటాము అని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## 2. ఆంధ్రప్రదేశ్‌లో ఐ.ఎస్.ఐ. కార్యకలాపాల గురించి

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:అధ్యక్షా, రాష్ట్రంలో మే సెల నుంచి జులై వరకు జరిగిన బాంబు పేలుళ్ల సంఘటనలపై అసెంబ్లీలో చర్చించాలని బి .ఎ.సి.లో అనుకొన్నాము. ఇంత ప్రాముఖ్యత కలిగినటువంటి ఈ యొక్క సబ్జెక్టు మాట్లాడేటప్పుడు ఈ రోజు సభలో ఉన్నటువంటి ఎం .ఐ.ఎం .వారు కూడా ఇక్కడ లేరు. ఒక రకంగా దీనిని ఎవాయిడ్ చేయడానికే వారు బయటకు పోయారని నాకు అనిపిస్తుంది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు.)

మే సెల 21 నుంచి మచిలీపట్నం, విజయవాడ, మెదక్, వికారాబాద్, ఒంగోల్, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, గుంటూరు, సంగారెడి అదే విధంగా కర్నాటక, గోవాలలో కూడా ప్రార్దనా మందిరాలలో బాంబులు పెట్టి విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నం చేశారు. ఆ సందర్భంలోనే మాపార్టీ తరుపున ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టి ప్రార్దనా మందిరాలలో జరుగుతున్నటువంటి విధ్వంశాలు ఏవైతే ఉన్నాయో అవి ఖచ్చితంగా పాకిస్థాన్ కు సంబందించినటువంటి, ఐ.ఎస్.ఐ. ప్రేరితమైనటువంటి ఉగ్రవాద సంస్థలు దీని వెనుకాల ఉంటాయని దృష్టితో దీనిని ఆలోచన చేయాలని నేను చెప్పాను. ఇక్కడ ఉన్నటువంటి రాజకీయ నాయకులు, రాజకీయ

పార్టీలు ఇక్కడ ఉన్న ప్రభుత్వానికి కేంద్రంతో ఉన్న సత్సంబంధాలు దెబ్బతీయడానికి వెంటనే రకరకాల స్టేటుమెంట్సు ఇచ్చారు. అదే అదునుగా ఇంకా కొన్ని సంస్థలు ముందుకు వెళ్లి మతాలు మధ్య చిచ్చు లేపడానికి మత దుర్మార్గాలు సృష్టించడానికి ప్రయత్నం చేశారు. వాస్తవం వెలుగులోకి వచ్చిన తరువాత ,ఇంకా మతఘర్షణలు లేవడంలేదే, మాకు అడ్వాంటేజ్ రావడం లేదే రాజకీయంగా ఇక్కడ ఉండేటటువంటి తెలుగుదేశం ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడంలేదని చెప్పి ఇంకా కొంతమంది ముందుకు వెళ్లి గుంటూరులో విధ్వంశాన్ని సృష్టించడం బస్సులను తగలపెట్టడం, అక్కడ ఉన్నటువంటి షాప్పును దోచివేయడం ఇవి అన్నీ మనం చూశాము. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే ఒంగోలులో బాంబు పేలుడు జరిగిన వెంటనే ముఖ్యమంత్రిగారు స్పందించి అక్కడికి వెళ్లితే అక్కడ ఉన్నటువంటి నాయకులు, కేంద్ర ప్రభుత్వంతో మీ మద్దతు విరమించుకోండి అప్పుడు మాత్రమే ఇది ఆగుతుందని చెప్పారు. వాళ్లయొక్క దుర్బుద్ధి, దుష్టబుద్ధి ఇవి అన్నీ కూడా వారు చూపెట్టడం జరిగిందని ఈ సందర్భంగా చెప్పదల్చుకొన్నాను. ఈ ఇన్‌సిడెంట్సుకు కారణం అయినటువంటి వాళ్లను ఎవరం పట్టుకోలేదు. మన యొక్క ఇంటలిజెన్సీ గొప్పతనం కాదు, పోలీసుల గొప్పతనం కాదు. మన అదృష్టం కొద్ది బెంగుళూరులోఉన్నటువంటి స్పీడ్ బ్రేకర్ మాత్రమే వీళ్లను పట్టించడం జరిగింది. ఈ స్పీడ్ బ్రేకర్ దగ్గర బాంబు పేలనట్లయితే ఇంకా ఎన్ని ప్రార్థినా మందిరాలలో, ప్రార్థినా స్థలాలో బాంబులు పెట్టి ఎంత విధ్వంశాన్ని సృష్టించే వారో మనకు అర్ధం కాకుండా పోయేదని నేను భావిస్తున్నాను. ఆ రోజు బెంగుళూరులో ఆ సంఘటన జరిగిన తరువాత దీని వెనుకాల దీన్ దార్ అంజుమన్ సంస్థ ఉండడం వెంటవెంటనే మన దగ్గర ఉండేటటువంటి పోలీసులు యాక్టు అయి దాని బ్యాక్ గ్రౌండ్‌లో ఉన్నటువంటి మనుష్యులను అరెస్టు చేయడం వరకు త్వరగా యాక్టు చేయగల్గారని అంతవరకు మనయొక్క పోలీసులను నేను అభినందిస్తున్నాను.

ఉ.11.20

దాని వెనుక ఉన్నవారి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నేరస్థులను పట్టుకున్నందుకు అభినందనలు తెలియచేస్తున్నాను. దీనదార్ అంజుమన్ సంస్థ ఇంత దూరం ఎందుకు వచ్చింది, దీని బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి, దీని కార్యకలాపాలను ముందుగానే మనం ఎందుకు కట్టడిచేయలేకపోయాం అనే విషయాలు ఒక్కసారి ఆలోచించాలి. ఇది ఇప్పటి సంస్థ కాదు, దీని యాక్టివిటీస్ నిన్న, మొన్న వచ్చినవి కావు. 1920 ప్రాంతంలోనే ఈ సంస్థ ప్రారంభంకావటం, ఆ తరువాత కంటిన్యువస్‌గా దీని యాక్టివిటీస్ పెంచుకుంటూపోవటం, అవతలివాళ్ల దృష్టికి దీని యాక్టివిటీస్ కన్పించకుండా ఉండటంకొరకు హిందువుల పేరుపెట్టుకోవటం, 'చెన్నబసవుడు' అవతారంగా చెప్పుకుంటూ రకరకాలుగా వారు మాట్లాడుతూ ఈ సంస్థను ముందుకునడుపుతూ వచ్చారు. ఈ సంస్థ హిందువులకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తుందని అప్పటివారు 7వ నిజాంకు ఒక మెమొరాండం సమర్పించటం జరిగింది. వీరు హిందువుల పేర్లు, మత గురువుల పేర్లు పెట్టుకుని మతమార్పిడులకు పాల్పడ్డారని ఆరోజు వారు చెప్పటం జరిగింది. ఆరోజు మన భారత ప్రభుత్వ ప్రతినిధిగా పనిచేసిన కె.ఎమ్. మున్షిగారు వ్రాసిన " THE END OF AN ERA TOWARDS MUSLIM STATE" అనే పుస్తకంలో దీన్‌దార్ అంజుమన్‌గురించి వ్రాశారు. '' ప్రభుత్వ ఒత్తిళ్లు, ఇతర దౌర్జన్యాలు, హింసాపూరిత చర్యల ఫలితంగా ముస్లింలు నివసించేచోట్ల హిందువులు గుళ్లు కట్టడానికి వీలులేకుండాపోయింది. హిందూ పూజా స్థలాలను ధ్వంసంచేయటం జరుగుతోంది. హిందూ మత గురువులకు ప్రవచనాలు చేసే స్వేచ్ఛలేదు. హిందూ మతమార్పిడులను ముమ్మరంగా కొనసాగించేవారు.'' అని వారు వ్రాసిన పుస్తకంలో 22వ పేజీలో ఉంది. మతమార్పిడులు చేసేవారి ప్రాబల్యం 1947 జనవరినాటికి పరిమితమైనా వారి ప్రచారం మాత్రం ఆగలేదు. ఆ సంస్థ అధినేత తనను తాను ''హజ్రత్ మౌలానా సిద్ధి చెన్న బసవేశ్వర కిబ్లా'' అని ప్రకటించుకున్నారు, తనకు తాను లింగాయతుల గురువు ''చెన్నబసవేశ్వరుడు''గా ప్రకటించుకున్నారు. తన శిష్యులే వ్యాసుడు, కృష్ణుడు, నరసింహుడు, వీరభద్రుడు అవతారాలయ్యారని, నిజానికి నిజాం నవాబు కూడా తన దైవగణంలో ఒకరని చెప్పేవారు. ఆయనకు ఆయన ధర్మరాజునని చెప్పుకునేవారు. హిందువులపై దాడిచేసే ముస్లింలకు నాయకుడుగా వారు వ్యవహరించారు. హిందువులను దోచుకోవటం చేసేవారు, రజాకార్ల దుస్తులు ధరించేవారు. ఇవి నేను సొంతగా చెప్పేవి కావు, కె.ఎమ్. మున్షిగారు వ్రాసిన పుస్తకంలో స్పష్టంగా చెప్పటం జరిగింది. ఈ సంస్థ ఏరకంగా పెరిగిందంటే 23 సభ్యులతో కూడిన ''మజ్లిస్ ఎసూలా'' అనే సలహాసంఘం దీనికి ఉండేది. వీరు కాషాయరంగు చొక్కాలు వేసుకుని తిరిగేవారు. వీరికి ఈరోజుకు

పాకిస్తాన్‌లో ఉండే ''జమాత్-ఎ-హిజ్‌బుల్-ముజాహిదీన్''తో సంబంధం ఉంది. వారికి ఏజంట్‌లుగా వీరు ఇక్కడ పనిచేస్తున్నారు. ఈ సంస్థలోని 23 సభ్యులని ''ముల్లాలు'' అని పిలిచేవారు. 1932 జనవరిలో అప్పుడు ఉన్న నిజాంకు వీరిపై ఒక మెమోరాండం ఇచ్చారు. 1940లో నిజాం ఈ సంస్థను బ్యాన్ చేయటం జరిగింది. అయినప్పటికీ ఈ సంస్థ కార్యకలాపాలు అప్పటినుండి ఇప్పటివరకు నడుస్తూనే ఉన్నా మన ప్రభుత్వం మాత్రం వాటిగురించి ఆరాతీయటంలేదు. వారుచేసే పనులను అరికట్టలేకపోయిందని నేను భావిస్తున్నాను. ఈమధ్య జరిగిన ఇన్సిడెంట్స్‌ను గమనిస్తే నల్గొండ మరియు మిగిలిన కొన్నిచోట్ల హిందువులను క్రిస్టియన్లుగా మతమార్పిడి చేశారని స్పష్టంగా బయటకు వచ్చింది. బాంబు బ్లాస్టింగ్ ఇన్సిడెంట్ తరువాత దొరికిన వారిలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారి కూడా ఉన్నాడు. ఇక్కడ ఉన్న విషయాలన్నీ పాకిస్తాన్‌కు చేరవేసినట్లు అతనే ఒప్పుకున్నాడు. తాను ఐ.ఎస్.ఐ ఏజంట్‌నని, ఐ.ఎస్.ఐ చెప్పినట్లు ఈ కార్యకలాపాలన్నీ చేస్తున్నానుని అతనే ఒప్పుకున్నాడు. ఈ సంస్థద్వారా పాకిస్తాన్‌కు వెళ్లి అక్కడ టెర్రరిస్ట్ యాక్టివిటీస్‌లైన బాంబులు ఎలా తయారుచేయాలి, ఎలా బాంబువేయాలి, ఏయే ప్లేసెస్‌లో ఎప్పుడెప్పుడు వేయాలి మొదలైన విషయాలలో స్పెషల్ ట్రైనింగ్ పొంది వచ్చినట్లు చెప్పటం జరిగింది. దీనినిబట్టి ఈ సంస్థ కార్యకలాపాలు ఎంత తీవ్రస్థాయిలో ఉన్నాయో ఒకసారి అర్థంచేసుకోవాలి. ఐ.ఎస్.ఐ. గురించి మీకందరకూ తెలుసు. పాకిస్తాన్ మనదేశం మీద నాలుగుసార్లు యుద్ధంలో ఓడిపోయిన తరువాత ప్రత్యక్ష యుద్ధంలో గెలవలేననే ఆలోచనతో పరోక్ష యుద్ధం, ఒక ప్రాక్సీ వార్ చేయాలనే దురుద్దేశ్యంతో ఐ.ఎస్.ఐ.ని రంగంలోకి దింపి మనదేశంలో మొట్టమొదటిసారిగా పంజాబ్‌లో ఈ టెర్రరిస్ట్ యాక్టివిటీస్ ప్రారంభించటం జరిగింది. ఐ.ఎస్.ఐ. ద్వారానే టెర్రరిస్ట్ దేశమైన ఆఫ్ఘనిస్తాన్‌లో ఆశ్రయం పొందుతున్న ప్రముఖ తీవ్రవాది ఓసామా బిన్ లాడెన్ కూడా ఒకసారి ఈ హైదరాబాద్‌కు వచ్చిపోవటం చూస్తుంటే ఏవిధంగా ఇటువంటి సంస్థలు పెంచిపోషింపబడుతున్నాయో అర్థంచేసుకోవచ్చు. మన ప్రభుత్వం కఠినచర్యలను తీసుకుని ఇటువంటి వాటిని అరికట్టలేకపోవటం నిజంగా శోచనీయం. పంజాబ్‌లోగాని, జమ్ము కాశ్మీర్‌లోగాని లేక మరెక్కడెక్కడ ముస్లింలు ఉన్నారో వారికి ఐ.ఎస్.ఐ. ఇచ్చే నినాదం ఒక్కటే, ''జిహాద్'' అనే ఉద్యమం. ముస్లిం కానివారు ఎవరిపైన అయినా ఈ ''జిహాద్'' ప్రకటిస్తారు. మొత్తం ప్రపంచంలో, ముఖ్యంగా భారతదేశంలో ఈ యాక్టివిటీస్ పాకిస్తాన్ ప్రారంభించినది. ''ఖలిస్తాన్'' అనే పేరుతో పంజాబ్‌లో ఉన్నవారిని రెచ్చగొట్టే ప్రయత్నంచేసింది. అక్కడ పప్పులు సాగకపోయేసరికి ఇప్పుడు జమ్ము కాశ్మీర్ మరియు నార్త్-ఈస్టర్న్ ప్రావిన్స్‌లో ఈ యాక్టివిటీస్ పెంచింది. ఐ.ఎస్.ఐ. యాక్టివిటీస్ ద్వారా మన రాష్ట్రంలో అనేకమంది హతమార్చబడ్డారు. మనవద్ద ఉన్న పోలీస్ ఆఫీసర్ ఎ.ఎస్.పి. కృష్ణ ప్రసాద్, మా పార్టీకి చెందిన నందిరాజ్‌గౌడ్, పాపయ్యగౌడ్, దేవేందర్ మరియు బలరాజ్‌యాదవ్‌లను వారు చంపటం జరిగింది. అయినప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజువరకు ఈ ఘటనలకు బాధ్యులైన వారిని పట్టుకోలేకపోయారు. కృష్ణప్రసాద్‌ను హత్యచేసిన వారిని ఈరోజువరకు ఐడెంటిఫై చేయలేదు, వారందరినీ గుర్తించి శిక్షించాలి. ఒకరిద్దరిని ఎన్‌కౌంటర్‌లో చంపామని చెబుతున్నప్పటికీ అందరినీ పూర్తిగా ఐడెంటిఫై చేయలేదనేది నా అభిప్రాయం. అందుకు బాధ్యులైన వ్యక్తులను, సంస్థలను కంట్రోల్ చేయలేదు. మేము ఆరోజు నుండే చెబుతూవస్తున్నాము. మన రాష్ట్రంలో ఐ.ఎస్.ఐ. యాక్టివిటీస్ పెరుగుతున్నాయి. పాకిస్తాన్‌కు వీసా తీసుకుని ఏదో ఒక పేరుమీద వెళ్లటం, అక్కడ ట్రైనింగ్ పొంది రావటం జరుగుతోంది. పాకిస్తాన్‌నుండి వచ్చిన వారు వీసా ఎక్స్‌పైర్ అయినవారు హైదరాబాద్‌లోనే మకాంపెట్టి ఉన్నప్పటికీ వారిని పంపించటంగాని, వారి మీద యాక్షన్ తీసుకోవటంగాని ఏరకంగా జరగటంలేదు. ఇది ఒక వైపు అయితే పాత నగరంలో మతఘర్షణలు సృష్టించటానికి అనేకమంది ప్రయత్నంచేస్తున్నారు. అంజుమన్ సంస్థ వేరే ఆర్గనైజేషన్స్ పేరుమీద కరపత్రాలు వేస్తున్నది. వాటిని పంచటంద్వారా మతాల మధ్య చిచ్చుపెడుతున్నారు. ఎం.ఐ.ఎం.కు చెందిన అల్లంపల్లి పోచయ్య అనే వ్యక్తి ద్వారా గణేష్ ఉత్సవం సమయంలో కరపత్రాలు సృష్టించి పాతబస్తీలో మతఘర్షణలు రెచ్చగొట్టిన విషయం మీకు తెలుసు.

(డా.ఎం .వి. కృష్ణారావు గారు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఉ 11.30

అదేరకంగా ఈ అంజుమన్ సంస్థ వారు వారి మతం పేరు మీదే గాకుండా వేరే మతాల పేరు మీద కూడా పోస్టర్లు వేసి ప్రచారం చేస్తున్నారు. వేరే మతాలు, ఆర్గనైజేషన్స్ పేరుమీద సర్క్యులర్స్ పంపించినట్లుగా, వీళ్లను వాళ్లు అడిగినట్లుగా, వాళ్లే సర్క్యులర్స్

తయారుచేసి, బయట ప్రచారం చేసి మత ఘర్షణలను రెచ్చగొట్టి పెంచి పోషిస్తున్నారని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంతకుముందు హైదరాబాదును మాత్రమే కేంద్రంగా చేసుకుని తమ యాక్టివిటీస్‌ను ఐ.ఎస్.ఐ .వాళ్లు నడిపేవారు, అయితే ఈమధ్యన వాళ్లు గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, ఒంగోలు జిల్లాలకు కూడా తమ కార్యకలాపాలను విస్తరించారు. రెండు సంవత్సరాల క్రితం రాజమండ్రిలో ఐఎస్ఐ తీవ్రవాదులను అరెస్టు చేయడం, అదేవిధంగా కరీంనగర్‌లో అజాంఘోరీ అనే వ్యక్తిని అరెస్టు చేయడం జరిగింది. ఎక్కడెక్కడ వీరి కార్యకలాపాలు నడుస్తున్నాయోననే విషయం తెలిసిన తర్వాత కూడా మనం అరికట్టలేకపోయామని నేను భావిస్తున్నాను.

ఐఎస్ఐ వాళ్లు కేవలం మత ఘర్షణలను రెచ్చగొట్టడమే గాకుండా జైళ్లలో వుండే యాంటీ సోషల్ ఎలిమెంట్స్‌తో చేతులు కలుపుతున్నారు, జైళ్లు వీరికి అడ్డాలుగా తయారయ్యాయి. జైళ్లలో వుండే జేబు దొంగలు, దొంగతనాలు చేసేవారు, మర్డర్స్ చేసేవారు, క్రానిక్ అఫెండర్స్ ఎవరైతే వున్నారో వారితో ఐఎస్ఐ వాళ్లు చేతులు కలిపి, వీళ్లంతా జైళ్ల నుంచి బయటకు వచ్చిన తర్వాత డబ్బు, కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించి, మభ్యపెట్టి, పాకిస్తాన్‌కు ట్రైనింగ్‌కు పంపించి, తర్వాత ఇక్కడకు తీసుకొచ్చి అరాచకాలు, మతఘర్షణలు రెచ్చగొట్టేవారిగా వారిని తయారుచేస్తున్నారు . ఈ ప్రభుత్వం వాటిని కంట్రోలు చేయడంలో ఘోరంగా విఫలమైందని నేను భావిస్తున్నాను.

ఈ సందర్భంలో నేను ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తు చేయాలనుకుంటున్నాను. ఐఎస్ఐ అనగానే, మమ్మలను తిడుతున్నారనే ఫీలింగ్ ముస్లింలలో వస్తోంది. నేను చాలా స్పష్టంగా చెప్పదలుచుకున్నాను, ఐఎస్ఐ వేరు, ముస్లిం సక్షేమం వేరు, ఐఎస్ఐ కి జనరల్ ముస్లింలకు లింక్ పెట్టకూడదని చెబుతున్నాను. ఐఎస్ఐ అనే సంస్థ ఈ దేశానికి వ్యతిరేకంగా, విద్రోహం సృష్టించే పాకిస్తాన్ సంస్థ అని గుర్తు పెట్టుకోవాలని, దీనితో జనరల్ ముస్లింల సంక్షేమాన్ని ముడిపెట్ట కూడదని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. మైనారిటి సంక్షేమానికి మేము వ్యతిరేకం కాదు . అయితే ఐఎస్ఐ పై చర్యలు తీసుకుంటే ముస్లింలకు వ్యతిరేకమవుతామనే అభిప్రాయం ఈ ప్రభుత్వానికి వుందనే అనుమానం నాకు కలుగుతోంది. ఈరకమైన ప్రభుత్వానికి, ఇతర రాజకీయ పార్టీలకు మంచిది కాదని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. ఐఎస్ఐ అన్నది భయంకరమైన ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న సంస్థ, అటువంటి సంస్థను మొగ్గలోనే త్రుంచి వేయకపోతే రాబోవు రోజుల్లో దేశంలో మరింత భయంకరమైన పరిస్థితిని క్రియేట్ చేస్తుందని, అటువంటి సంస్థను జాగ్రత్తగా పరిశీలిస్తూ, దాని యాక్టివిటీస్‌ను కంట్రోలు చేయడానికి ప్రత్యేకంగా ఒక సెల్‌ను ఏర్పాటు చేయాలని అనేకసార్లు చెప్పడం జరిగింది. నా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పాను, గత అసెంబ్లీలో కూడా చెప్పాను . ఐఎస్ఐ యాక్టివిటీస్‌ను కంట్రోలు చేయాలంటే ప్రత్యేకంగా ఒక కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్‌ను పెట్టాలని చెప్పాం . సెల్‌ను ఏర్పాటు చేస్తున్నామని గత సంవత్సరం చెప్పారు, పేపర్లలో కూడా చెప్పారు, అయితే పోలీసు వాళ్లను అడిగితే, దానికి సంబంధించి ఎటువంటి సౌకర్యాలు మాకు కల్పించలేదని చెబుతున్నారు. నక్సలైట్లను అణచివేయడానికి మీరు ఏవిధంగానైతే గ్రే హౌండ్స్ ను ఏర్పాటు చేశారో, అదేవిధంగా ఈ రకమైన ఫండమెంటలిస్ట్ ఆర్గనైజేషన్స్ యొక్క యాక్టివిటీస్‌ను కంట్రోలు చేయడానికి ప్రత్యేకంగా ఒక కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్‌ను ఏర్పాటు చేయాలి.

అంజుమన్, ఐఎస్ఐ యాక్టివిటీస్ ఆరకంగా ఒకవైపుంటే, మరొక వైపు మన రాజకీయ నాయకులు దేశ హితాన్ని పణంగా పెట్టి స్వార్థ రాజకీయాల కోసం వారిని ఉపయోగించుకుంటున్నారు. మన ప్రతిపక్షనాయకులు, రాజకీయ నాయకులు ఎంత దూరం పోయారంటే, ఐఎస్ఐకు ఏజెంట్‌గా, అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. నేను ఇంతకుముందు కూడా నా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈరోజు వారు హౌస్‌లో లేరు కాబట్టి పేరు చెప్పడం లేదు. రాజశేఖర్‌రెడ్డిగారు ఐఎస్ఐ సంస్థకు అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని చెప్పడం జరిగింది. ఇవి ఐఎస్ఐ యాక్టివిటీస్ కాదు, ఆర్.ఎస్.ఎస్ .వాళ్లే ఈవిధంగా చేస్తున్నారని వారు చెప్పడం జరిగింది. కాని యిన్ని సంవత్సరాలు గడిచినా, ఆర్.ఎస్.ఎస్ .అంటే ఏమిటో

తెలుసుకోకపోవడం నిజంగా దురదృష్టం . ఆర్.ఎస్.ఎస్. అన్నది దేశభక్తి కలగిన సంస్థ, దేశభక్తి, మాతృభూమి హితం, ఇక్కడి ప్రజల అభివృద్ధి, వారి మానసిక వికాసం, ఆరోగ్యం గురించి పాజిటివ్‌గా ప్రచారం చేసే సంస్థ అని మనవి చేస్తున్నాను.

1925లో ప్రారంభమైన ఈ సంస్థ అనేక రంగాలలో ముందుకుపోయి ప్రజా సంక్షేమం కోసం, ప్రజల స్థితిగతులను మెరుగుపరచడం కోసం, ఈదేశానికి ఎపుడు అవసరం వచ్చినా, ఏరకమైన ఇబ్బందులు వచ్చినా, ఇక్కడ మేమున్నాం అని ముందుకు వచ్చి పని చేసిన సంస్థ అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. 1948, 1965, అలాగే 1971 సంవత్సరాల్లో యుద్ధాలు వచ్చినపుడు ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తలు మిలిటరీతో సమానంగా యుద్ధభూమిలోకి వెళ్లి, సైనికులకు కావలసిన సామానులు, సహాయాన్ని అందించడంలో ముందున్నారనే విషయం తెలిసి కూడా ఈ నాయకులు ఎందుకు ఆవిధంగా మాట్లాడతారో నాకు అర్థం కావడం లేదు.

ఈ దేశంలో ఎక్కడైనా, ఎపుడైనా నేచురల్ కెలామిటీస్ వస్తే బాధితులను ఆదుకోవడంలో ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తలు ముందుంటారు. గుజరాత్‌లో మోర్విలో నేచురల్ కెలామిటీస్ వచ్చినపుడు, మన రాష్ట్రంలో 1977లో అవనిగడ్డలో తుఫాను వచ్చినపుడు ఆపన్నులను ఆదుకోవడం జరిగింది. అలాగే ఒరిస్సాలో సూపర్ సైక్లోన్ వచ్చినపుడు అక్కడ పడివున్న శవాలకు దహన సంస్కారాలు చేయడం గాని, బాధితులకు సరైన మంచినీరు, ఆహారం అందించడంలో, వారికి గృహాలను కట్టించి ఇచ్చిన విషయాలను నాయకులు ఈరోజు మరచిపోతున్నారంటే, అంతకన్నా మరొక దురదృష్టం మరొకటి లేదని మనవి చేస్తున్నాను. ఇందిరా గాంధీగారు ప్రధానమంత్రిగా వున్నపుడు ఆర్.ఎస్.ఎస్.వాళ్లు చేసిన పనులను చూసి, చాలా బాగుందని చెప్పి, ఆపనులను చూసి ముగ్ధులైన విషయాన్ని మరచిపోయారా? అని అడుగుతున్నాను. ఈ ఆర్.ఎస్.ఎస్. గురించి మన పెద్దలు ఏవిధంగా ప్రస్తుతించారో ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి.

ఉ.11.40

మహాత్మగాంధీగారు ఏమన్నారంటే "When I visited R.S.S. camp, I was very much impressed by their discipline and the absence of untouchability." అదే రకముగా బాబా సాహెబ్ అంబేద్కర్‌గారు "I am surprised to find the Swayamsevaks moving about in absolute equality and brotherhood without even trying to know the caste of others." అని వారు చెప్పారు . అంతే కాదు, ఎమర్జెన్సీలో ఇందిరాగాంధీగారు ఎలా చేశారో మనకు తెలుసు. ఆ సమయంలో కమ్యూనిస్టులు అండర్ గ్రౌండ్‌లోకి వెళితే, ఆర్ .ఎస్.ఎస్ . వారు ఎమర్జెన్సీకి వ్యతిరేకముగా పోరాడారు . ఎకనామిస్టు బుక్‌లో ఈ విధంగా వ్రాయడం జరిగింది . "The underground movement in India during emergency is the only non-left revolutionary force in the world. It is dominated by the R.S.S.cadre."

CHAIRMAN: Please come to the subject. We have no doubts about the bona fides of R.S.S.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: ఏదైనా ఒక ఇన్సిడెంట్ జరిగినప్పుడు ఈ సమాజాన్ని తప్పుదోవ పట్టించడం కొరకు, వెంటనే లేచి ముందుకు వెళుతూ ఉంటారు . ఏ రాష్ట్రంలో అయినా, దేశంలో అయినా శాంతి భద్రతలు చక్కగా ఉన్నప్పుడే అభివృద్ధి ఉంటుంది . పేపరులో కూడా నేను చెప్పిందే వచ్చింది . ఇక్కడ శాంతియుతంగా ఉంది, సక్రమంగా ఉంది కాబట్టి విదేశీ పెట్టుబడులు వస్తున్నాయి . విదేశీ పెట్టుబడులు రాకుండా చేయాలనే దుర్బుద్ధితో ఇక్కడ ఈ బాంబులను పెట్టడం జరిగింది . ఆ రకంగానే ప్లాన్ చేయడం జరిగింది . ఇదంతా ఐఎస్ఐ మాత్రమే చేసిందని ఈనాడు పేపర్‌లో ఆర్టికల్ కూడా వచ్చింది .

(పేపరును సభకు చూపించారు .)

అధ్యక్షా, రాష్ట్రంలో ఉండే ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం కలిసి ఉంది. అందుకనే అవతలి వారికి కన్నుకుట్టుగా ఉంది . కామ్‌గా ఏ రకమైన ఇబ్బంది లేకుండా ముందుకు పోతున్నాము . డెవలప్‌మెంటు కొరకు ఆలోచన చేస్తున్నాము . దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్షాలు ఈ విధంగా మాట్లాడడం బాగాలేదు . ఈ పేలుళ్ల వెనుక దీన్‌దార్ అంజుమన్ అనే సంస్థ యొక్క హస్తం ఉందని వారిని పట్టుకున్నాము . వారి మీద రైడ్ చేశాము . వారు మతాలను రెచ్చగొట్టే కరపత్రాలను, ఇతర మతాలను జంతువులుగా చిత్రించే కరపత్రాలను చేశారని కూడా తెలిసింది . ఇవన్నీ తెలిసిన తరువాత కూడా, కాంగ్రెస్ కార్యకర్తలు భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ హస్తముందని చెప్పడం శోచనీయం అని మనవి చేస్తున్నాను . ఈ రోజు వాళ్లు ఇక్కడ ఉంటే, వారి అభిప్రాయం కూడా చెప్పేవారు , నేను చాలా సంతోషించేవాడిని . ఈ రోజు రాష్ట్రంలో జరిగిన అంజుమన్ కార్యకలాపాల మీద వారు ఎందుకు ఖండించలేదని అడగదలచుకున్నాను . ఐఎస్ఐ యాక్టివిటీస్ ఎక్కువ అయ్యాయి . మొన్న జమ్మూ అండ్ కాశ్మీర్‌లో యాత్రకు వెళ్లే వారిని 150మందిని చంపితే కనీసం ఖండించలేదు . ఏ రకంగా ఈ ప్రజలు శాంతిని కోరుకుంటున్నారో వారిని ఆలోచించవలసిందిగా కోరుకుంటున్నాను . ఆర్ఎస్ఎస్ మీద పని కట్టుకొని విష ప్రచారం చేస్తున్నారు . ఆర్ఎస్ఎస్ వారు ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడేవారు . స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, వారి మీద బురద చల్లే ప్రయత్నం చేయడం సరైనది కాదని మనవి చేస్తున్నాను . కాంగ్రెసు నాయకుల యొక్క ఈ చర్య సూర్యుడి మీద ఉమ్మి వేసినట్టుగా ఉందని భావిస్తున్నాను. అన్నీ తెలిసిన వారికి చెప్పవచ్చు . ఏమీ తెలియని వారికీ చెప్పవచ్చు . కాని మిడిమిడి జ్ఞానం ఉన్నవారికి మాత్రం చెప్పలేము . కాంగ్రెసు నాయకుల ప్రవర్తన ఇంత నీచానికి దిగిపోయింది . కర్నాటకలో కాంగ్రెసు ప్రభుత్వం ఉంది . కర్నాటకలోని సంఘటనకు దీన్‌దార్ సంస్థకు సంబంధం ఉందని, వారే చేశారని అక్కడి పోలీసులు చెప్పినా కూడా, ఇది వాళ్లది కాదు, ఈ పని ఆర్ఎస్ఎస్ వారిదే అని చెప్పడం సరైనటువంటిది కాదు అని మనవి చేస్తున్నాను . ఇటువంటి పరిస్థితులలో వాళ్లకు నేను ఏమి చెప్పలేను . వారు వింటారని కానీ, అర్థం చేసుకుంటారని కాని నేను అనుకోను . వీరికి మాత్రం చెప్పలేము . కాంగ్రెసు నాయకులకు న్యాయాన్యాయాలను ఆలోచించే సద్బుద్ధిని ఇవ్వమని, నిజాయితీగా ఒప్పుకునే ధైర్యాన్ని ఇవ్వమని భగవంతుడిని కోరుకుంటున్నాను .

చివరిగా, ఐఎస్ఐ నియంతను అరెస్టు చేయడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను . ఈ విద్రోహ కార్యకలాపాలను మొదట్లోనే తుంచివేయలేక పోతున్నామనే విమర్శ ఉంది కాబట్టి ఆ రకమైన ఆలోచనతో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను . దీన్‌దార్ కార్యకలాపాలపై ప్రభుత్వం ఒక ప్రత్యేక కమీషన్‌ను నియమించాలని కోరుతున్నాను . దీన్‌దార్ అంజుమన్ లాంటి ఫండమెంటల్ సంస్థల పైన ఒక నిఘా ఉంచాలని కోరుతున్నాను . ఈ యొక్క ఉగ్రవాద కలుపు మొక్కలను మొగ్గలోనే తుంచి వేయాలని కోరుతున్నాను . లష్కర్‌తోయిబా అనే సంస్థ ఒకటి ఉంది . ఆ సంస్థకు చెందిన జునైల్ అనే ఏజెంటు రెండు సంవత్సరాల కంటే ముందే ఇక్కడికి వచ్చి, ఇక్కడ ఉన్న అమ్మాయిని పెండ్లి చేసుకొని, రేషన్‌కార్డు తీసుకొని ఎస్టాబ్లిష్ అయ్యాడు . మతపరమైన ఊరేగింపులలో ఆర్‌డిఎక్స్‌తో పేలుళ్లు జరపాలని వ్యూహం పన్నాడు . కాని వారు ముందే దొరకడం వల్ల అది తప్పిపోయింది . ఇక్కడ ఉండే అల్ ఉమా, అల్ ముస్లిమ్, అల్ వహీద్ అనే సంస్థలను కట్టడి చేయాలని కోరుతున్నాను . ఈ రకమైన మత దారుణాలను రెచ్చగొట్టినపుడు అందరూ సహనంతో మెలగాలి . ఇది కావాలని ఎవరో సృ ష్టించిందని, మిగతా రాజకీయ నాయకుల యొక్క రెచ్చగొట్టే ఉపన్యాసాలను వినకూడదు . మత గురువులు, మత పెద్దలు ఐఎస్ఐ యాక్టివిటీస్‌కు సహకరించకూడదు . ఇటువంటి సమస్యలు వచ్చినపుడు అందరూ సహనంతో మెలగాలని కోరుతున్నాను

ఉ. 11 .50

హిందువులు , క్రైస్తవుల మధ్య విభేదాలు సృష్టించే, ఐఎస్ఐ కుట్రను భగ్నం చేయాలని కోరుచున్నాను . ఇది ఒక వికృత చర్య . మన రాష్ట్రంలోనే కాకుండా ఇతరరాష్ట్రాలలో కూడా లింకులు ఉన్నాయి . వేరే రాష్ట్రాలకుకూడా సంబంధం వుంది ఇటువంటి వాటిని కంట్రోలు చే యాలంటె, కేంద్రం యొక్క ఇన్‌వాల్వ్‌మెంటు అవసరం వుంది . ఆ మధ్యలో కేంద్ర హోం మంత్రి శ్రీ ఎల్‌కె . అద్వాని గారు ఒక విషయం సూచించారు . లా అండ్ ఆర్డర్ – ఇది కంకరెంటు లిస్టులో పెట్టాలని

సూచించారు . ఈ ఐఎస్ఐ . ని కంట్రోలు చేయడం కొరకు ఈ వషయాన్ని కంట్రోలు చేయాలని కోరుచున్నాను . ఎందుకంటె, ఐఎస్ఐ సంస్థలను కంట్రోలు చేసే బలం రాష్ట్రాలకు లేదని చెపుతున్నాను . ఈ రాష్ట్ర ప్రజలకు మైనారిటీస్‌కు ఐఎస్ఐ అనేది ఎవరు? మైనారిటీస్ వెల్ఫేర్ ఎవరు చూడాలి? అనేది తెలియ చెప్పాలి ఐఎస్ఐని మైనారిటీస్ వెల్ ఫేర్‌కు లింకుచేసి , రెండింటిని కలిపి చూడకూడదని నేను మనవి చేస్తున్నాను . దీనిని నిర్లక్ష్యం చేయకూడదిని నేను మనవి చేస్తున్నాను . ఇటువంటి ఇష్యూస్ వచ్చినపుడు జాగ్రత్తగా వ్యవహరించాలి . మనుష్యుల మధ్య చిచ్చు లేకుండా చూడాలి . ఆర్ఎస్ఎస్ విషయంలో, ఒక మాట చెప్పదలచుకున్నాను . ఆర్ ఎస్ ఎస్ . విషయంలో రకరకాలుగా మాట్లాడుతున్నారు . మిగతావారు జాగ్రత్తగా హుందాగా మాట్లాడారు . Dr.Zakir Hussain said "The allegations against R.S.S. of volence and hatred against. Muslims are wholly false. The Muslims should learn the lesson of mutual love, cooperation and organisation from R.S.S." ఇది ముస్లిం నాయకులు అయిన జకీర్ హుస్సేన్‌గారు చెప్పారు . ఆర్ ఎస్ఎస్ . లో ముస్లింలు కూడా వున్నారు -- వమైనారిటీస్ కూడా వున్నారు -- క్రిస్టియన్స్ కూడా వున్నారు . ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో ముస్లింలు వచ్చి నమోదు చేసుకున్నటువంటి సందర్భాలున్నాయు . ఆర్ఎస్ఎస్ లో మైనారిటీస్‌కు సంబంధించిన క్రిస్టియన్స్ ఫుల్‌టైమ్ వర్కర్స్‌గా పనిచగేస్తున్నారు . ఆర్ఎస్ఎస్‌లో జాఫర్ షరీఫ్ అనేక సమయాల్లో సంఘానికి వెళ్లారు . క్యాంపులకు ఎటెండుఅయ్యారు . ఆర్ఎస్ఎస్‌అంటె, ఇది ముస్లింలకు వ్యతిరేకమని, మైనారిటీలకు వ్యతిరేకమని అభిప్రాయం వుంది -- ఇది తప్పు – తప్పు – తప్పు అని నేను మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎస్ . చంద్రమోహన్ రెడ్డి:- అధ్యక్షా, ఈరోజు మన రాష్ట్రంలో, దేశంలో ఐఎస్ఐ కార్యకలాపాలు, తీవ్రమవుతున్నాయి . ఇది మనదేశాన్నిడిస్టెబిలైజ్ చేయడానికి కమ్యూనల్ డిస్‌హార్మోని క్రియేట్ చేయడానికి అనేక విచ్ఛిన్నకర కార్యకలాపాలు చేస్తున్న మాట అందరికి తెలుసు . ఈ రోజు మన రాష్ట్రంలో , కర్ణాటకలో ఇటీవల జరిగన బాంబు పేలుళ్లలో దాదాపు 12 సంఘటనలు జరిగాయి . ఆంధ్రప్రదేశ్‌లో , కర్ణాటకలో 4 – గోవాలో ఒకటి, 12 సంఘటనల్లో 10 చర్చీలలో జరిగాయి . ఒకటి దేవాలయంలో జరిగింది . ఒకటి మసీదులో జరిగింది వీటి వివరాలు చూస్తే , ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక మీదనే ఎక్కువగా ఐఎస్ఐ కి సంబంధించిన దీన్‌దార్ సంస్థ దృష్టిని సారించింది . అంటే, ఈ రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలు – ప్రశాంతమైన వాతావరణాన్ని కలిగి వున్న రాష్ట్రాలు . విదేశీ పెట్టుబడులు ఆకర్షిస్తున్న రాష్ట్రాలు . అందుకని ఈ రాష్ట్రాలలో శాంతికి విఘాతం కలిగించాలని టార్గెట్ పెట్టుకున్నట్లుగా అర్థం అవుతోంది . ఎక్కువగా క్రైస్తవులకు సంబంధించిన చర్చిల మేదనే బాంబు బ్లాస్టింగు జరిగింది అంటె,ఈ క్రిస్టియన్ కంట్రిస్ ప్రపంచంలో వాటికి భారతదేశానికి మధ్య అఘాదం పెంచాలని అకుంటున్నారు . ప్రపంచంలో మనలను బలహీనం చేయాలని, తదుపరి ఇది క్రైస్తవ దేశంగా ఐమీన్ ముస్లింల దేశంగా మార్చాలని వారి కుట్రలో భాగముని తేటతెలం అవుతోంది . దీనిని దీన్‌దార్ అంజుమన్ సంస్థ ద్వారా అనేక మతఛాందస సంస్థల ద్వారా ఈ దేశాన్ని డిస్టేబిలైజ్ చేసి, భారతదేశాన్ని ముస్లిం దేశంగా మార్చడానికి వారు చేసే ప్రయత్నాలకు అందరం కూడా అన్ని మతాలు, కులాలు, జాతులు ఏకంగా పోరాడాల్సిన పరిస్థితి వచ్చిందని నేను మనవి చేస్తున్నాను . ఇటవల జరిగిన ప్రేలుళ్ల విషయంలో మన రాష్ట్రం ఎంతో జాగ్రత్తగా వ్యవహరించింది . బెంగుళూరులో విజయవాడకు సంబంధించిన వ్యక్తి వున్నారని ఇన్‌ఫర్‌మేషన్ రాగానే వారి ఇంటిదగ్గర పోలీసులు వాచ్ చేసి , అరెస్టు చేయడం జరిగింది . వారి కుట్రను భగ్నంచేయడం జరిగింది అంతేకాకుండా ముఖ్యమంత్రి గారు 6వ తేదీన తాడెపల్లిగూడెంలో, ఒంగోలులో ప్రేలుడు సంభవించిన ప్రదేశాలను చూడడం జరిగింది 26వ తేదీన గుంటూరు లో మసీదును స్వయగా ఆయన సందర్శించడం జరిగింది అలా అనేక క్రిస్టియన్ సంస్థలతో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది అంతేకాకుండా, సంబంధిత వ్యక్తులయొక్క సమాచారాన్ని ఇచ్చిన వారికి రహస్యంగా, 25 లక్షల రూపాయలు రివార్డు ప్రకటించడం జరిగిందని మీద్వారా తెలియచేస్తున్నాను . ఈరోజు ఐఎస్ఐ . ఉగ్రవాద సంస్థల ద్వారా ఈ రాష్ట్రంలో దాదాపు 1982 నుంచి ఈ కార్యకలపాలు అమలు అయ్యాయి . 8 సంవత్సరాల నుంచి హైదరాబదు నగరంలో 1- 2

ప్రాంతాలలో తెలంగాణా జిల్లలలో ప్రేరేపిత ఉగ్రవాదులు హింసాత్మక సంఘటనలకు పాలుపడుతున్నారు . జమ్మూ కాశ్మీర్ లిబరేషన్ ఫ్రంటు కార్య కలాపాలు మొట్టమొదటిసారిగా బట్టబయలు అయ్యాయి . జంటనగరాల్లో, ఇప్పటివరకు 1982 నుంచి మొత్తం 17 కేసులు నమోదు అయ్యాయి . ఇందులో 101 నిందితులను పోలీసులు పట్టుకున్నట్లు రికార్డులు చూపుతున్నాయి . ఇప్పటివరకు, 94 మందిని అరెస్టు చేయడం జరిగింది . పరారీలో వున్న వారి ఆచూకి ఇప్పటివరకు తెలియదని రిపోర్టులు తెలియచేస్తున్నాయి . 13 మంది నిర్దోషులుగా వున్నారు . ముగ్గురికి శిక్షలు పడ్డాయని తెలుస్తుంది . నేను ఏమని అంటాను అంటె, మొత్తం 16 మందిలో 13 మంది నిర్దోషులను పట్టికొట్టారని కేసులు పెట్టారు . ఆకేసులు చేసేటప్పుడు జాగ్రత్తగా చేయవలసిన అవసరం వుంది . వీరు నింధితులని తెలుసు . ఈరోజుకు 27 మంది పేలుళ్ల కేసులో జేలులో వున్నట్లుగా వివరాలు వున్నాయి . పోలీసుల ఎన్‌కౌంటరులో ఇప్పటివరకు 7 మంది మాత్రమే చని పోయారు .

మ. 12.00

1992 సెప్టెంబర్ 12న జె.కె.ఎల్.ఎఫ్ తీవ్రవాదులు ఇంటలిజెన్స్ అడిషినల్ ఎస్. పి కృష్ణప్రసాద్‌ను, అతని గన్‌మ్యాన్‌ను కాల్చి చంపారు. 1993లో ఒక అర్ధరాత్రి హుమయూన్‌నగర్ పోలీస్‌స్టేషన్ మీద ఉగ్రవాదులు బాంబుదాడి చేశారు. వెంటనే సెప్టెంబరు 9వ తేదీన సికింద్రాబాదు రైల్వే రిజర్వేషన్ కాంప్లెక్స్ మీద బాంబులు పేల్చి ఇద్దరు అమాయకులను బలి తీసుకున్నారు. అక్టోబరు 22న నాంపల్లిలో మదీనా వద్ద బాంబు వేసి అమాయకులను బలి తీసుకున్నారు. ఈ నాలుగు సంఘటనలలో 11 మందిని నిందితులుగా పోలీసులు గుర్తించి, 10 మందిని అరెస్టు చేశారు. 1993 నవంబరులో బాంబులు వేయాలని ప్రయత్నించిన 12 మందిని అరెస్టు చేశారు. ఇప్పటికి కూడా అనేక మంది పోలీసులకు దొరకకుండా తప్పించుకుని తిరిగే పరిస్థితి ఉంది. కోయంబత్తూరు తరహా కుట్ర కేసులో జగిత్యాలలో 6.4.2000 న ఐఎస్ఐ ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన ఇండియన్ ముజహదీన్ –ఐఎంఎం కమాండర్ అజాంగోరీ అలియాస్ ఇబ్రహీం ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. 300 మంది మిలిటెంట్స్ పేర్లు ఆయన డైరీలో ఉన్నాయని సమాచారం వచ్చింది. నా ఉద్దేశంలో దీని విషయంలో మనం రాజకీయాలను ప్రక్కకు పెట్టవలసిన అవసరం ఉంది. ఇటీవల జరిగిన పేలుడు సంఘటనలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలు అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. నేను అనేది దేశ ఐక్యతకు భంగం కలిగే పరిస్థితికి, దేశ భద్రతకు భంగం కలిగే పరిస్థితిలో కూడా రాజకీయాలు జొప్పించడం మంచిది కాదు. నేను ఒక పార్టీని అనడం లేదు. కాంగ్రెస్ కానీ, తెలుగుదేశం కానీ, బిజెపి కానీ ఎవరైనా సరే ఇటువంటి విషయాలలో రాజకీయాలు చేయడం అంటే ఇంతకంటే దురదృష్టకర సంఘటన మరొకటి ఉండదు. మనమంతా ముక్త కం ఠంతో ఖండించవలసిన పరిస్థితి ఉంది. ఐఎస్ఐ కార్యకలాపాలను అంతం చెయ్యడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఐఎస్ఐ పాకిస్తాన్ ప్రేరేపిత సంస్థల ద్వారా ఇప్పటి వరకూ మన భారతదేశం మొత్తం మీద జరిగిన నష్టాన్ని ఒకసారి పరిశీలిస్తే, ఇప్పటికి దేశంలో 29,151 మంది హత్యకు గురి అయినారు. హత్యగావించబడిన భద్రతా దళాల సిబ్బంది 5,101. ఇప్పటి వరకూ జరిగిన పేలుడు సంఘటనల సంఖ్య 4730. నిర్వాసితుల సంఖ్య 2,78,601. ప్రయివేటు, ప్రభుత్వ ఆస్థుల నష్టం రు. 2000 కోట్లు. భద్రతా సంబంధ వ్యయం, బాధితులకు నష్టపరిహారం, నిర్వాసితులకు చేసిన వ్యయం, సరిహద్దుకు కంచె వేయడానికి, ఉగ్రవాద విధానాలకు వ్యతిరేకంగా స్థానికంగా దళాలను ఏర్పాటు చెయ్యడానికి అయిన ఖర్చు ర్లు 18,500 కోట్లు. అంతర్జాతీయ భద్రతా విధానాలపై సైనిక, అర్థసైనిక నియుక్తి కోసం ఐయిన అంచనా వ్యయం ర్లు 46 కోట్లు. ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాలలో ఆర్థిక కార్యకలాపాల వల్ల జరిగిన విచ్ఛిన్నం లెక్కలేనంతగా ఉంది. దొంగచాటుగా భారతదేశంలోకి చేరవేయబడిన ఆటోమేటిక్ అత్యాధునిక ఆయుధాల సంఖ్య 61,900. ఇందులో 47,705 మాత్రం స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తున్నది. భారీ విస్ఫోటక శక్తి గల పేలుడు పదార్థాలు ముఖ్యంగా ఆర్.డి.ఎక్స్ ఇప్పటి వరకు మన దేశంలో చేరవేయబడిన క్వాంటిటీ 51,810 కిలోలు. అందులో 43,700 కిలోలు భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఐఎస్ఐ నాలుగు స్థూల విధాన లక్ష్యాలను పెట్టుకుంది. అతి తక్కువ ఖర్చుతో కాశ్మీర్ సమస్యను నిరంతరం కొనసాగేలా చూడడం . పాకిస్తాన్ ఆమోదిత షరతులకు సమస్య పరిష్కారం అయ్యేట్లు వత్తిడి చేయడం . పాకిస్తాన్

మన దేశంతో యుద్ధ చెయ్యాలంటే రోజుకు ర్లు 1000 కోట్లు ఖర్చవుతుంది దాదాపుగా 10 రోజులు చెయ్యాలంటే ర్లు 10,000 కోట్లు ఖర్చవుతుంది. ఆట్లా కాకుండా ఇటువంటి ఉగ్రవాద సంస్థలను పెట్టి, ముస్లిం యువకులను, పేద యువకులను ఎంకరేజ్ చేస్తే మొత్తం ఖర్చు రు. 100 కోట్లు సుమారుగా పెడితే సులభంగా భారతదేశాన్ని విచ్ఛిన్నం చెయ్యవచ్చు. శక్తిహీనం చేసే అవకాశం ఉంటుంది. ఇదే పాకిస్తాన్ ఐఎస్ఐ ఉద్దేశం . అందువల్ల అతి తక్కువ ఖర్చుతో ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. రెండోది, లొసుగులను ఆసరాగా చేసుకుని భారతదేశ జాతీయతా సంకల్పాన్ని, పటిష్టమైన శక్తిని బలహీన పరచి, వేయి ముక్కలుగా చేయాలనే విధానం ఉంది. మూడవ కార్యక్రమంగా ఈ ప్రాంతాలలో పాతుకుపోయి, భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా ఎదగకుండా చెయ్యడం . సరిహద్దు రాష్ట్రాలను బలహీన పరచడం . ఈ విధంగా లక్ష్యాలను పెట్టుకున్నారు. వారి కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ఎట్టి పరిస్థితులలోను మనం దీనిపై స్పెషల్ వింగ్ పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ఇంద్రసేనారెడ్డిగారు అన్నారు. దీనికి ఫెసిలిటీస్ ఉండాలి. స్టేట్‌వైడ్ నెట్‌వర్కింగ్ ఉండాలి. సఫిషియెంట్ ఫండ్స్, వెహికిల్స్ ఇవ్వాలి. మన అర్థిక పరిస్థితి ఎట్లా ఉన్నా, దీని మీద ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఎంత ఖర్చయినా రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడరాదు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సహాయం తీసుకోవలసిన అవసరం ఉంది. వీరప్పన్ విషయం గోటితో పోయే దానికి గొడ్డలి అవసరం అయినట్లుగా వచ్చింది. ఆ రెండు రాష్ట్రాలు అశ్రద్ధ చేసినందువల్లనే ఈ రకంగా మారింది. పెద్ద ఇష్యూ అయింది. ఈ విషయాన్ని సీరియెస్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది. స్పెషల్ వింగ్‌కు ఇంటెలిజెన్స్ బ్యూరోతో కాంటాక్ట్ ఉండే ఏర్పాటు చెయ్యాలి. పాకిస్తాన్ నుంచి అనేక విధాలుగా వీసా మీద వచ్చి, ఇక్కడే సెటిల్ కావడం జరుగుతోంది. ఆ రకంగా సెటిల్ అయి, ఇక్కడుండే యువకులను లోబరుచుకుని, ట్రెయినింగ్ ఇచ్చి, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఈ రకంగా వీసాల మీద వచ్చి, ఉంటున్న వారి మీద ట్రాకింగ్ కూడా చెయ్యాలి. అన్ని పట్టణ ప్రాంతాలలో కానీ, గ్రామీణ ప్రాంతాలలో కానీ స్థానికంగా ఎస్టాబ్లిష్‌మెంట్స్ ఉన్నాయి. విఏవోలు, తలారులు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్‌స్టేషన్స్ ఉన్నాయి. ఏ పరిస్థితులలోనయినా స్థానికేతరులు వస్తే , వారి వివరాలు తీసుకుని, రిజిస్టర్స్ మెయిన్‌టెయిన్ చెయ్యవలసిన అవసరం ఉంది. ఆ విధంగా ఐఎస్ఐ కి సంబంధించిన వారు పాకిస్తాన్ నుంచి వచ్చి, ఇక్కడ సెటిల్ అవుతున్నారు. కనుకనే దీనికి ఎక్సర్‌సైస్ చెయ్యవలసిన అవసరం ఉంది. మన దేశ ఐక్యతకు అందరం కలసి రాజకీయాలకు అతీతంగా పోరాడవలసిన అవసరం ఉంది. ఎప్పుడైనా ఒక సమస్య వస్తే పోలీసుకు ఫ్రీడం ఇవ్వాలి. వారు డేరింగ్‌గా ఇన్వెస్టిగేట్ చేసి, కారకులను అరెస్టు చేసి, శిక్షించడానికి వారికి ఫ్రీ హ్యాండ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. అట్లా కాకుండా ఒకరి మీద ఒకరు అనవసరంగా ఆరోపణలు చేసుకుని, పోలీసు శాఖను ఇబ్బందులకు గురి చేసే పరిస్థితి రాకూడదు. ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు శాఖ ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టడానికి తీసుకున్న చర్యలను మనందరం అభినందించవలసిన అవసరం ఉందని చెబుతూ, సెలవు తీసుకుంటున్నాను.

ము.12.10

Ms. DELLA GODFRAY (Nominated) : Hon'ble Chairman Sir, today we are discussing a very importnt topic on the I.S.I. activities. As we all know the Christian community is very concerned , they have been put to great anxiety in the last year -- starting of with the problems in the north east and unfortunately it has also come to our state and to our neighbouring Karnataka state. The recent bomb blasts have further broadened fear in the community. The State has witnessed bomb blasts at Vikarabad, Tadepalligudem, Ongole and at Machilipatnam. At Machilipatnam when a Christian Evangelist was conducting a prayer meeting an unidentified person had walked to the dais and while interrupting the speaker asked that he wanted a glass of water. The speaker has told him to go to the side and take a glass of water with the help of volunteer. This was nothing but a pretext of the unidentified person who left behind an unidentified bag near the dais which had a bomb in it. This has caused great tention at that time. After this incident two more bomb blasts took place in one of the mosques at Guntur.

Basically, the I.S.I. has taken control spreading the terrorism here and creating fear amongst the Christian community. They are placing bombs in the churches after the services are over or some times

they are planting them in the evening. Now, all the churches are put on alert wherein the main door was open for the church services and side doors had to be closed. At times, the people are fearing and asking as to why this has to happen.

As we all know the Christians constitute three per cent of the population in this country. They have done service to India more than their numbers; whether it is in education or in medical field. In India the christian institutions comprise nearly 25%. When it comes to medical facilities, the christian community as a minority have never gone back. They have gone to the places where people have apprehensions to open medical institutions such as primary health centres. They have reached out to people in villages in interior places where there was no access to any medical aid to any of the people in the rural areas. This has happened throughout the country, whether it is in Madhyapradesh or in Bihar or in Andhra Pradesh or in Karnataka. Wherever it is, the christians have gone forth with the spirit of service. There had never been a time when any one who has approached a christian organisation to come in assistance for setting up a hospital, old age home or an educational institution and put to disappointment. The christians have done their best to raise funds for the good cause. It is extremely unfortunate that christians have been made as a target by this I.S.I. and Deendar Anjuman activists. They have basically come here to interefere and camouflage their own activities.

Just now, many Hon'ble Members have spoken on this subject. I think it is of paramount importance that the Government takes a very serious view of such activities, which are going on. The people who are involved with the I.S.I. have spread all over and it has to be very important to check as to where from these people are entering and leaving the country. These people have also caused bomb blasts in the churches of Karnataka while the church services were going on. So the Christians were put to grave concern and they have to be reassured as their services in this country are very important. We need the christian assistance here and they will never go backward. They will come forward to assist the needy people. These attacks have been made on us, as I said was due to camouflage.

These exits and entries into the country should be taken particular cognizance of. It could be either at Delhi or at various other places where they enter through airports. There should be strict vizil on every person whoever comes from such countries which are encouraging terrorism in India. We have an international airport in Hyderabad too and there is every possibility of entering such people in Hyderabad to cause trouble in the state. It is also important for the Passport Authority to give serious view on the passports being issued here.

Before becoming a legislator, I worked as travel professional. Then also a great number of people here used to approach for duplicate passports and this is one way of getting documents by the terrorists. The terrorists are using these kinds of documents and they are transfering different people on this kind of documents from one country to the other. Therefore, this aspect also must be given a particular attention by the Government.

Secondly, the Home Department after detecting a large number of I.S.I. cases in the state must seriously look into the matter and set up a separate cell for initiating immediate action. The Deendar Anjuman has caused great concern, the trained people of that institution have spread all over the city and different parts of the state. They are just creating fear amongst the people. The Government must compulsorily find ways of nipping it right now. Since it is causing grave concern, we have to find ways of solving this problem.

Our Hon'ble Chief Minister has been the first one who has come forward to condemn the bomb blasts. He has also immediately visited the churches where the bomb blasts have occurred, for which our community has appreciated him. The Chief Minister of Karnataka inspected the sites of bomb blasts that took place in Karnataka many hours late but our Hon'ble Chief Minister has taken immediate action for which our Christian community appreciate him.

When this type of incidents are going on, the Government has to put a thorough vigil at every possible inlet and outlet of the country. The Government has to take every possible effort to curb such activities and also ban such terrorist groups, which perhaps are causing so much of unrest in the State.

We should not leave any stone unturned. India has been a secular country and various religious people viz., Hindu, Islam, Christian, Parsi and Sikhs etc., are peacefully living together. We should immediately stop such fundamentalist activities, acts of violence and terrorism. The Government must immediately act on such people who are trying to promote fear and terrorism in our State and should give assurance to the minorities that such activities will be curbed. The Government has to take a very serious view on this matter. I thank you for giving me this opportunity.

మ.12.20

డాక్టర్ కె. లక్ష్మణ్ : అధ్యక్షా, ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా సంభవించినటువంటి బాంబు పేలుళ్లు అందరినీ కలచివేసిన విషయం వాస్తవం . భారతీయ జనతా పార్టీ ఆనాడు కూడా స్పష్టంగా చెప్పింది . ఈరోజు కూడా ఆ పేలుళ్ల విషయంలో నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నాము. ప్రార్ధనా స్థలాలు చర్చ్‌లు అయినప్పటికీ, మసీదులు అయినప్పటికీ, ఆలయాలు అయినప్పటికీ వాటిని పరిరక్షించవలసిన బాధ్యత మనందరి మీద వుంది. బాంబు పేలుళ్లు మొదటగా సంభవించిన వికారాబాద్ సంఘటన మొదలుకొని మరుసటి రోజు నుండి దాన్ని రాజకీయంగా వాడుకోవడానికి ఏవిధంగా కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నం చేశాయో మనందరికి తెలుసు. రాజకీయలబ్ది పొందడం కోసం ఈ బాంబు పేలుళ్ల వెనుక ఆర్‌యస్‌యస్ హస్తం వుందనో, సంఘ పరివార్ హస్తం వుందనో కాంగ్రెస్ పదేపదే చెబుతూ వస్తూ వుంది. కానీ భారతీయ జనతాపార్టీ మొదటిరోజు నుండి కూడా చాలా స్పష్టంగా ఇందులో ఐయస్ఐ హస్తం వుందని చెప్పడం జరిగింది. మతాన్ని రెచ్చగొట్టి ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించడానికి ఆ విధంగా పాకిస్తాన్‌కు అనుకూలంగా వ్యవహరించే వ్యక్తుల , శక్తుల యొక్క పాత్ర వుందని కేంద్ర హోం శాఖ సహాయమంత్రి విద్యాసాగరరావు గారు మొదటి రోజు నుండి చెబుతూనే వున్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం దీని వెనకాల ఐయస్ఐ కాదు, ఆర్‌యస్‌యస్ మాత్రమే వుందని చెబుతూ వుంది. ఆర్‌యస్‌యస్ గురించి ఇంద్రసేనారెడ్డిగారు చాలా స్పష్టంగా చెప్పారు. ఆర్‌యస్‌యస్ పూర్తి అర్థం రెడీ ఫర్ సెల్ఫ్‌లెస్ సర్వీస్ అని. ఇది దేశ భక్తిగల సంస్థ. ఆ సంస్థ ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఏ ఉత్పాతం జరిగినా వానలు వచ్చినా, వరదలు వచ్చినరా, ఎవరికి ఏ ఇబ్బందులు వచ్చినా సహాయం చేసే సేవాదృక్పథం గల సంస్థ. ఈయొక్క రాజకీయ పార్టీలకు ఐయస్ఐ మీదున్న విశ్వాసం, నమ్మకం దేశభక్తి గల సంస్థ అయిన ఆర్‌యస్‌యస్ మీద లేకపోవడం విచారకరం . ఆవిధంగా మతాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందుతూ మతపరమైన రంగు పులమడానికి ప్రయత్నం చేసిన సంఘటనలు గతంలో కూడా అనేకం చూశాము . ఈ సంఘటనలను ఆసరాగా చేసుకొని , రాజకీయ అస్థిరత్వాన్ని ఈ రాష్ట్రంలో సృష్టించే వ్యక్తులకు, సంస్థలకు ఊతం యిచ్చేవిధంగా కాంగ్రెస్ వారు మాట్లాడడం చాలా బాధాకరమైన విషయం . ఆరోజు నాయకులు చాలా స్పష్టంగా ఒక సంవత్సర కాలంలోనే ఈ ప్రభుత్వం పడిపోతుందని చెప్పారు. ప్రభుత్వాన్ని పడగొట్టే సంస్థలకు ఊతం యిచ్చే రీతిలో ప్రకటనలు యివ్వడం, తాము అధికారంలోకి వస్తే పోలీసుల అంతు చూస్తామనడం, ఈ రకంగా పోలీసులను కూడా నిర్వీర్యం చేయడానికి ప్రకటనలు చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ మతతత్వ పార్టీ అని బురద చల్లడానికి మొదటి నుండి ప్రయత్నం చేశారు. ' గోబెల్స్ ప్రచారం ' లాగా కొన్ని మతాలకు వ్యక్తులకు బిజెపి వ్యతిరేకం అని ప్రచారం చేసినప్పటికీ ఈ రోజు ప్రజలు విశ్వసించడం లేదు. భారతీయ జనతాపార్టీ అందరికీ న్యాయం చేయడంలోనే బలం వుంది, ఒక్కరికి కూడా అన్యాయం జరగకూడదు అనేదాన్ని బలంగా విశ్వసిస్తోంది. ఈ దేశంలోని అందరినీ, కుల మతాలకు అతీతంగా , రాష్ట్ర ప్రాంతాలకు అతీతంగా అందరూ ఒకటే అనే భావంతో చలామణి అవుతూ వుంటే, ఏవిధంగా అయినా సరే ఈ దేశంలోని అరాచక శక్తులు పాకిస్తాన్‌లో శిక్షణ పొంది ఈ రాష్ట్రంలో అల్లర్లు సృష్టించడానికి కారకులు అవుతూ వుంటే , అటువంటి శక్తులను అన్ని పార్టీలు కలిసి ఐసొలేట్ చేయవలసింది పోయి ప్రోత్సహించడం విచారకరం . అటువంటి విధానాలను నిర్ద్వందంగా ఖండించవలసింది పోయి , వారికి అనుకూలంగా ప్రకటనలు యివ్వడం రాష్ట్ర ప్రజలకు మనస్తాపం కలిగించింది. ఒక వైపు రాష్ట్ర ప్రజలు తీర్పు యిచ్చి ఒక సంవత్సరం గడువు కూడా పూర్తి కాకముందే , ఒక సంవత్సరం ముందే ఈ ప్రభుత్వం పడిపోతుందని

చెప్పడం జరిగింది. బాంబు పేలుళ్ల సంఘటనలను ఆసరాగా చేసుకొని రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నం చేసిన సంఘటనలు ప్రజలు మరచిపోలేకుండా వున్నారు. గుంటూరులో బాంబు పేలుడు సంఘటన జరుగుతే మరుక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి అక్కడకు వెళ్లి మత నాయకులను పరామర్శించి సంఘటన పూర్వాపరాలను తెలుసుకొని తగు చర్యలు తీసుకుంటామని హామీ యివ్వడం జరిగింది. కానీ కొంతమంది రాజకీయ నాయకులు మతం ముసుగులో అక్కడకు వెళ్లి ఆ సంఘటను ఖండించగపోగా , ఆ సంఘటన వెనుక వున్న వ్యక్తులను పట్టుకోవలసిందిగా డిమాండ్ చేయకపోగా 'మీరు వెంటనే కేంద్రంలో వున్న బిజెపికి మద్దతును ఉపసంహరించుకోండి ' అని డిమాండ్ చేయడం జరిగింది . ఆ విధంగా జరిగిన సంఘటనకు, చేసిన డిమాండ్‌కు పొంతన లేకుండా వారి రాజకీయ స్వార్థం కోసం ఆ రకంగా చేయడం జరిగిందనేది స్పష్టం అవుతోంది. ఈనాడు ఐయస్ఐ శక్తులు ఈ రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో స్థావరాలను ఏర్పాటు చేసుకొని పాకిస్థాన్‌లో శిక్షణ పొందడానికి కారణం ముస్లింలలో వున్న పేదరికం, అమాయకత్వం . వాటిని అరికట్టవలసిన గురుతర బాధ్యత ప్రభుత్వం పైన వుంది. ముస్లింలలోని నిరక్షరాశ్యత, పేదరికానికి కారణం రాష్ట్రాన్ని, ఈ దేశాన్ని గతంలో పాలించిన పార్టీలు కాదా అని అడుగుతున్నాను. మైనారిటీస్‌ను కేవలం ఓటర్లుగా పరిగణించి , రాజకీయ లబ్ధి పొంది , ఎన్నికల అనంతరం వారిని విస్మరించి, ఆరకం రాజకీయాలకు పాల్పడిన రాజకీయ పార్టీలకు కనువిప్పు కావలసిన అవసరం ఎంతయినావుంది . ముస్లింలలోని నిరక్షరాశ్యతకు, పేదరికానికి వీరు బాధ్యులు కాదా అని ప్రశ్నిస్తున్నాను . వీరిలోని పేదరికాన్ని, అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని ఈరోజు పాకిస్తాన్ వీరికి డబ్బు ఎర చూపించి, శిక్షణ యిచ్చి , భారతదేశంలో అరాచకాన్ని సృష్టించడానికి , భారతదేశాన్ని మళ్లీ విభజించడాదనికి ఏరకంగా కుట్ర చేస్తున్నదో, దాని పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించి , కఠినంగా వ్యవహరించి వారిపట్ల తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది .

మ.12.30

ఈ రోజు చర్చిల్లో, ఆలయాల్లో, మసీదుల్లో , సాక్షాత్తూ తిరుమల కొండపైన ఉన్న దేవాలయాన్ని పూర్తిగా పేల్చివేయాలని చెప్పి కుట్ర పన్నుతున్నట్లుగా ప్రభుత్వమే స్పష్టం చేసింది. ఆ విధంగా భయానక వాతావరణాన్ని ఈ రాష్ట్రంలో సృష్టించడానికి ఏ సంస్థలు అయితే ప్రయత్నం చేస్తున్నాయో, మరి అటువంటి సంస్థలకు ఎవరు ఆశ్రయం కల్పిస్తున్నారో, ఎవరి అటువంటి సంస్థలకు చేయూత ఇస్తున్నారో వారందరిని వెలికి తీయవలసిన గురుతర బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది.

రాజకీయాలకతీతంగా ఈ సంస్థలను ప్రోత్సహిస్తున్న వ్యక్తులను, శక్తులను ఆర్థికంగాగాని, ఇతరత్రా గాని ఐడెంటిఫై చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. వారిని బహిర్గతం చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కరడు గట్టిన మతోన్మాది అయిన అజంఘోరీ జగిత్యాల లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించినపుడు , ఆ జిల్లా పోలీసులు అతన్ని అక్కడ ఖననం చేయడానికి ముస్లిం సోదరులను ఒప్పించడానికి ప్రయత్నిస్తే అక్కడ ఉన్నటువంటి ముస్లింలు నిర్ద్వంద్వంగా, బాహాటంగా తోసిపుచ్చిన , వ్యతిరేకించిన సంఘటనలు నేను గుర్తుచేస్తున్నాను. ఆ విధంగా జాతీయ భావాలతో, ఈ జాతి కోసం పనిచేసే మైనార్టీలు కూడ ఈ ఐ.ఎస్.ఐ . కార్యకలాపాల పట్ల విసిగి చెంది ఉన్నారు. కాబట్టి ప్రభుత్వం ఇటువంటి సంస్థల పట్ల , అనేకమంది అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటున్న ఈ సంస్థల పట్ల ప్రభుత్వం కఠినమైన, పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దీని కొరకు ప్రత్యేకంగా ఒక సెల్‌ను ఏర్పాటు చేసి, వారి యొక్క పుట్టుపూర్వోత్తరాలను, బయటకు తీయవలసిన అవసరం ఉంది. దీన్‌దార్ అంజుమన్ వంటి సంస్థలు రాష్ట్ర రాజధానిలో చేస్తు న్న అరాచకాలు గమనించకపోవడం విచారకరం . బెంగళూరులో జరిగిన సంఘటన వల్ల , అక్కడ వ్యాన్‌ను పేల్చడానికి ప్రయత్నించడం వల్ల వాస్తవాలు బయటకు రావడం జరిగింది. దానిని ఆధారంగా చేసుకుని మన రాష్ట్రంలో కూడ కొంత మందిని పట్టుకోవడం జరిగింది. అయితే ఈ రాష్ట్రంలో జరుగుతున్న ఐ.ఎస్.ఐ. అరాచకాలను పట్టుకోవడంలో పోలీసులు గమనించకుండా, వ్యవహరించిన తీరు మాత్రం చాలా బాధాకరమైన విషయం . అంతేకాకుండా కొంతమంది పాకిస్థానీయులు వీసా గడువు తీరిన తరువాత కూడ రాష్ట్రంలో ఉండి అల్లకల్లోలు సృష్టిస్తున్నారు.

ఈ విధంగా ఈ నగరంలోనే కాకుండా, ప్రశాంత వాతావరణం ఉండే కోస్తా ఆంధ్రలో కూడ ఇటువంటి కార్యక్రమాలకు బీజం వేస్తున్నారు. అంటే ఈ రాష్ట్రాన్ని అతలాకుతలం చేయడానికి కుట్ర పన్నుతున్న విషయాన్ని ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉందని నేను మీ ద్వారా ఈ ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. కాబట్టి ఇటువంటి సంస్థలపై గట్టి నిఘా వేసి, ఒక ప్రత్యేక పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా పోలీసులకు కావలసిన ఆధునిక పరికరాలు సమకూర్చి, వారికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చి, ఇటువంటి సంఘ విద్రోహ సంస్థల పట్ల కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. విద్రోహకర శక్తుల వద్ద ఉన్న ఆధునిక పరికరాలు, కమ్యూనికేషన్స్ సిస్టమ్స్‌కు ధీటుగా పోలీసు వ్యవస్థను కూడ తీర్చిదిద్దినట్లయితే ఇటువంటి సంస్థల కార్యకలాపాలను ధీటుగా ఎదుర్కొనవచ్చును. తద్వారా అసాంఘిక శక్తులను కఠినంగా శిక్షించాలని బి.జె.పి. ప్రత్యేకంగా డిమాండ్, చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్(తాడికొండ): అధ్యక్షా, అనాదిగా మతసామరస్యానికి, అదే మాదిరిగా లౌకిక వాదానికి భారతదేశం ప్రతీకగా నిలిచిందని మనవిచేస్తున్నాను.

మనందరికి తెలుసు ఈ దేశంలో విభిన్న మతాలున్నాయి. విభిన్న భాషలు మాట్లాడే ప్రజలున్నారు. విభిన్న సంస్కృతులున్నాయి. విభిన్న ఆచారవ్యవహారాలు పాటించే ప్రజలున్నారు. ఆ విధంగా అన్నీ ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వంగా అందరూ కూడ కలిసి ఉండి లౌకికతత్వానికి మారుపేరుగా నిలిచారని మరొక్కసారి మీకు గుర్తు చేస్తున్నాను. అయితే మనందరం గమనించవలసిన విషయం ఏమిటంటే ప్రతి మనిషికి బ్రతకడానికి కూడు, గుడ్డ, నీరు ఏ విధంగా అయితే అవసరమో, శాంతిసామరస్యానికి అభివృద్ధి పథం కూడ అదే మాదిరిగా అవసరం అనే సంగతి ఒకసారి దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఏ మతం అయినా, ఏ మత ధర్మం అయినా అహింసా వాదాన్ని సమర్థిస్తూ, పరమత సహనాన్ని కోరుకుంటాయి. అదే మాదిరిగా ఈనాడు ప్రజలందరూ కూడ ఈ అరాచకత్వాన్ని ద్వేషిస్తున్న సంగతి మనమందరం మరచిపోకూడదని చెప్పి ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

ఈ సందర్భంగా నేను ప్రత్యేకంగా మనవి చేసేదేమిటంటే, రాజకీయపార్టీలు ఈ మతతత్త్వాన్ని విడనాడాలి, మతతత్త్వానికి అతీతంగా రాజకీయ పార్టీలు వ్యవహరించి నపుడే , ప్రభుత్వంతో వాళ్లు మన:స్ఫూర్తిగా సహకరించినపుడే, ఈ అసాంఘిక శక్తులు యొక్క ఆటలు కట్టించడం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

లౌకిక వాదానికి మారుపేరుగా ఉన్న ఈ దేశంలో వివిధ మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కొన్ని ఫండమెంటలిస్ట్ సంస్థలు మతం ముసుగులో సృష్టిస్తున్న సంఘటనల్ని మనం ప్రత్యక్షంగా చూశాం . ఈ రాష్ట్రంలో మే 21వ తేదీ నుండి జూలై 8వ తేదీవరకు అనేక ప్రాంతాల్లో ప్రార్థనామందిరాలను కూల్చడం గాని, బాంబులు పేల్చడం గాని జరిగింది . మచిలీపట్నంలో గాని, గుంటూరు లో మసీదును బ్లాస్ట్ చేయడం ద్వారా గాని దీన్‌దార్ అంజుమన్ సంస్థ వివిధ మతాల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేసిన సంగతి నేను గుర్తు చేస్తున్నాను. ఇటువంటి సంఘటనలు జరిగినపుడు, ప్రజలకు విపత్తు కల్గినా, ప్రజల మనోభావాలు దెబ్బతిన్నా, వెంటనే ముఖ్యమంత్రి అక్కడకు వెళ్లి వాళ్లతో మాట్లాడి మతనాయకులతో మాట్లడి మత సామరస్యానికి కృషి చేస్తున్న సంగతి ఈ సందర్భంగా మరచిపోకూడదని మనవి చేస్తున్నాను.

మతనాయకులతో మాట్లాడి అటు మతసామరస్యానికి తోడ్పడుతూ, ఇటు జిల్లా పోలీసు యంత్రాంగంతోనూ, జిల్లా అధికార యంత్రాంగంతోనూ వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అనేక రకాలైన జాగ్రత్తలు ఈ ప్రభుత్వం తీసుకుంటున్న సంగతిని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

నిన్న, మొన్న కూడ కొన్ని వార్తలు వస్తున్నాయి. ఏయిర్ ఫోర్స్ వాళ్లు ఇద్దరు ముగ్గురు వ్యక్తులను పట్టుకోగా, వారి నుండి కొన్ని కఠిన వాస్తవాలు రాబట్టడం జరిగింది. అది ఏమిటంటే, ఈరోజు బాగా అభివృద్ధి పథంలో ముందుకు పోతున్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు అధిక మొత్తంలో విదేశీ పెట్టుబడులు వస్తున్నాయి. వాటిని నిరోధించాలంటే, ఇటువంటి భయానక వాతావరణాన్ని ఈ రెండు రాష్ట్రాల్లో సృష్టించాలనే కుట్రకు పాల్పడుతున్నారని చెప్పారు. దీన్‌దార్ అంజుమన్ సంస్థకు చెందిన, పాకిస్థాన్‌లో శిక్షణ పొందిన జియా ఉల్ హసన్ విజయవాడలో పట్టుబడటం జరిగింది. దీనికి సంబంధించిన ఏజెంట్స్ ఎవరెవరో అతను చెప్పడం జరిగింది. ఇందాక మెన్షన్ చేసినట్లుగా మన రాష్ట్రానికి అధిక మొత్తంలో ఫారెన్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ముఖ్యంగా క్రైస్తవ దేశాల నుండి వస్తున్నాయి కాబట్టి, ఇక్కడి ప్రభుత్వానికి, క్రైస్తవుల మధ్య విభేదాలు సృష్టించి, తద్వారా విదేశీ పెట్టుబడులు రాకుండా నిరోధించాలన్నదే ధ్యేయంగా పెట్టుకున్నారు. అటువంటి సంస్థల మీద కఠినమైనటువంటి చర్యలు ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని నేను మనవి చేస్తున్నాను.

మ.12.40

మరీ ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వం మత సామరస్యానికి కట్టుబడి ఉంది. గతంలో చూశాం, ఒక ముఖ్యమంత్రిని దింపడానికి ఏ విధంగా హైదరాబాదులో మారణకాండలు సృష్టించారో ఈ రాష్ట్ర ప్రజలు మరచిపోరు. అధికార మార్పిడి చేసేదానికి శాంతి పద్ధతులు ఉన్నప్పటికీ మత కల్లోలాలు సృష్టించి, అమాయకుల ఊచకోతకు కారకులయ్యారు.

ఈనాడు మనం గమనిస్తే, ఆనాటి ఎన్.టి.రామారావు గారి హయాములోని తెలుగుదేశం ప్రభుత్వం గాని, ఈనాడు చంద్రబాబునాయుడు గారి హయాములోని తెలుగుదేశం ప్రభుత్వం గాని హైదరాబాదు నగరంలో మత సామరస్యానికి, లౌకిక వాదానికి ప్రతీకలుగా నిలిచాయి. చిత్తశుద్ధి ఉంటే సాధ్యం కానిది లేదు. అయితే ఈ రాష్ట్రం ఏర్పడ్డాక ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలోనే హైదరాబాదు నగరం మత కల్లోలాలకు అతీతంగా నిలిచింది. ఈ వాస్తవాన్ని తమ దృష్టికి తెస్తున్నాను. అదే మాదిరిగా ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వ హయాములో ఈ రాష్ట్రంలో దీన్‌దార్ అంజుమన్ కార్యకలాపాలను అరికట్టడమే కాకుండా, ఐ.ఎస్.ఐ. ప్రోద్బలంతో పని చేస్తున్న ఇతర సంస్థల కార్యకలాపాలను కూడా ఉక్కుపాదంతో అణచివేసిన సంగతి గుర్తు చేస్తున్నాను. 1997లో కాశ్మీర్ మిలిటెంట్సు వద్ద శిక్షణ పొందిన ముస్లిం ముజహదీన్ కార్యకర్తని హైదరాబాదులో అరెస్టు చేశారు. 1998లో హైదరాబాదులో మతపరమైన ఊరేగింపులో లస్కర్ కార్యకర్తలను అరెస్టు చేయడం జరిగింది. అదే విధంగా అజాంగోరీ ఐ.ఎస్.ఐ. ఏజెంటుగా ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. అతడు ఎన్‌కౌంటరులో చనిపోయిన సంగతి గుర్తు చేస్తున్నాను. అతని ఎన్‌కౌంటరు తరువాత అతని 12 మంది అనుచరులను అరెస్టు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. రాష్ట్ర ప్రభుత్వం దృఢ చిత్తంతో కఠినంగా వ్యవహరిస్తూ ఈ శక్తులను అరెస్టు చేసింది. ఈనాడు ఐ.ఎస్.ఐ. మద్దతు ఉన్న మిలిటెంటు గ్రూపులను దాదాపు 94 మందిని రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయడం జరిగింది. అదే మాదిరిగా, వాళ్ల దగ్గర నుంచి 25 కేజీల ఆర్‌డిఎక్స్, ఎ కె 47 తుపాకులు, అత్యాధునిక పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అయితే ప్రధానంగా ఒక రిక్వెస్టు చేస్తున్నాను. రాష్ట్రప్రభుత్వం చేస్తున్న కృషికి రాజకీయ పార్టీలందరూ కూడా సహకరించవలసిన అవసరం ఉంది. అప్పుడే మత సామరస్యం కాపాడటానికి, లౌకిక వాదం కాపాడటానికి అవకాశం ఉంటుంది. మత వాదం ముసుగులో ఉన్న ఫండమెంటలిస్ట్ యాక్టివిటీస్‌ను ఉక్కు పాదంతో అణచివేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ముగిస్తున్నాను.

(ప్రేం సింగ్ రాథోడ్ .. హిందీ ...)

'My mission is as that of RSS to fight against Fundamentalists in every shape and form.'

(Hindi)

'Both the British and Congress had followed the policy of 'Divide and Rule' , but the common suffering during the Emergency had cemented Hindu and Muslim ties.'

(Hindi)

SRI T. DEVENDER GOUD: We are talking about ISI Agents. ఇప్పుడిక్కడ ఆర్.ఎస్.ఎస్. చేసిన సేవలు ఎందుకు? Why are you bringing all these issues here? వీటిలో ఉన్నవి చర్చించుకుంటే బాగుంటుంది. శాసనసభను అందుకు వేదికగా వాడుకోవాలి.

CHAIRMAN: We have no dispute about RSS. Why are you now referring about it?

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్(మహరాజ్‌గంజ్) ః-సరే అడుగుతున్నాను, దీన్‌దార్ అంజుమన్ మీద చర్చిస్తున్నాం . అది బయటకు వచ్చింది. ప్రభుత్వానికి మా తరపున సూచనలు ఇస్తాను. ఏమి చేస్తున్నారో మీరు చెబితే బాగుంటుంది. ( హిందీ)

మ .12 .50

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, ఈ మధ్యకాలంలో రాష్ట్రంలోను, దేశంలోని ఇతర ప్రాంతాలలో జరిగిన బాంబు బ్లాస్ట్‌లయొక్క సంఘటనలు మనకు, రాష్ట్ర ప్రజానీకానకి ఎంతో ఆందోళన కలుగజేసిన విషయం మనకందరికీ తెలుసు . ఇప్పుడు కూడా గౌరవన శాసనసభ్యులు చాలా విషయాలు ప్రస్తావనకు తీసుకురావడం జరిగింది.. గౌర శాసనసభ్యులు సర్వశ్రీ ఇంద్రసేనా రెడ్డిగారు,ఎస్ చంద్రమోహన రెడ్డిగారు, లక్ష్మణ రావుగారు, మిస్ గాడ్‌ఫ్రే, పుష్పరాజు గారు, రాథోడ్‌గారు ఈ అంశంపైన చాలా విపులంగా మాట్లాడడం జరిగింది సభ్యులు చాలా ముఖ్యమైన పాయింట్లు రెయిజ్ చేయడం జరిగింది బిజెపి సభ్యులు చాలా విషయాలు ప్రస్తావనకు తెచ్చారు . ఇందులో ఆర్ఎస్ఎస్ సంస్థ గురించి కూడా చెప్పారు సమస్య ఈరోజు ఇతర సంస్థల గురించి కాదు మనకు ఫారిన్ ఏజెన్సీ మన దేశంలో, వివిధ ప్రాంతాల, వివిధ మతాలు, అనేక సంప్రదాయాలున్న మన భారతదేశంలో, డైరెక్టుగా పాకిస్తాన్ మనతో యుద్ధంలో గెలవలేదు కనుక ప్రచ్ఛన్నయుద్ధం ప్రారంభించి వివిధ సంస్థల సహకారంతో, ఈ దేశంలో అల్లకల్లోలాలు సృష్టించాలని పథకం ప్రకారం, చేస్తున్న కుట్రలో భాగంగా, ఈమధ్య కాలంలో చాలా బాంబు బ్లా స్ట్‌లు జరిగిన విషయం మీకు తెలుసు . చాలామంది గౌరవసభ్యులు, ఇంద్రసేనా రెడ్డిగారు కూడా చెప్పారు. 1945 నుండి ఈ కార్యాక్రమాలు జరుగుతున్నాయి . సంస్థ కూడా 1925 లో హైదరాబాదులో స్థాపించబడింది . కర్ణాటకలో మొదట ప్రారంభించబడి, తరువాత హైదరాబాదులో ఎస్టాబ్లిష్ చేయడం జరిగింది . ఇంటిలిజెన్స్ ఏజెన్సీలు ఏమిచేసున్నారు అని ప్రశించారు .

ఈ దీన్‌దార్ -ఎ- అంజుమన్ సంస్థ గురించి పరిశీంచినపుడు ఇది 1925 లో కర్ణాటకలో ప్రారంభమై, 1930 లో హైదరాబాదుకు మార్చబడింది . దీనితో వారు ఇక్కడికి వచ్చిన తరువాత అసిఫ్‌నగర్‌లో దీని హెడ్‌క్వార్టరును పెట్టారు .. వీరు ఈ మధ్యకాలంలో చాలా కార్యక్రమాలు చేపట్టారు . చాలాకాలంగా రాష్ట్రలోనే కాకుండా దేశంలోని ఇతరప్రాంతాలలో కూడా వీరు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది . దీంట్లో సిద్ధిఖి హుస్సేన్ అనేవ్యక్తి చెన్న బసవేశ్వర దీన్‌దార్ అంజుమన్ పేరుగా మార్చి 1952 లో చనిపోయారు . వారి దర్గా ఆసిఫ్‌దగర్‌లో వుంది . దాని తరువాత వారి పెద్ద కుమారుడు జియా

ఉల్ హసన్ అనేవ్యక్తి పాకిస్తాన్‌కు మైగ్రేట్ అయిన తరువాత అక్కడ ఒక సంస్థను స్థాపించి యాక్టివిటీస్ చేస్తున్నారు . ప్రతి సంవత్సరం వారి తండ్రిగారి పేరుమీద జరిగే ఉర్సుకు రావడం అందులో పాలుపంచుకోవడం జరుగుతుండేది . వారి కార్యక్రమాలు ఏ మాత్రం బయటకు రాకుండా చాలా జాగ్రత్తగా చేసుకొనేవారు . వారు సర్వధర్మ మీటింగులు పెట్టడం జరిగేది . చాలా మతాలకు సంబంధించిన మతచర్చలు జరుగుతున్నాయనే అభిప్రాయాన్ని కలుగజేశారు . ఒకసారి శ్రీ బండారు దత్తాత్రేయగారు కూడా ఈ సర్వధర్మ సమావేశాలకు వారు పిలిచినపుడు వెళ్లారు . ఎందుకు చెబుతున్నానంటే, చాలామంది ఈ సంస్థ గురించి తెలియకుండా ఉండేందుకు వారు చాలా జాగ్రత్తగా కార్యక్రమాలు చేసుకొనేవారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను .

మ.1.00

అయితే ఈ మధ్యకాలంలో వారు హైదరాబాదుకు రావడం జరిగింది. 1925, 1930 ప్రాంతాలలో సంస్థను స్టార్ట్ చేసిన తరువాత ఈ మధ్యకాలంలో యాక్టివిటీస్‌ను పెంచారు. ఫలితంగా రాష్ట్రంలోను, దేశంలోను 12 ప్లేసెస్‌లో బాంబులు బ్లాస్ట్ అయ్యాయి. 7 సంఘటనలు ఆంధ్రప్రదేశ్‌లోనూ, 4 సంఘటనలు కర్ణాటకలోనూ, 1 సంఘటన గోవాలో జరిగాయి. అందులో మన రాష్ట్రంలో 4 చర్చిలలో పెట్టారు, అందులో ఒకటి క్రిస్టియన్ కన్‌గ్రిగేషన్ ఎక్కడుందో, అక్కడ పెట్టడం జరిగింది. 1 మసీదులో పెట్టారు, 1 టెంపుల్‌లో పెట్టారు. ఇవన్నీ జరుగుతున్న సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు, మేము, మిగతా పోలీసు అధికారులందరూ కూడా ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ, అధికారులతో సమావేశాలను ఏర్పాటు చేసుకుని ప్రజలను ఎప్పటికప్పుడు ఎడ్యుకేట్ చేస్తూ, ఇది ఇతర సంస్థలు చేసుకుంటున్న వ్యవహారమని, జాగ్రత్తగా వుండాలని ఎప్పటికప్పుడు చెప్పడం జరిగింది.

స్వయంగా ముఖ్యమంత్రిగారు, మేము, గుంటూరుకు వెళ్లి అక్కడ వున్న పరిస్థితిని అంచనా వేసి, అక్కడ ప్రజానీకంలో ఏర్పడుతున్న భయాందోళనలను తొలగించి, వారిని ఎడ్యుకేట్ చేసుకుంటూ ఈ సమస్యలను పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. మొదట్లో 21వ తారీఖున మచిలీపట్నంలో పెట్టారు. అందులో 22 మంది సభ్యులు గాయపడ్డారు. అక్కడ జరుగుతున్న క్రిస్టియన్ సోదరుల సమావేశంలో ఆ బాంబులు పెట్టడం జరిగింది. ఆ తరువాత కృష్ణలంకలోని రామమందిరంలో పెట్టడం జరిగింది. అక్కడ పెద్ద ఇన్‌సిడెంట్స్ జరగకపోయినా బాంబు ఎక్స్‌ప్లోడ్ అవడం జరిగింది.

28వ తారీఖునాడు మెదక్ జిల్లాలో రోమన్ క్యాథలిక్ మిషన్ చర్చ్‌లో పెట్టారు. అదృష్టవశాత్తు అక్కడ ఏమీ ఎక్స్‌ప్లోడ్ కాలేదు. వికారాబాదులో చర్చ్‌లో పెట్టారు. అది పేలలేదు. అది 28వ తారీఖునాడు పెట్టడం జరిగింది. అదేవిధంగా ప్రకాశం జిల్లాలోని ఒంగోలులో పెట్టిన బాంబు పేలింది. కాని అక్కడ కొంత మేరకు చర్చికి నష్టం కూడా జరిగింది. అదే విధంగా తాడేపల్లిగూడెంలోని రోమన్ కాథలిక్ మిషన్ చర్చిలో 8వ తారీఖు నాడు పెట్టడం జరిగింది. అదే విధంగా వాడి, గుల్బర్గాలో 8వ తారీఖునాడు బాంబు పెట్టారు, అది కూడా పేలడం జరిగింది. గోవాలో, 25-6-2000 నాడు గుంటూరు జిల్లాలో వారు బాంబు పెట్టడం జరిగింది. అక్కడకు ముఖ్యమంత్రిగారు కూడా వెళ్లారు, మేము కూడా వెళ్లాము. అక్కడ బాంబును పెట్టిన తరువాత కొంతమంది యువకులు ఆ బస్‌స్టాండ్ అంతా నష్టం చేసారు. రు.1 .80 కోట్ల వరకు నష్టం జరిగింది. చివరిగా బెంగుళూరులో 9-7-2000 నాడు జరిగిన బాంబు బ్లాస్ట్‌లో విషయమంతా బయటకు వచ్చింది. అక్కడ ఇద్దరు చనిపోవడం జరిగింది. మారుతి వ్యాన్‌లో వారు వెళుతూ వుంటే అక్కడ కూడా బాంబు బ్లాస్ట్ జరగడంతో, అక్కడ నుంచి క్లూ దొరకగానే మన రాష్ట్రానికి సంబంధించిన అధికారులందరూ ఇమ్మీడియట్‌గా ఇక్కడి పరిస్థితులను అంచనా వేసి బెంగుళూరు, గోవా వెళ్లారు. అక్కడ, ఇక్కడ జరుగుతున్న ఇన్‌సిడెంట్స్ సిమిలర్‌గా వున్నాయని ఒక నిర్ధారణకు వచ్చారు.

ఒకసారి దీన్‌దార్ అంజుమన్ సంస్థను చూసినట్లయితే, వీరు చాలా భయంకరమైన ప్లాన్ తయారు చేసారు. రాష్ట్రంలోను, దేశంలోనూ అల్లకల్లోలం సృష్టించడానికి ప్లాన్ చేసారు. మాకు ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు 3 బ్యాచెస్‌గా ఏర్పడి, 1991 నుంచి 1994 వరకు లాహోర్‌నుంచి మార్ధాన్ వరకు ట్రైనింగ్ ఇవ్వడానికి తీసుకెళ్లారు. అక్కడ ఈ సంస్థ అధ్యక్షులు వీరితో సమావేశం ఏర్పాటు చేసుకుని, రాకెట్ లాంచర్స్‌ను, ఎ.కె.47 రైఫిల్స్‌ను ఎలా ఉపయోగించాలి, బాంబులు ఎలా తయారు చేయాలని నేర్పించేవారు. అలా 12 నుంచి 17 రోజుల వరకు ట్రైనింగ్ ఇచ్చారు. 4 నుంచి 6 బ్యాచెస్‌గా చేసి వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.

ఆ తరువాత ట్రైనింగ్ కంప్లీట్ కాగానే, వారిని మార్ధాన్ నుంచి లాహోర్ తీసుకువచ్చి ఇండియాకు పంపించడం చేసేవారు. జియా–ఉల్–హుస్సేన్, తన కుమారులతో కలసి అక్టోబరు, నవంబరు 1999లో హైదరాబాదుకు వచ్చారు. వారు 13, 14 తేదీలలో ఒక సమావేశం కూడా ఏర్పాటు చేసారు నూజివీడులో, కాలిక్ జమాల్ ఇంటిలో. అక్కడ చాలామంది అటెండ్ అయ్యారు. మిగతా వారిలో కొందరు, కర్ణాటక, మహారాష్ట్ర, ఇతర ప్రాంతాలనుంచి కూడా మీటింగ్‌కు వచ్చారు. మళ్లీ హైదరాబాదులో 24వ తారీఖున మరొక సమావేశం నిర్వహించారు.

అక్కడ జియా ఉల్ హుస్సేన్, అతని కుమారులు షర్ఫుద్దీన్, ఆదిల్‌పాషా, హైదరాబాదు నుంచి, రెహ్మాన్ బెంగుళూరు నుంచి, బర్కత్ నాంధేడ్‌నుంచి, సుఫీక్ ఇక్బాల్ షోలాపూర్ నుంచి, సయ్యద్ మీర్ సాహెబ్ కర్ణాటక నుంచి, సయ్యద్ హుస్సేన్ గుంటూరు నుంచి, ఇబ్రహిం బెంగుళూరు నుంచి, కాలిక్ జమాన్ నూజివీడు నుంచి, సయ్యద్ మస్తాన్ విజయవాడ నుంచి, అనాసిన్ జమాన్, నూజివీడు నుంచి సమావేశంలో పాల్గొనడం జరిగింది . అక్కడే కృష్ణా జిల్లా డి.సి.సి.బ్యాంకులో వున్న కాలిక్ జమాల్ అనే వ్యక్తిని సౌత్ ఇండియా మొత్తంలో ఈ యాక్టివిటీస్‌ను నిర్వహించడానికి ముఖ్యు డిగా నియమించారు. ఇక్బాల్ అహ్మద్ అనే అతనిని విజయవాడలో, సయ్యద్ మీర్ సాహెబ్ అనే అతనిని కర్ణాటకలో, అబ్దుల్ రెహ్మాన్ షేక్ అనే అతనిని బెంగుళూరు లోపల, మునీరుద్దీన్ ముల్ల అనే అతనిని హుబ్లీకు, మహ్మద్ సిద్దిఖి అనే వ్యక్తిని చిక్‌మగుళూర్‌కు, బర్కర్ భాయ్ అనే అతనిని నాందేడ్ కు, సయ్యద్ హుస్సేన్‌ను గుంటూరుకు, షఫ్రుద్దీన్‌ను హైదరాబాదుకు -- ఈ విధంగా ఒక్కొక్క పర్సన్‌ను ఒక్కొక్క ప్రాంతానికి ఇన్‌ఛార్జ్‌గా పెట్టేసి, యాక్టివిటీస్ చేయడానికి కుట్ర పన్నారు.

ఈ విధంగా చేసిన వ్యక్తులు, ఈ ప్రాంతాలలోని చర్చిలలో, దేవాలయాలలో , మసీదులలో బాంబులు పెట్టి, వివిధ మతాల మధ్య అనుమానాలు సృష్టించి, తగాదాలు పెట్టడం, అంబేద్కర్ విగ్రహాలను అపవిత్రం చేసి దళితుల మధ్య, ఒక సమస్యను క్రియేట్ చేయాలని, ఇంటర్‌నల్‌గా డిస్టర్‌బెన్స్ తీసుకురావాలని కుట్రతో వారు కార్యక్రమాలను నిర్వహించారు. బెంగుళూరులో ఇన్‌సిడెంట్ ఎప్పుడైతే జరిగిందో మా అధికారులు ఒక సెల్‌ను ఏర్పాటు చేసారు. వారు బెంగుళూరు వెళ్లారు. అక్కడ జరిగిన పరిస్థితులనుబట్టి ఇమ్మీడియట్‌గా అంచ నా వేసుకుని అక్కడ జరిగిన దానికి, ఇక్కడ జరుగుతున్న పరిణామాలకు ఒకే రకమైన పోలికలు రావడంతో, ఇమ్మీడియట్‌గా మాకు వున్న సమాచారంతో హైదరాబాదులోను, విజయవాడలోనూ, ఇంకా ఇతర ప్రాంతాలలోనూ ఇబ్రహిం, జాకీర్, వారికి వున్న కాంటాక్ట్స్, టెలిఫోన్ నెంబర్స్ తీసుకుని అరెస్ట్ చేయడం జరిగింది. ఇప్పటివరకు 29 మందిని ఆంధ్రప్రదేశ్‌లోను, 15 మందిని కర్ణాటకలోను అరెస్టు చేసారు. ఈ విధంగా పోలీసులు ఇమ్మీడియట్‌గా ఎక్కడా, ఎవ్వరికీ ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా సమాచారం దొరకగానే వీరినందరినీ అరెస్టు చేసి, ఇంటరాగేట్ చేసి చాలా సమాచారాన్ని సేకరించడం జరిగింది.

మ. 1.10

వాటితోబాటు ఐ.ఎస్.ఐ యాక్టివిటీస్ చూసినట్లయితే, దేశం మొత్తం అల్లకల్లోలం సృష్టించడానికి వివిధ రకాలయిన దీన్‌దార్ అంజుమన్, లష్కర్-ఏ-తోయిబా, ముజాయిద్దీన్ మొదలగు సంస్థలతో వీరు సపోర్ట్ చేస్తూ, మన దేశంలో అల్లకల్లోలాలు సృష్టించాలని పాకిస్తాన్‌వారు చేస్తున్న కుట్రఅంతా ఈ ఐ.ఎస్.ఐ. ద్వారా నిర్వహిస్తున్నారు. వారు మన రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఇతర రాష్ట్రాల్లోకూడా ఇటువంటి సమస్యలను సృష్టించారు. ముఖ్యంగా మన రాష్ట్రంలో 1992 లో కృష్ణప్రసాద్‌ని హత్య చేశారు. ఆ తరువాత చాలా మంది వ్యక్తులను హత్య చేశారు. ప్రభుత్వం ఇంతవరకూ ఈఆర్గనైజేషన్‌కి సంబంధించి 93 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. అందులో ముగ్గురు పాకిస్తాన్ నేషనల్స్ ఉన్నారని ఈ సంధర్భంగా తెలియచేస్తున్నాను. ఒక వ్యక్తి కాశ్మీర్‌లో, ఒక వ్యక్తి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్‌లో చనిపోయారనికూడా తెలియచేస్తున్నాను. నేను ప్రత్యేకంగా ఇక్కడున్న సభ్యులకు, గౌరవ ప్రజానీకానికి చెప్పేది ఏమిటంటే, ఈ దీన్‌దార్ అంజుమన్ వ్యవస్థ, ఐ.ఎస్.ఐ. యాక్టివిటీస్ ద్వారా వివిధ మతాల మధ్యన, ఇక్కడున్న ప్రాంతాల మధ్యన చిచ్చుపెట్టి అల్లకల్లోలాలను సృష్టించాలని ఈకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

మాకు అందచేసిన సమాచారం ప్రకారం అంటే మేము వారిని ఇంటారాగేట్ చేసినప్పుడు తెలిసిన సమాచారం చాలా ఉంది. దీన్‌దార్ సంస్థవారు ఇక్కడ ఎవరినయితే ట్రైనింగ్ చేశారో వారే చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. సమయం ఆసన్నం అయ్యింది, మీరంతా అల్లకల్లోలం చేయండి, మేము ఇక్కడ ఆఫ్ఘనిస్తాన్ నుండి తొమ్మిది లక్షల మందితో భారతదేశం మీద దాడి చేయబోతున్నాము. ఆ సమయంలో మీరు ఇక్కడున్న రైలు బ్రిడ్జీలను పేల్చడం మొదలైన ఇంటర్నల్ డిస్ట్రబెన్సెస్ చేయాలని చెప్పారు. ఇదంతా వారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. వీరికి ట్రైనింగ్ ఇప్పించి, అన్ని విధాలా సపోర్ట్ చేసి ఇక్కడికి పంపించడం జరిగింది. ఈ సంస్థ ఏదో మతానికి సంబంధించింది కాదు. ఏ వ్యక్తులకు సంబంధించిన సంస్థలు కావు. ఒక విదేశీ సంస్థవారు ఇస్తున్న డైరెక్షన్ ప్రకారంగా నడుస్తున్న సంస్థ. అటువంటి సంస్థలన్నీకుడా దేశంలో అల్లకల్లోలాలు సృష్టించేవి.

కొంత మంది సభ్యులు ఇక్కడ మాట్లాడారు. రకారకాల సమస్యలని చెప్పడం జరిగింది. చాలా మంది చాలా సంస్థల గురించి చెప్పారు. మాకు తెలుసు. దీనిలో కొన్ని అనుమానాలు ఉన్నాయి. విదేశీ హస్తం ఉందనీ, మొత్తం పట్టుకుంటేనేతప్ప పూర్తిగా బయటకు రాదనే ఉద్ధేశ్యంతో ఆరోజు ఎక్కువగా మాట్లాడలేదు. ఈ రోజు మొత్తం స్పష్టంగా చెప్పగలుగుతున్నాము. ఈ సంస్థలకు పాకిస్తాన్ సపోర్ట్ ఉంది. దేశంలో అన్ని మతాల మధ్య చిచ్చుపెట్టడం, ఏదో రకమయిన అల్లకల్లోలం సృష్టించి ఈ దేశాన్ని వీక్ చేయాలనె ఉద్ధేశ్యంతోనే ఈనాడు కరెన్సీ నోట్స్ పంపుతున్నారు. అవకాశం దొరికినప్పుడల్లా సమస్యలు సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కాబట్టి ఒక రాజకీయ పార్టీగా రాజకీయాలకు అతీతంగా ఇటువంటి సంస్థలను మనం ఖండించాలి. ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు తొందరపడి స్టేట్‌మెంట్స్ ఇవ్వకుండా ఉండాలి. హిందూ, ముస్లిం మతాల మధ్య చేస్తున్న పోరాటం కాదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఒక విదేశీ సంస్థవారు మన దేశం మీద ప్రఛ్ఛన్న యుద్ధం చేస్తున్నారు.

ఏదో రాజకీయాలు పులుముకొని రాజకీయ సంస్థలకు, వ్యక్తులకు ఇటువంటి సందర్భాలు వచ్చినప్పుడు ముడిపెట్టడం మంచిది కాదు. అన్ని మతాలలోనూ ఉన్నారు. ముస్లిం ఫండమెంటలిజం, హిందూ ఫండమెంటలిజంలు ఉన్నాయి. చాలా సంస్థలుఈ విధమయిన ఇబ్బందులు పెట్టేవి ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినంతవరకూ ఎవరు మతపరమయిన సమస్యలు సృష్టించినాసరే వారు ఎవరయినా,ఎట్టి మతపరమయిన సంస్థలయినా అటువంటి వారిని వదలిపెట్టే సమస్య లేదు. మీరంతా చూస్తున్నారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ విధంగా మత కలహాలను కంట్రోల్ చేసిందో అందరికి తెలుసు. ఎక్కడ ఎటువంటివారయినాసరే వారిని అణచివేసి మత సామరస్యాన్ని ఏ విధంగా కాపాడుతున్నామో అందరికి తెలుసు. వీరి విషయంలో ఇంకా సమాచారం వస్తోంది. ఇంకా అరెస్టులు జరుగుతున్నాయి. ఎటువంటి వారయినా వారిపట్ల కఠినంగా ఉంటూ ఎటువంటి సమస్యలు రాకుండా చేస్తామని తెలియచేస్తున్నాను.

ఇందుకుగాను స్పెషల్‌గా ఒక సెల్‌ను క్రియేట్ చేశాము. ఇంటలిజెన్స్ రిపోర్ట్‌ని ఎప్పటికప్పుడు గ్యాదర్‌చేసి కేంద్ర ప్రభుత్వ సంస్థలతో టచ్‌లో ఉంటూ, ఇతర రాష్ట్రాలతో టచ్‌లో ఉంటూ సమాచారాన్ని షర్ చేసుకుంటూ బాగా యాక్ట్ చేస్తున్నాము. మొన్న జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రధాన మంత్రి, మిగతా వారు అంతా కూడా మన పోలీసులు చేసిన పనిని బాగా మెచ్చుకున్నారు. ఢిల్లీలో, ఇతర రాష్ట్రాలలోబాంబు పేలుళ్లు జరిగాయి. మన వద్ద జరిగినట్లుగా అక్కడ త్వరగా ఇన్వెస్టిగేషన్ జరగలేదు. ఎవరిని అరెస్ట్ చేయలేదు. చాలా విషయాలు ఇంకా తెలుసుకోకుండా ఉన్నారు. మన వద్ద సమాచారం అందగానే రియాక్ట్ అవుతున్నారు. మొన్న సమాచారం తెలియగానే వెంటనే మన అధికారులు బెంగళూరు, గోవాకు వెళ్లి అక్కడి సంఘటనలు, ఇక్కడి సంఘటనలు ఒకే విధంగా ఉన్నాయని నిర్ధారణ చేసుకొని మనవారు ఆ పోలీసువారితో, సెంట్రల్ ఏజెన్సీతో కో–ఆర్డినేట్‌అయి పగడ్బంధీగా అరెస్ట్ చేయడం జరిగింది. ఈ విధంగా ఈ సంఘటనలను ఆపడం జరిగింది. ఈ విషయంలో నిజంగా చక్కగా పని చేసే పోలీసు అధికారులను అభినందించాలని తెలియచేస్తున్నాను. వీరంతా రాత్రిపగలు కష్టపడి వారిని బయటకు తీశారు. అది చాలా ప్రమాదకరమయిన ఆర్గనైజేషన్. ఈ దేశానికి, ఈ రాష్ట్రానికి అనేక రంగాలలో ప్రతి దగ్గర ముప్పు తెచ్చే ఆర్గనైజేషన్. చాలా చాకచక్యంగా వారిని పోలీసులు పట్టుకున్నారు. ఇటువంటి సంస్థలన్నింటిని కచ్చితంగా ఖండించాలి. ఇటువంటి సంస్థల గురించి మాట్లాడేటప్పుడు మనం జాగ్రత్తగా ఉండాలని అందరికి తెలియచేస్తూ, దీనికి సంబంధించి పగడ్బంధీగా ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అందరికి తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డిః మంత్రిగారు అన్నట్లు ఖండనలు, మండనలతో ఇది సరిపోదు. సరిపోయేది కాదు. ఈ ఆర్గనైజేషన్ 1930లో పుట్టింది. మేము త్వరత్వరగా సాధించాము, బ్రేక్ చేశాము, పట్టుకున్నాముఅని అంటున్నారు. బెంగుళూరులో వ్యాన్ పేలిపోవడం వల్ల వారు దొరికారు. లేకపోతే మనకు దొరికే పరిస్థితి లేదు. 1930లో ఎస్టాబ్లిష్‌అయి గత 40 సంవత్సరాల నుండి దాని కార్యక్రమాలు అది నిర్వహిస్తూఉంటే మన ఇంటలిజెన్స్ ఏమయింది?

మందిరాల్లో, చర్చిలలో బాంబు ప్రేలుళ్లు అయిన తరువాత రెండు మతాల్లో విద్వేషాలుపెరిగిన తరువాత ఇప్పుడు బ్రహ్మాండంగా చేశాము అనేది మంచిది కాదు. అన్ని పార్టీలు దీనిని ఖండించాలి. ఇది ఖండనతో ఆగదు. ఇంకా ఫర్‌దర్‌గా ఇలా కాకుండా ఉండాలి. ఇటువంటి సంస్థలు ఇంకా రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయో చూడాలి. ఈ పాకిస్తాన్ బేస్డ్ ఆర్గనైజేషన్ హెడ్ జియావుల్‌హసన్ గత సంవత్సరం విజయవాడకు వచ్చి సమావేశం ఏర్పాటు చేసి, బాంబు పేలుళ్లతో ఆంధ్రప్రదేశ్‌ని అల్లకల్లోలం చేయండని అంటే అది ఇంటలిజెన్స్ ఫెయిల్యూర్ అవునా కాదా? ఆయన అంతా చెప్పి బాంబులు ఇచ్చి వెళితే మనం నిమ్మకునీరెత్తకుండా ఉన్నాము. బ్రహ్మాండంగా చేశాముఅని అంటే అది ఎంతవరకు సబబుఅని ఆలోచించాలి.

మన భారతీయ సాంప్రదాయం, మర్యాద అంతా మనం గమనించాము. కార్గిల్‌లో చొరబాటుదారులు చనిపోతే వారిని మంచి మర్యాదతో ఖననం చేశాము. అది మన మర్యాద. జగిత్యాలలో ఆజాంగోరి ఎన్‌కౌంటర్‌లో చంపబడితే అక్కడున్న ముస్లింలు నేషనల్‌ఫర్‌వర్‌తో ఖననం చేయరాదు అన్నారు. అటువంటి పరిస్థితులు కాకుండా ఈనాడు కొన్ని పార్టీలు ...ఏదయినా జరిగిందంటే ఆర్.ఎస్.ఎస్, ఏదయినా పేలిందంటే హిందూ సంస్థలని మాట్లాడడం మంచిది కాదు. ఇంటలిజెన్స్ తమ పని తాము చేసుకుపోకుండా ప్రీఏంటివ్ స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారు. ఇది దేశానికి ఎంత నష్టమో ఆలోచించాలి. ఇది మంచిది కాదు. దేశభక్తి సంస్థలపై బురద చల్లడం మొదలగు చర్యలు చేపట్టేవారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పవలసిన అవసరం ఉంది.

మ. 1.20

అందుకని ఈ ఐ.ఎస్.ఐ. యాక్టివిటీల ద్వారా దేశంలోనూ, రాష్ట్రములోనూ మత కల్లోలాలు సృష్టించాలని ప్రయత్నిస్తున్నారు. టెర్రరిస్ట్ యాక్టివిటీలు పెరుగుతున్నాయని ఇంటర్నేషనల్ కమ్యునిటికి మెసేజ్ పంపించాలని, మన దేశంలొ పెట్టుబడులు పెట్టినా మునిగిపోతారనే పద్ధతిలో వారు ప్రపంచ దేశాలవారికి అనుమానం వచ్చేలా చస్తున్నారు. మన రాష్ట్ర ఇంటెలిజన్స్ శాఖలో అసమర్థులైన అధికారులను పనిష్మెంటుగా, లూప్‌లైన్‌లో పెట్టాలన్న ఉద్దేశ్యముతో వేస్తున్నారు. అటువంటి వారు కదల లేరు,

ఇంటెలిజన్స్ సంపాదించలేరు. ఏమి జరుగుతోందో చెప్పలేరు. ఈ ఐ.ఎస్.ఐ. యాక్టివిటీలను తగ్గించడానికి ఎఫిషియన్సీ పెంచడానికి, ఎఫిషియంట్ ఆఫీసర్ని పోస్ట్ చేయండి. సపరేట్ యూనిట్‌ని ఏర్పాటు చేయండి. ఇతర దేశాలలో చక్కని ఇంటలిజన్స్ ఆర్గనైజేషన్స్ ఉన్నాయి. అసమర్థులైన అధికారులను ఈ శాఖలో నియమించడం బాగుండదు. ఈవ్స్ డ్రాపింగ్, ఇంటెలిజన్స్ సేకరించే మిషనరీ, వెపన్స్ తదితరాలు అప్‌డేట్ చేయకపోతే ఐ.ఎస్.ఐ. వారితో సరిసమానంగా కౌంటర్ చేయాలంటే సాఫిస్టికేటెడ్ వెపన్స్ తో లేకపోతే చాలా కష్టం. ఈ విషయమై ప్రభుత్వం ఏమేమి చర్యలు తీసుకొంటుంది ? ఎంతెంత బడటు కేటాయిస్తారో చెప్పండి. రాష్ట్రములో ఒవర్ స్టేడ్ పాకిస్తానీలు ఎంతమంది ఉన్నారు ? వారేమి చేస్తున్నారు ? ఈ విషయంపై అనేక పర్యాయాలు మా పార్టీ సభలో ప్రస్తావించడం జరిగింది. వారేదో హెల్త్ గ్రౌన్డ్ చూపించి ఉంటున్నారు. పోలీసులు, డాక్టర్లు కుమ్మక్కై మెడికల్ గ్రౌన్డ్‌లో సర్టిఫికెట్స్ ఇవ్వడం వల్ల ఇటువంటి యాక్టివిటీలకు అవకాశం ఏర్పడుతోంది. రాష్ట్రం మొత్తంలో ఎంత మంది ఈ విధంగా హైదరాబాద్‌లోనూ, రాష్ట్రం మొత్తంలో ఉన్నారన్నది మీరు చెప్పాలి. వీరిని మీరు వెనుకకు పంపిస్తారా లేదా కుడా తెలియజేయాలి. దీన్‌దార్ అంజుమన్ బసవేశ్వర్ అని బ్రహ్మాండమైన సెక్యులర్ పేరు పెట్టుకొని ఈ విధంగా చేస్తున్నారు. పేరు మాత్రం బయటకు ఎంతో సెక్యులర్‌గా, కలర్‌ఫుల్‌గా ఉంది. Clandestinely they have penetrated into all major towns and villages of our State. ఇంతకు ముందు లేని చోట్లకు కుడా వీరి కార్యకలాపాలు విస్తరిస్తున్నాయి. నూజివీడుకి వెళ్లారంటే వీరి యాక్టివిటీలు అర్థం చేసుకోవచ్చు. సెక్యులర్ పేరుతొ బోర్డు పెట్టుకొన్న సంస్థలపైన నిఘా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మత సంస్థలు దేశం గురించి కాకుండా మతం గురించే మాట్లాడుతామని చెపుతున్న వారిపై ముఖ్యంగా నిఘా వేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. మేము వారిని పట్టేశాం, ఐ.ఎస్.ఐ. యాక్టివిటీలు కంట్రోల్ చేశామని మీరు అనుకొంటే సరిపోదు. This is a tip of an ice-berg. అంజుమన్ దీన్‌దార్ లాంటి సంస్థలు హైదరాబాద్‌లో ఎన్ని ఉన్నాయి. ఎప్పుడైనా వారు అల్లకల్లోలాలు సృష్టించ వచ్చు. హైదరాబాద్‌ని ఈ దేశాన్ని నాశనము చేయవచ్చు. మీరు ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మీరు రాష్ట్రములో ఇంటెలిజన్స్‌ని పటిష్టము చేయండి. గత నెలలో కేంద్రప్రభుత్వము '' పోటా '' తీసుకురావడానికి ప్రయత్నం చేస్తే చాలా మంది వ్యతిరేకించారు. అరెస్ట్ చేస్తున్న వారిపైన వెంటనే ట్రయల్ నడపడం లేదు. దీని వల్ల ఇబ్బందులేర్పడుతున్నాయి. అరెస్టయిన రెండు నెలల్లోనే జడ్జిమెంట్ ఇచ్చి పనిష్మెంట్ ఇవ్వాలి. అప్పుడే అంతా సవ్యముగా జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం తెచ్చే చట్టాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం పుర్తిగా తప్పని సరిగా ఆహ్వానించాలని నేను కోరుతున్నాను.

శ్రీ ప్రేమ్ సింగ్ రాథోడ్ :- అధ్యక్షా, స్పెషల్ కోర్టులు ఎప్పుడు వేస్తారో చెప్పాలి. పాస్ పోర్టులు కానీయండి, ఎవరైతే 50 మంది గ్రూప్‌గా వెళ్లారో వారిని చెక్ చేశారా ? లేదా ? వారి అకౌంట్స్‌లో ఇన్నేసి కోట్లాది రూపాయలు ఎక్కడ నుండి వస్తున్నాయో కూడా మంత్రిగారు చెప్పాలి. గత సంవత్సరం జరిగిన వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా వీడియో కెమేరాలు పెట్టారు. పోలీసులపై అల్లరి మూక రాళ్లు రువ్వింది. దీని వల్ల అమాయక ప్రజలకు కూడా దెబ్బలు తగిలాయి. వీరి విషయమై ఏటువంటి చర్యలు తీసుకొన్నారు. మళ్లీ వినాయక నిమజ్జనోత్సవం రాబోతోంది. ఈ విషయమై మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

డా. కె. లక్ష్మణ్ :- అధ్యక్షా, గుంటూరు ప్రేలుళ్ల తరువాత జరిగిన సంఘటనలలో అమాయక ప్రజలు బలైనారు. మహిళలపై అల్లరిమూక అగాయిత్యాలు చేసి, దౌర్జన్యం చేసి డబ్బు, నగలు తదితరాలు లాక్కొని విచక్షణా రాహిత్యంగా ప్రవర్తించారు. వారిపైన ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటి ? మీరు గుర్తిస్తే వారి పేర్లేమిటి ? వారి చరిత్రేమిటి ? వీరికి ఐ.ఎస్.ఐ. లాంటి సంస్థలకు ఏమైనా సంబంధాలు ఉన్నాయా ? దీన్‌దార్ లాంటి సంస్థలతో సంబంధాలు ఉన్నాయా ? ఎంత మందిని మీరు అరెస్ట్ చేశారు. వీరేమైనా రాజకీయ పార్టీకి సంబంధించిన వారా ? వివరాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయా? ఇంకా తప్పించుకొన్న వారెవరైనా ఉన్నారా ? చెప్పాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, రవీంద్రనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ, మీరేదో ఎన్నో సంవత్సరాల తరువాత పట్టుకొని, చాలా పెద్దగా చెపుతున్నారని అన్నారు. అదే విధంగా స్పెషల్ కోర్టుల గురించి శ్రీ ప్రేమ్ సింగ్ రాథోడ్ గారు మెన్షన్ చేశారు. ఈ సంస్థ చాలా సంవత్సరాల నుండి పకడ్బందీగా కార్యకలాపాలను నిర్వహిస్తోంది వీరు సర్వధర్మ సభలు హైదరాబాద్‌లో నిర్వహించారు. గౌరవ బి.జె.పి. సభ్యు కూడా ఆ సభలకు వెళ్లారు. ఇంక్లూడింగ్ శ్రీ దత్తాత్రేయ గారు కుడా వెళ్లారు. దీన్‌దార్ వారు చేసిన సర్వధర్మ సభలకు మీ వారు కుడా వెళ్లారు. ఎవరికీ అనుమానం రాకుండా వారు ఒక ఆర్గనైజేషన్‌ని నడిపారు.

(అంతరాయం )

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి :- అధ్యక్షా, నేను హోం మంత్రి గారితో ఏకీభవిస్తున్నాను. శ్రీ దత్తాత్రేయ గారు వెళ్లి ఉండవచ్చు. రేపు వారు వెళ్లవచ్చు. ఈ ప్రమాదం ఎవరికైనా రావచ్చు. మీ దగ్గర యంత్రాంగం ఉంది. వీరు వీరు దొంగలని చెప్పండి. వీరు ఈ పనులు చేస్తున్నారని చెప్పండి. అటువంటి సంస్థలు ఏర్పాటుచేసే కార్యక్రమాలకు వెళ్లకుండా ఉంటాము. మీరూ వెళ్లకుండా ఉంటారు. దత్తాత్రేయగారు వెళ్లారు కాబట్టి అని ఆయనను తప్పు పట్టే పరిస్థితి కాదు. తెలియకుండా వెళుతారు.

మ.1.30

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః- నేను ఈ సమస్యను ఇక్కడ ప్రస్థావించకూడదనుకున్నాను. కానీ మీరు రిపీటెడ్‌గా అంటున్నారు. కనుక చెప్పవలసి వస్తున్నది. ఒక డేంజరస్ ఆర్గనైజేషనును, ఇంత తక్కువ సమయంలో రేయింబగళ్లు కష్టపడి పోలీసు డిపార్టుమెంటువారు కనిపెట్టడం జరిగింది. ఆ విషయం నాకూ, మీకూ అందరికీ తెలుసు. అలాంటప్పుడు మీరు వారిని అభినందిస్తారని అనుకుంటే, అది వదలిపెట్టి, ఇలా మాట్లాడుతున్నారు. ఆ ఏజన్సీస్‌లో మీరు కూడా వున్నారు. ఆ విషయాలు ఇప్పుడు ప్రస్తావనకు తెస్తే మీరు బాధపడతారు. మీరు చేసిన కార్యక్రమాలు వదలిపెట్టి ..

( అంతరాయం)

ఇక్కడ క్లూ ఇచ్చింది కూడా మేమే. పట్టుకుంది మేమే, అరెస్టు చేసింది మేమే ఇదంతా కూడా దేశానికి తెలియజేసింది కూడా ఆంధ్రప్రదేశేనని మీకు తెలియజేస్తున్నాను. That is why, we have occupied it. కనుక ఒక సంస్థ వుంది, ఒక సమస్య వుంది, దానిని రాజకీయం చేయవద్దు. దీనిని గూర్చి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. ఈ సమస్యలకు అనవసరంగా రంగు పులమ కూడదని గౌరవ సభ్యులను కోరుతున్నాను. It is the problem of the nation. It is not the problem of BJP or some other organization. వీటిని మీరు గ్రహించాలని తెలియజేస్తున్నాను. మీ ఒక్కరికే దేశభక్తి వుంది, ఇతరులకు సంబంధం లేదంటే ఎలా? Everybody is worried and every organization is worried about it. కనుక మీరు ఒకసారి చూసినట్లయితే, ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి రాగానే చాలా పకడ్బందీగా 25 లక్షల రూపాయలను వారిని గూర్చి ఎవరు క్లూ ఇచ్చినా ఇవ్వడం జరుగుతుందని , మన ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు. ఆవిధంగా స్వయంగా ముఖ్యమంత్రిగారు , ఉన్నతాధికారులు అంతా రేయింబవళ్లు కంటికి రెప్పలా కాపాడారు. ఇక్కడ ఇదంతా మూడు వారాలలో చేయడం జరిగింది. 1999లో వాళ్లు ఇక్కడికి వచ్చారు. అక్కడ వాళ్లు ఒక నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయం తీసుకునేంతవరకూ ఇది సర్వ ధర్మ సభ లంటూ,వాళ్ల ఆర్గనైజేషను కొంచెం లిమిటెడ్‌గా చేసుకుంటూ పోయింది. వాళ్లు హైదరాబాదుకు వచ్చిన తరువాత , నూజివీడు సమావేశంలో బాంబులు పెట్టాలని , సమయం ఆసన్నమయిందని, ఒక నిర్ణయం తీసుకున్నారు. ఒక టెర్రరిస్ట్ ఆర్గనైజేషనును మూడు నెలలో బ్రేక్ చేయడం సాధ్యమయ్యేపనికాదు. మనం చేశామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అరెస్టు చేశాము. ఇంటరాగేషనులో ఈ విషయాలు తీసుకువచ్చాము. కేంద్రానికి కూడా మొట్టమొదటిసారిగా ఇటువంటి కుట్ర జరుగుతోందని తెలియజేసింది మేమే. అంతవరకూ వారికి తెలియదు. సెంట్రల్‌కి కూడా తెలియదు. We have

informed first. Our Police informed first. వాళ్లతో కోఆర్డినేట్ చేసి ఏవిధంగా బ్రేక్ త్రూ తెచ్చామో తెలియజేస్తున్నాను. అయితే స్పెషల్ కోర్టులకు బదిలీ చేస్తున్నట్లుగా కాన్స్టిట్యూట్ చేయడం జరిగింది. కేసులు స్పెషల్ కోర్టులకు తీసుకోవడం జరిగింది. వీరందరినీ శిక్షించడం జరుగుతుంది . కనుక ఇది రాజకీయాలకు , వ్యక్తులకు, సంస్థలకు చెందకుండా వుండేవిధంగా, ఇలాంటి ఆర్గనైజేషనును మనం కఠినంగా , ఖచ్చితంగా ఖండించాలని, వాటితో ముప్పు రాకుండా జాగ్రత్తపడాలని మీ ద్వారా శాసన సభ్యులకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 AM on Wednesday, the 23rd August, 2000.

(The House then adjourned at 1.33 PM to meet again at 8.30 AM on Wednesday, the 23rd August, 2000.)

****